ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం
fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

12-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 225 పేజీలు: 10+4 వెల: 6.50

సెమీ కండక్టర్ల గ్లోబల్ హబ్‌గా భారత్: ప్రధాని 5లో

విజయసాయి కుమార్తె అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో విచారణ 6లో

# పూర్తిగా ఆదుకుంటాం

## ఏలేరు వరదబాధితులకు సిఎం చంద్రబాబు హామీ

### జరిగిన నష్టానికి పరిహారం అందిస్తాం

### ఏలేరు ఆధునీకరణకు కట్టుబడి ఉన్నాం: సిఎం



బుధవారం ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గండేపల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబు నాయుడు బుధవారం జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం ముంపుకు గురైన రాజుపాలెం గ్రామం పర్యటించారు. ఈ పర్యటనలో కాకినాడ పార్ల మెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్, జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి జెసిబి ద్వారా రాజుపాలెం నీట మునిగిన వరి పొలాలను, జనవాసాలను పరిశీలించారు. ఎస్సీ కాలనీలోనికి వెళ్లి ముంపు బాధిత ప్రజలను పరామర్శించారు. ఏలేరు జలాశయం నుంచి నీటి విడుదల కారణంగా గండిపడిన ప్రాంతాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.. సిఎం చంద్రబాబుకు చూపించి, పరిస్థితులను వివరించారు. అనంతరం రాజుపాలెం గ్రామ సచివాలయం దగ్గర ముంపు ప్రభావిత ప్రజలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని సిఎం చంద్రబాబు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా ఏలేశ్వరం జలాశయానికి ఒకేసారి 47వేల క్యూసెక్కులు నీరు చేరడంతో 27వేల క్యూసెక్కుల నీటిని దిగు >>2

## వరికి ఎకరాకు 10 వేలు

### శనివారపుపేట కాజ్‌వేకు రూ. 15 కోట్లు: సిఎం చంద్రబాబు

**ఏలూరు,సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** వరదల కారణంగా దాదాపు అన్ని ప్రాంతాలలోను రైతులు ప్రజలు నష్టపోయారని రైతుల బాధ వర్ణనాతీతమని సిఎం చంద్రబాబు అన్నారు.సోమవారం హెలికాప్టర్‌లో ఉండవల్లిలో బయలుదేరి ఏలూరు ప్రాంతంలోని ముంపుప్రాంతాలను ఆయన ఏరియల్ వ్యూ ద్వారా చూసారు. రోడ్డు మార్గం ద్వారా తమ్మిలేరు వరద ప్రవా >>2



# సీనియర్ సిటిజన్లకు ఆయుష్మాన్ భారత్

## 6 కోట్ల మందికి లబ్ధి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్లకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధానిమోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని 70 ఏళ్లు నిండిన వృద్ధులందరికీ వర్తింపచేస్తు నిర్ణయం తీసుకుంది. దీనితో దేశంలోని ఆరుకోట్లమంది వృద్ధులకు ప్రయోజనం కలుగుతుంది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని కూడా పెంచేఏందుకు కేంద్రం భారీ నిధులు కేటాయించింది. అలాగే జలవిద్యుత్ ప్రాజెక్టులద్వారా విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు నిధులు కేటాయించింది. కేబినెట్ సమావేశం వివరాలను కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ మీడియాకు వివరించారు. దేశంలో 70 ఏళ్లుపైబడిన సీనియర్ సిటిజన్లకు కూడా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యబీమా పథకం వర్తింపచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనిర్ణయంలో కేంద్రం గొప్ప మానవతా దృక్పథం ఉందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సుమారు ఆరుకోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఐదు లక్షలవరకూ ఉచిత చికిత్స సౌకర్యం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. 2018లో ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్యబీమా పథకం లాంఛనంగా ప్రారంభించింది. ఈ పథకం కింద దేశంలోని పేద కుటుంబాల్లోని ప్రతి వ్యక్తికి ఆయుష్మాన్ హెల్త్‌కార్డులు అందిస్తారు. ఏదైనా అనారోగ్యంతో ఆసుపత్రిలోచేరితే ఈకార్డును ఉపయోగించి ఐదు లక్షలవరకూ వైద్యసేవలు ఉచితంగా అందుకుంటారు. తాజా కేంద్రనిర్ణయం వల్ల 4.5 కోట్ల వరకూ ఉన్న కుటుంబాల్లోని ఆరుకోట్ల సీనియర్ సిటిజన్లకు లబ్ధి జరుగుతుందని వెల్లడించారు. >>2

# వరద నష్టం అంచనా వేస్తున్న కేంద్ర బృందం

## పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో వివరించిన అధికారులు

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించి అంచనా వేసేందుకు రాష్ట్రానికి ప్రత్యేక కేంద్ర బృందం వచ్చింది.వీరి పర్యటనకు వీలుగా రూట్ మ్యాప్ అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. ఇప్పటికే వరద నష్టంపై ప్రాథమిక నివేదికఉ అధికారులు రూపొందించారు. వరద పరిస్థితిని, జరిగిన నష్టానికి సంబంధించి తాడేపల్లి డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యాలయంలో కేంద్ర బృందానికి వివరించారు.. వివిధ శాఖల అధికారులతో కేంద్ర బృందం భేటీ శాఖల వారీగా జరిగిన నష్టాన్ని వివరించింది. అధికారులు. ఎపిఎస్డిఎంఎ కార్యాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు రాష్ట్ర అధికారులతో కేంద్ర బృందం. సమావేశమైంది. వరద సహాయక చర్యల్లో ముఖ్యమంత్రి మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం అహర్నిశలు పని చేసిన తీరును వివరించిన అధికారులు, వరద ప్రభావిత ప్రాంత బాధితులకు కోటికి పైగా ఆహార ప్యాకెట్స్, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశామని, వరద సహాయక చర్యల్లో భాగంగా బాధితులకు ఆహారం, త్రాగు నీరు, పాలు, బిస్కెట్ ప్యాకెట్లు, క్యాండిల్స్, అగ్గిపెట్టెలు పంపిణీ చేశామని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సాయం అందించామని వెల్లడించారు. వేలాది మంది ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముంపు ప్రాంతాలు, సహాయక చర్యలను కేంద్రబృందానికి అధికారులు వివరించారు. విజయ వాడ పురపాలక పరిధిలో దెబ్బతిన్న ప్రాంతాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో కేంద్ర బృందానికి చూపించిన అధికారులు, ఇళ్లలో దెబ్బతిన్న ఎలక్ట్రానిక్ పరికరాలు,వాహనాలు, గృహోపకరణాలను సిబ్బందితో మరమ్మత్తులు చేయిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, రైతు సంక్షేమం డైరెక్టర్ డా.ఎ.ఎల్.వాగ్మెర్ నేతృత్వంలో నేడు బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాలను జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించనున్న కేంద్ర బృందం. కేంద్ర బృందంలో సభ్యులు అనిల్ సుబ్రహ్మణ్యం, కేంద్ర హోం వ్యవహారాల జాయింట్ సెక్రటరీ డా.ఎ.ఎల్.వాగ్మెర్ వ్యవసాయం రైతు సంక్షేమం, డైరెక్టర్, మహారాష్ట్ర, రాకేష్ కుమార్, రోడ్లు, రవాణా మరియు హైవేస్ చీఫ్ ఇంజినీర్ , విజయవాడ, ఆర్.బి.కౌల్, ఆర్థిక శాఖ కన్సల్టెంట్, న్యూఢిల్లీ, ప్రదీప్ కుమార్, గ్రామీణాభివృద్ధిశాఖ డిప్యూటీ సెక్రటరీ డా.ఎస్.వి.ఎస్.పి.శర్మ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో శాస్త్రవేత్త. అధిక వర్షాలు, వరదల కారణంగా జరిగిననష్టాన్ని పరిశీలించి అంచనా వేసేందుకు ప్రత్యేకబృందం రాష్ట్రానికి వచ్చింది. >>2

## ప్రకాశం బ్యారేజ్ వద్ద సాగుతున్న

# బోట్ల తొలగింపు

### పడవలను ముక్కలు చేసి తీసేందుకు యత్నం

### నదిలో 12 అడుగుల లోతుకు వెళ్లి కటింగ్ చేస్తున్న బృందం



ప్రకాశం బ్యారేజివద్ద బోట్లను క్రేన్లద్వారా తొలగిస్తున్న దృశ్యం

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్ద అడ్డుపడిన బోట్లు తొలగింపు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. గేట్ల వద్ద చిక్కుకున్న భారీ పడవలను క్రేన్లతో తీయడం సాధ్యం కాకపోవడంతో ముక్కలు చేసి తొలగించాలని అధికారులు నిర్ణయించారు. నిన్న భారీ క్రేన్లతో బోట్లను తొలగించేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నించారు. ఒక్కొక్కటి 40 టన్నుల బరువు ఉండటంతో అది సాధ్యపడలేదు. దీంతో నది లోపలికి దిగి పడవలను గ్యాస్ కట్టర్లతో ముక్కలు చేసే డ్రైవింగ్ టీంలను అధికారులు రంగంలోకి దించారు. విశాఖ నుంచి వచ్చిన పదిమంది డైవింగ్ సభ్యుల బృందం బుధవారం ఉదయం ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకుని పనులు ప్రారంభించింది. ఆధునిక పరికరాలతో నది లోపలికి వెళ్లి భారీ పడవలను రెండు ముక్కలు చేసే పని ప్రారంభించారు. గతంలో పులిచింతల వద్ద గేటు కొట్టుకుపోయినప్పుడూ అలాగే పలు చోట్ల ఈ తరహా పనులు సమర్థవంతంగా చేసిన అనుభవం ఉన్న సీలయన్ సంస్థకు చెందిన డైవింగ్ టీం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టింది. ఆక్సిజన్ సిలిండర్లను తగిలించుకుని స్కూబా డైవింగ్ చేస్తూ నదిలో 12 అడుగులు లోపలికి వెళ్లిన సభ్యులు కట్టర్లతో బోట్లను ముక్కలుగా కోస్తున్నారు. పది మంది సభ్యుల్లో ఒక్కో విడతలో ఇద్దరు చొప్పున వెళ్లి గంటపాటు కటింగ్ చేయనున్నారు. సాయంత్రానికి ఒక పడవను తొలగించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద రెస్క్యూ పనులను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి వేగంగా పడవలను తొలగించాలని ఇంజినీర్లు అధికారులను ఆదేశించారు. రోజుకు ఒక బోటు చొప్పున కనీసం 3 రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు మంత్రికి వివరించారు.

**పడవల తొలగింపునకు ఎయిర్ బెలూన్లు : మంత్రి నిమ్మల**

ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్లకు అడ్డుపడిన పడవలను నీటిలోనే కత్తిరించి తొలగించడానికి విశాఖపట్నం నుంచి ప్రత్యేక బృందాలు వస్తున్నాయని >>2

## ఘోర ప్రమాదం

# మినీ లారీబోల్తా 7గురు దుర్మరణం

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు11, ప్రభాతవార్త:** ఉభయ గోదావరి జిల్లాలను అనుసంధానం చేసే రహదారి రక్తసిక్తమైంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మినీలారీ రూపంలో మృత్యువు 7గురిని బలిగొంది. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామం నుంచి జీడిపిక్కల లోడుతో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తాడిమళ్లకు మినీలారీ బయలుదేరింది. ఆరిపాటి దిబ్బలు- చిన్నాయిగూడెం రహదారిలోని దేవరపల్లి మండలం చిలకావారిపాకలు సమీపంలో అదుపు తప్పి పంట బోదెలోకి వాహనం దూసుకువెళ్లి తిరగబడింది. ఆ సమయంలో వాహనంలో 9 మంది సభ్యులు ఉండగా డ్రైవర్ తప్పించుకుని పరారయ్యాడు. వాహనం తిరగబడిన సమయంలో జీడిపిక్కల బస్తాల కింద చిక్కుకుని 7గురు దుర్మరణం చెందారు. గాయపడిన వారిలో ఒకరిని ఘంటా మధు (తాడిమళ్ల)గా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. డీఎస్పీ దేవకుమార్, ఎస్సైలు శ్రీహరిరావు, సుబ్రహ్మణ్యం ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

**సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిలకా వారిపాకలు వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాద ఘటనపై సిఎం చంద్రబాబు, డిప్యూటీ, సిఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం >>2



# అక్టోబర్ నుండి కొత్త మద్యం విధానం

### - మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** గత వైఎస్సార్సీ ప్రభుత్వం మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసిందని అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. సొంత ఆదాయం పెంచుకునేలా ఆదాయానికి గండి కొట్టేలా గత ప్రభుత్వం మద్యం పాలసీని అమలు చేసిందని మండిపడ్డారు. నాటి మద్యం పాలసీ కారణంగా ప్రజల ఆరోగ్యం నాశనమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం పాలసీ రూపకల్పనపై కేబినెట్ సబ్ కమిటీ భేటీప్రస్తుతం ఉన్న మద్యం పాలసీని సమీక్షించినమంత్రి వర్గ ఉపసంఘం వివిధ రాష్ట్రాల్లో ఉన్న మద్యం పాలసీలపై అధ్యయనం చేయాలని కమిటీలో చర్చించారు.మద్యం పాలసీ రూపకల్పనపై కేబినెట్ సబ్ కమిటీకి ఇదే తొలి సమావేశం ఐదుగురు మంత్రులతో మద్యం విధానంపై అధ్యయనానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైనవిషయం తెలిసిందే.సబ్ కమిటీ సభ్యులు మంత్రులు కొల్లు రవీంద్ర,నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవి తొలిసారిగా భేటీ >>2

# పర్యాటక హబ్‌గా విశాఖ

## శ్రీకాళహస్తి, గుడిమల్లాంలకు మహర్దశ

### దశలవారీగా సమీక్షలు: కేంద్రమంత్రి సురేష్ గోపి




బుధవారం మీడియాతో మాట్లాడుతున్న సురేష్ గోపి

**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రంలోని విశాఖ తీరాన్ని పర్యాటక హబ్‌గా తీర్చి దిద్దుటకు ప్రత్యేకంగా కేంద్రం పరిశీలిస్తుందని తిరుపతి జిల్లాలోని చారిత్రక,పురాణ ప్రసిద్ధి చెందిన ఆలయాలు శ్రీకాళహస్తి, గుడిమల్లం ఆలయాల అభివృద్ధికి మహార్ధశ కల్పించనున్నట్లు కేంద్ర పెట్రోలియం,పర్యాటక శాఖ మంత్రి సురేష్‌గోపి అన్నారు. బుధవారం శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆలయంలో మహిమాన్వితమైన రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్న సురేష్‌గోపి మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి రూ.150కోట్లతో అభివృద్ధికి సంబంధించి తనకు నివేదిక అందించారని అయితే అందులో సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆదుకుంటామన్నారు. కేంద్రంలో ప్రధాని సూచనలతో పర్యాటకశాఖ మంత్రి షేకావత్ పలు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. పర్యాటకం అభివృద్ధికి సంబంధించి విస్తృతంగా చండీఘడ్,గోవా, షిల్లాంగ్‌లలో సమావేశాలు నిర్వహించామన్నారు. మిగిలిన రాష్ట్రాల్లో కూడా సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మరో సమావేశం విశాఖలో ఏర్పాటు చేయాల్సి ఉండగా ప్రకృతి వైపరీత్యం వల్ల నిర్వహించలేక పోయామన్నారు.

**తిరుపతికి ఆర్థిక సహాయం అవసరం లేదు:**

తిరుపతి జిల్లాలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమలకు సంబంధించి ఆదుకొనుటకు ఆర్థిక సహాయం అవసరం లేదన్నారు.అయితే తిరుపతికి పరిసరాల్లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఉందని అలాగే శ్రీకాళహస్తి తిరుపతిలకు సమీపంలో గుడిమల్లాం పరశురామేశ్వరాలయం ఉందని వాటి అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ ప్రాంతాలను ఆధ్యాత్మిక క్షేత్రాలుగానే కాకుండా పర్యాటక కేంద్రాలుగాకూడా అభివృద్ధి సంబంధించి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఇక్కడ భక్తులు,పర్యాటకులకు అవసరమైన ఎమినిటీస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. టూరిజం ప్యాకేజీలను రూపొందిస్తామన్నారు.

**రాబోవు తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని..**

రాబోవు తరాలకు అవగాహన కల్గించుటకు వారి అవసరాలను వారి మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాని నరేంద్రమోడీ సూచనల మేరకు సంబంధితశాఖకు చెందిన షెకావత్ పలు ప్రణాళికలు రూపొందించారన్నారు.వాటిని అమలు చేయటానికి సాధ్యాసాధ్యాలను రాష్ట్రాల సహకారాలను తీసుకొనుటకు ప్రత్యేక >>2

# సచివాలయంలో సిఎం చంద్రబాబు

### 11 రోజుల తరువాత తన ఛాంబర్‌లో అడుగుపెట్టిన సిఎం



**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు బుధవారం సాయంత్రం తరువాత సచివాలయంలో అడుగుపెట్టారు.11 రోజుల అనంతరం ఆయన సచివాలయంలోని తన ఛాంబర్‌లో అడుగుపెట్టి,వివిధంశాలపై అధికారులతో చర్చించారు. విజయవాడతో సహా ఎన్టీఆర్, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాలు వరదలకు దెబ్బతిన్నాయి.అనుసరణగా కురిసిన వర్షాలకు ఉమ్మడి గోదావరి,విశాఖ,శ్రీకాకుళం జిల్లాలు నష్టాన్ని చవి చేసాయి.గత శతాబ్దంలో 1970 దశకం తరువాత అనుహ్యంగా విజయవాడ వరద ముంపునకు గురైంది.వారి వర్షాలు,కృష్ణానది వరద >>2



## పదేళ్లుగా ప్రజాస్వామ్యం

# విచ్ఛిన్నం

### అమెరికాలో మీడియాతో రాహుల్

### విదేశీ గడ్డపై భారత్‌ను అవమానించడం రాహుల్‌కు అలవాటే : అమిత్‌షా

**వాషింగ్టన్, సెప్టెంబర్ 11:** ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ బిజెపి విధానాలపై చేస్తున్న వ్యాఖ్యలు అధికార బిజెపికి తీవ్ర అసహనాన్ని కలిగిస్తున్నాయి. గత పదేళ్లలో భారత్‌లో ప్రజాస్వామ్యం విచ్ఛిన్నమైందని, కానీ ప్రస్తుతం నిలదొక్కుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాహుల్ గాంధీచేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రులు, కీలక బిజెపినేతలు సైతం విమర్శల దాడిచేస్తున్నారు. న్యూఢిల్లీలోని సోనియా నివాసం వద్ద బిజెపి కార్యకర్తలు పెద్దపెట్టున నిరసన ప్రదర్శన నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి, పార్టీ అగ్రనేతలపైనా నిరసన నినాదాలు చేసారు.

రాహుల్ గాంధీ తన అమెరికా పర్యటనలో వాషింగ్టన్ డిసిలోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ భారతప్రజాస్వామ్య వ్యవస్థ విచ్ఛిన్నం అయిందని, ఇటీవలికాలంలోనే కొంత నిలదొక్కుకుంటున్నదని పరోక్షంగా ఇండియా కూటమి విజయాన్ని ప్రస్తావిస్తూ చెప్పారు. ప్రజాస్వామ్య మనుగడ కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ దానిని పడగొడుతున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని మా నుంచి దూరంచేశారు. అదంతా నా కళ్లముందే జరిగింది. మా శాసనసభ్యులు అనూహ్యంగా బిజెపి సభ్యులయ్యారు. దేశ ప్రజాస్వామ్యంపై దాడి జరిగింది. బలహీనంగా మారిపోయింది. ఇప్పుడు దానిని నిలబెట్టేందుకు పోరాటం జరుగుతోంది అని రాహుల్ అన్నారు. ఎన్నికల ఫలితాలు చూస్తే భారత ప్రజాస్వామ్యంపై మరింత ఆశ కలుగుతోందన్నారు. మేం ఎన్నికల్లో పోటీ చేసేముందు మా పార్టీ బ్యాంకు ఖాతాలన్నీ స్తంభించాయి. ఏదైనా ప్రజాస్వామ్య దేశంలో ఇలా జరిగి ఉంటుందో, లేదో నాకు తెలియదు. ఇలాంటి పరిస్థితులు సిరియా, ఇరాక్‌లలో ఉండవచ్చు. ఎన్నికల ముందు మా కోశాధికారిని అడిగితే డబ్బు లేదన్నారు. కానీ మా ముందు ఓటరు ఉన్నాడు. అతడితోనే మేం మాట్లాడాం.

నాపై దాదాపు 20 కేసులు పెట్టారు. భారత చరిత్రలో పరువునష్టం కేసులో జైలు శిక్షను ఎదుర్కొన్న ఏకైక వ్యక్తిని నేను. మా ముఖ్యమంత్రి ఒకరు ఇప్పుడు జైల్లోనే ఉన్నారు. కానీ మాకు భారతీయ ఓటరు ఉన్నాడు. అతడు రాయివలె దృఢంగా నిలబడి ఉన్నాడు. కానీ అతడు పనిచేయడానికి కావాల్సిన ఆర్కిటెక్చర్ అక్కడలేదు అని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే ప్రధాని మోడీపై విమర్శలు చేశారు. '21 శతాబ్దంలో ఆధునిక దేశ ప్రధానమంత్రి ఒకరు నేను దేవుడితో మాట్లాడుతున్నానని చెప్తున్నారు. నేను అందరికంటే భిన్నం అంటారు. తనని తాను జీవసంబంధమైన వ్యక్తిని కాదంటారు. ఆప్రధానిని మేం ఓడించామని మాకు తెలుసు' అని తెలిపారు. అలాగే ప్రజాస్వామ్యంలో వ్యవస్థల పనితీరు దెబ్బ >>2



బుధవారం తమ్మిలేరు వరద ప్రవాహాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# వరికి ఎకరాకు 10 వేలు

>> హాన్ని పరిశీలించారు. అనంతరం సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఛాయచిత్ర ప్రదర్శనను తిలకించారు. ఏలూరు జిల్లాలో కొల్లేరు,తమ్మిలేరు ప్రాంతాలలో వరద కారణంగా జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి వివరించారు.ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ముఖాముఖీ మాట్లాడారు.బుడమేరు గండ్లను మంత్రుల దగ్గరుండి పూడ్పించారని దాదాపు 10రోజుల వరదతో యుద్ధం చేయడం వల్లే ఇప్పటికి బయటపడ్డామన్నారు. ఎంతో ముఖ్యమైన ప్రకాశం బ్యారేజిని బోట్లుతో విధ్వంసం చేయాలని చూసారని నేరస్తులు రాజకీయ ముసుగులో తిరుగుతున్నారని విమర్శించారు. వరదల్లో నష్టపోయిన వ్యక్తిని ఆదుకుంటామని ఈ నెల 17లోగా బాధితులకు పరిహారం అందిస్తామన్నారు. ఏలూరు నగరంలోని శనివారపుపేటలో కాజ్‌వే నిర్మాణానికి ముఖ్యమంత్రి రూ.15కోట్లు మంజూరు చేసారు.పోలవరం పనులను కూడా త్వరలో ప్రారంబిస్తామన్నారు.వరద బాధితులకు 15వేల నుంచి 25వేలు మధ్య సాయం అందించేందుకు ఆలోచన జరుగుతోందన్నారు.వరి రైతులకు ఎకరాకు రూ.10వేల రూపాయలు పరిహారంగా అందస్తామన్నారు.ప్రతి నష్టాన్ని పారదర్శకతతో చూస్తామన్నారు.పంట సాగు చేసే వారిలో 70 శాతానికి పైగా కౌలురైతులు ఉన్నారని వారికి అండగా నిలిచి ఇన్‌పుట్ సబ్సిడీని వారి ఎకౌంట్లకు జయచేస్తామన్నారు.

పోలవరం పూర్తయి నదులు అనుసంధానం చేస్తే రాష్ట్రానికి కరువు ఉండదన్నారు.చింతలపూడి లిఫ్ట్ పనులు పూర్తిచేసి రెండు జిల్లాలకు నీరు అందేలా చూస్తామన్నారు. రాష్ట్ర మంత్రుల కొలుసు పార్ధసారధి,డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్,ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య,కలెక్టర్ వెట్రి సెల్వి, నగర మేయర్ షేక్ నూర్జహాన్,ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు,కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్,పత్సమట్ల ధర్మరాజు, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్,జెసి పి.ధాత్రిరెడ్డి, అల్లూరు ఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో సిఎం చంద్రబాబు

>> లతో పాటు దాదాపు రెండు దశాబ్దాల తరువాత బుడమేరు ఉగ్రరూపం దాల్చింది.ఎన్నడులేని రీతిలో విజయవాడ సగానికి పైగా ముంపులో చిక్కుకుంది.దాంతో సీఎం చంద్రబాబు విజయవాడ కలెక్టరేట్‌లోనే 11 రోజులు బసచేసి. సహాయక చర్యలు పర్యవేక్షించారు.మోకాటిలోతు నీళ్లలో వరద ముంపు ప్రాంతాలకు వెళ్ళారు. భద్రతా సిబ్బంది వద్దంటున్నా ఆయన విజయవాడ ముంపు ప్రాంతాల్లో బోట్లు,ఫంట్లు,ట్రాక్టర్లపై వెళ్లి వరద బాధితులకు భరోసా ఇచ్చారు. ప్రస్తుతం విజయవాడ సాధారణ స్థితికి రావడంతో ఆయన ఇతర జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో హెలికాప్టర్‌లో సుడిగాలి పర్యటనను ఈ ఉదయం నుంచి సాయంత్రం వరకు చేసారు.బాధితులకు సహాయక భరోసా ఇచ్చారు.తరువాత హెలికాప్టర్‌లో నేరుగా సచివాలయం చేరుకున్నారు.తన కార్యాలయంలో పలు రంగాలపై ఆయన సమీక్షను నిర్వహించారు. ఇక రాష్ట్ర రాజధాని పునర్‌నిర్మాణంపై దృష్టి పెట్టాలని ఈ సమీక్ష సమావేశాల్లో సిఎం అధికారులను ఆదేశించారు.అమరావతి నిర్మాణాలు చురుగ్గా జరగాలని ఆదేశించారు.అక్టోబరు2 నుంచి నూతన మద్యం పాలసీతో పాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభం కావాలన్నారు.

# పూర్తిగా ఆదుకుంటాం

>> వకు విడుదల చేయడం జరిగిందన్నారు. లేకపోతే జలాశయానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడిందన్నారు. దీని ప్రభావంతో చాలా ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని చంద్రబాబు నాయుడు అన్నారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, అధికార యంత్రాంగం సమయ స్ఫూర్తిగా వ్యవహరించడంతో కొంతమేర నష్టం తగ్గించారన్నారు. కిర్లంపూడిలో పంట అంతా దెబ్బతిందని తెలిపారు. గత రెండు రోజుల క్రితం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా వరద ప్రాంతాలను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. తాను గత పది రోజులుగా కృష్ణానది వరదల కారణంగా విజయవాడ వరద ప్రాంతాల పనులలో నిమగ్నమై ఉన్నామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఏలేరు ప్రాంతం ఆధునీకరణకు ఇచ్చిన సాయాన్ని ఖర్చు చేయలేదన్నారు. మళ్లీ తాను హామీ ఇస్తున్నామని రాబోయే రోజుల్లో ఏలేరు ఆధునీకరణ చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇండ్లల్లోకి నీరు చేరడం, పంట పొలాలు 65 ఎకరాలు దెబ్బతిన్నాయన్నారు. ప్రతీ ఎకరాకు 10వేలు, హెక్టార్‌కు 25వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం రైతులకి అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా వరదల కారణంగా చాలా మంది నిరాశ్రయులయ్యారని వారందర్ని ఆదుకునేందుకు కట్టుబట్టలు, నిత్యవసరాలు నిమిత్తం ప్రతీ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందనా న్నరు. అదేవిధంగా ఈ ప్రాంతంలో గాని, రాజుపాలెం గ్రామంలో చాలా మంది కట్టుబట్టలతో బయటకు వచ్చారని ప్రతీ ఒక్క ఇంటికి బట్టలు కూడా ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. చాలా ఇండ్లు దెబ్బతిన్నాయని ఇల్లు పూర్తిగా దెబ్బతింటే ఆ ఇండ్లన్నింటికి కొత్త ఇల్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అంతవరకు నష్ట పరిహారం అందించి, ఆదుకుంటామన్నారు. ఎవరైనా తోపుడు బండ్లు పాడైతే ఆ బాధితుల కోసం 10వేల రూపాయలు ఖర్చు చేసి ఆధునికమైన కొత్త తోపుడు బండ్లు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఆటో రిక్షా, సైకిల్ రిక్షా ఎక్కడైనా దెబ్బతిన్నట్లయితే ఒక్కొక్కరికి 10వేలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి ఈనెల 17వ తేదీ లోపు అందరికీ న్యాయం చేసేలా జిల్లా కలెక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామన్నారు. ముంపుకు గురైన పంటలను కాపాడుకునే విధంగా అవసరమైన యూరియా, పోటాషియం ఎరువులు సరఫరా చేయాలని చెప్పడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఏలేరు కారణంగా వరదలు రాకుండా ఆధునీకరణ పనులు చేపడతామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మానవతా దృక్పదంతో ప్రభుత్వాలు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వరదల సమయంలో ప్రతీ ఒక్క జిల్లా కలెక్టర్లు రాత్రింబవళ్లు పనిచేశారన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయడంతో ప్రజలకు కొంతమేర ఇబ్బందులు తగ్గాయన్నారు. తుఫాన్ ప్రభావంతో జరిగిన అన్ని నష్టాలను అంచనా వేసి, అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. తొలుత సామర్లకోట జూనియర్ కళాశాల మైదానం నుంచి కాన్వాయ్‌లో బయలుదేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు జీ.రాగంపేట, వడ్లమూరు, గోరింట, దివిలి, పులిమేరు, చంద్రమాంపల్లి గ్రామ ప్రజలతో మాట్లాడారు. అదేవిధంగా దెబ్బతిన్న వ్యవసాయ పంట పొలాలను రైతులు సీఎం చంద్రబాబుకు చూపించారు. ఈ పర్యటలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, పెద్దాపురం ఆర్డీఓ జే.సీతా రామారావు, జిల్లా పంచాయతీ అధికారి, కె.భారతి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎస్ విజయ్‌కుమార్, పశు సంవర్థకశాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, మత్స్యశాఖ జేడీ కరుణాకర్, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు, కిర్లంపూడి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బోట్ల తొలగింపు

>> జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. బ్యారేజీ, ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. 120 టన్నుల సామర్థ్యం గల ఎయిర్ బెలూన్స్ వస్తున్నాయని, బుధవారం సాయంత్రానికి బోట్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. మంగళవారం ఆయన బోట్ల తొలగింపు పనులను పరిశీలించారు. పడవల వెలికితీతకు బేకం సంస్థ చేస్తున్న ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. మూడు బోట్లు ఒక దానికొకటి కలిపి కట్టి ఉంచారు. ఒక్కోదాని బరువు 40 టన్నులు, మూడూ కలిపి మొత్తం 120 టన్నులకు పెంచి బ్యారేజీని ఢీకొట్టేలా పంపడం దుర్మార్గం. అవి కౌంటర్ వెయిట్స్‌ను కాకుండా, కట్టడాలను తాకి ఉంటే మూడు జిల్లాలు బంగాళఖాతంలో కలిసిపోయేవి. అంతటి వరదలోనూ రూ.1.50 కోట్ల విలువైన బోట్లకు లంగరు వేసుకోలేదంటేనే ఇది కుట్ర అని అర్థమవుతోంది. బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని మంత్రి హెచ్చరించారు. మంగళవారం కాకినాడ నుంచి వచ్చిన బృందం 50 టన్నుల బరువు ఎత్తగలిగే భారీ క్రేన్లకు ఇనుప తాళ్లు కట్టి లేపేందుకు ప్రయత్నించినా, పడవలు కదల్లేదు. ప్రకాశం బ్యారేజీ కవర్ స్లూయిజ్ గేట్లు, చైన్లు పనిచేయడం లేదని, వీటిని ఎప్పుడు ఏర్పాటు చేశారు? ఎప్పుడు పాడయ్యాయనే వివరాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారుల్ని ఆదేశించారు.



బుధవారం న్యూఢిల్లీలో నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులను బహూకరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# మద్యం విధానం

>> అయ్యారు. ప్రస్తుతమున్న మద్యం పాలసీని కేబినెట్ సబ్ కమిటీ సమీక్షిస్తోంది. వివిధ రాష్ట్రాల్లో ఉన్న మద్యం పాలసీలను మంత్రి వర్గ ఉపసంఘం అధ్యయనం చేసింది.మద్యం దుకాణాలు,బార్లు,బేవరేజెస్ కంపెనీల వంటి వాటిల్లో వివిధ రాష్ట్రాలు అమలుచేస్తున్న విధానాలను కేబినెట్ సబ్ కమిటీ పరిశీలిస్తోంది. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అధ్యయనం చేసి ఇచ్చిన అధికారుల నివేదికను మంత్రి వర్గ ఉపసంఘం పరిశీలిస్తోంది. మద్యం పాలసీ రూపకల్పనలో భాగంగా వివిధ వర్గాల నుండి అభిప్రాయాలు తీసుకోవాలనే యోచనలో కేబినెట్ సబ్ కమిటీ ఉన్నట్లు తెలిసింది. ఈ నెలాఖరులో ప్రస్తుత మద్యం పాలసీ ముగియనుంది ఈ క్రమంలో మద్యం పాలసీ రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది.సమావేశం అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ కొత్త మద్యం పాలసీ రూపకల్పనపై బుధవారం కేబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశం జరిగిందని తెలిపారు.మంచి మద్యం పాలసీని త్వరలోనే తీసుకొస్తామని తెలిపారు. అక్టోబరు 1వ తేదీ నుండి కొత్త పాలసీని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి వివరించారు. ఆరు రాష్ట్రాల్లోని మద్యం పాలసీలను అధ్యయనం చేస్తున్నామన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అందించేలా పాలసీ రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ విధానాలు, నాసిరకం మద్యం కారణంగా ఎపిలో గంజాయి వినియోగం పెరిగిందని ఆరోపించారు.

# అంచనా వేస్తున్న కేంద్ర బృందం

>> ఇప్పటికే వరద నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించిన అధికారులు. వరద పరిస్థితిని, జరిగిన నష్టానికి సంబంధించి తాడేపల్లి డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యాలయంలో కేంద్ర బృందానికి వివరించారు. భారీ వర్షాలు వరదల వల్ల 7 జిల్లాలు ప్రభావితం అయ్యాయని, పశ్చిమ గోదావరి , ఏలూరు కృష్ణా ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల పల్నాడు జిల్లాల్లో ప్రభావం ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వరద సహాయక పునరావాస చర్యలను కేంద్ర బృందానికి తెలిపారు. వరదలు భారీ వర్షాల ధాటికి 32 వార్డులు, 2 గ్రామాలు, 161 సచివాలయాల పరిధిలో ప్రజానీకం ఇబ్బంది పడ్డారని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, నేవీ సాయంతో సహాయక చర్యలు చేపట్టామని వెల్లడించారు. డ్రోన్లు, హెలికాప్టర్ ద్వారా బాధిత ప్రజలకు ఆహారం, త్రాగునీరు పాల ప్యాకెట్స్, బిస్కెట్స్ ప్యాకెట్‌లు పంపిణీ చేశామని తెలిపారు. ఏపీఎస్డిఎంఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర అంతర్ మంత్రిత్వ శాఖల ప్రత్యేక బృందం సభ్యులు పరిశీలించారు.

# దుర్మరణం

>> చేశారు. ఏడుగురు కూలీలు ప్రాణాలు కోల్పోడం కలచివేసిం దని చంద్రబాబు అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం తెలిపారు. ఈ ఘటన బాధాకరమని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. జీడిపిక్కలు రవాణా చేసే వాహనం బోల్తాపడటంతో అందులో ఉన్న జట్టు కార్మికులు చనిపోయినట్లు సమాచారం అందిందని తెలిపారు. కష్టజీవులు ప్రమాదంలో చనిపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు పవన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలను తగిన విధంగా ఆదుకుంటుందని చెప్పారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 586969
2nd Prize Rs.7000/- 33628
3rd Prize Rs.3500/-
13921 30469 31362 34313 35965
49503 56586 70689 86876 91391
4th Prize Rs.200/-
0376 0955 2262 3306 4452
5403 6458 7980 8751 9135
5th Prize Rs.100/-
0033 1913 2328 2633 3549
3831 5313 5632 9157 9329
6th Prize Rs.50/-
0064 1468 3257 4781 6355 8244
0108 1899 3314 4846 6471 8334
0271 1972 3706 5057 6492 8568
0289 2000 3710 5271 6511 8634
0570 2088 3888 5339 6539 8712
0596 2104 4096 5369 6644 8718
0677 2459 4206 5391 6703 8745
0721 2532 4221 5419 6768 8840
0793 2547 4267 5423 7053 9146
0831 2679 4347 5464 7173 9250
1009 2790 4350 5478 7308 9393
1154 2862 4450 5576 7566 9481
1164 2903 4555 5733 7571 9611
1210 2971 4595 5738 7748 9799
1220 3072 4621 5876 7870 9899
1453 3111 4654 5967 8064
1459 3133 4681 6245 8214

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 891787
2nd Prize Rs.7000/- 28369
3rd Prize Rs.3500/-
01575 29820 30049 53918 55148
63802 65343 86328 88986 98029
4th Prize Rs.200/-
0135 0327 3387 3657 3984
4061 5595 7419 9099 9510
5th Prize Rs.100/-
0687 1363 1549 2515 3005
3928 5258 6905 9316 9586
6th Prize Rs.50/-
0243 1722 3636 5506 6989 8586
0300 1834 4059 5566 7254 8782
0403 2010 4199 5864 7374 8788
0528 2030 4230 5866 7436 8981
0611 2175 4264 5909 7555 9055
0632 2181 4277 5953 7594 9066
0682 2580 4293 5955 7760 9085
0756 2738 4347 6009 7789 9178
0777 2786 4359 6033 7825 9202
0801 2914 4470 6096 7926 9307
0808 3050 4652 6161 8101 9328
0937 3094 4800 6238 8417 9337
1222 3155 4841 6268 8426 9686
1352 3471 5090 6530 8440 9815
1366 3511 5272 6540 8450 9873
1444 3590 5435 6642 8465
1595 3635 5451 6808 8579

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 968324
2nd Prize Rs.7000/- 27627
3rd Prize Rs.3500/-
16753 35958 38328 39173 43588
61440 67341 68793 95021 99670
4th Prize Rs.200/-
0045 0124 1774 5472 6499
7050 7709 8584 8923 8940
5th Prize Rs.100/-
0161 2122 2419 2627 3005
4879 5876 6186 7921 9959
6th Prize Rs.50/-
0075 1320 2880 4136 6197 8358
0099 1567 2936 4277 6287 8360
0262 1779 3010 4325 6389 8872
0370 1848 3026 4391 6544 8990
0381 1876 3039 4522 6559 9046
0473 1908 3055 4607 6791 9112
0482 1981 3105 4839 7001 9160
0528 1996 3280 4952 7295 9236
0672 2146 3508 5070 7309 9302
0696 2264 3561 5071 7380 9412
0705 2326 3688 5086 7411 9522
0780 2580 3758 5190 7443 9543
1089 2600 3825 5207 7593 9688
1109 2692 3914 5329 7874 9756
1170 2807 4005 5346 7971 9869
1175 2839 4094 5888 8025
1200 2872 4133 6068 8316

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 429187
2nd Prize Rs.7000/- 44284
3rd Prize Rs.3500/-
13597 19408 20058 23384 28690
59272 68053 81864 82661 92357
4th Prize Rs.200/-
0533 1059 1550 3376 5483
5487 5561 6657 7663 9326
5th Prize Rs.100/-
0345 2082 2500 3281 5532
6006 7001 7386 8664 9457
6th Prize Rs.50/-
0105 1553 3213 4720 6912 8253
0199 1628 3323 5026 7004 8357
0272 1772 3378 5155 7021 8616
0287 1821 3519 5452 7133 8780
0301 1876 3730 5480 7167 8822
0310 2011 3779 5605 7242 8843
0690 2430 3981 5665 7517 8870
0704 2435 4028 5687 7553 8908
0747 2471 4038 5882 7668 8910
0748 2484 4082 5919 7750 8961
0804 2488 4328 5927 7775 9094
1041 2595 4342 6116 7797 9587
1168 2749 4375 6392 7822 9847
1175 2976 4419 6609 7909 9859
1261 3005 4455 6690 7946 9960
1316 3116 4464 6777 7993
1404 3159 4640 6879 8238

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 274619
2nd Prize Rs.7000/- 09027
3rd Prize Rs.3500/-
09765 17617 20921 26646 44385
61682 85077 87433 96501 96968
4th Prize Rs.200/-
0095 2426 2942 4047 4856
5556 7920 8328 8536 9350
5th Prize Rs.100/-
1111 2317 2580 5020 6902
6906 7949 8065 8685 9369
6th Prize Rs.50/-
0002 1864 3408 5438 6756 8566
0052 1987 3421 5505 6819 8732
0194 1994 3443 5527 6847 8789
0203 2085 3658 5610 6953 8839
0254 2123 3796 5645 7019 8952
0275 2198 3825 5746 7103 8961
0321 2286 3905 5814 7116 8966
0542 2530 4057 5815 7161 9056
0731 2558 4112 6014 7555 9152
0737 2610 4542 6067 7689 9262
0828 2835 4604 6226 7769 9516
0866 2924 4700 6305 7809 9601
1230 3019 4763 6308 7850 9624
1257 3224 5228 6347 8340 9657
1523 3241 5249 6434 8479 9878
1777 3293 5323 6585 8544
1824 3392 5354 6606 8545

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 945129
2nd Prize Rs.7000/- 73690
3rd Prize Rs.3500/-
01870 20392 30523 53871 55800
62600 64101 67338 71884 85903
4th Prize Rs.200/-
3291 3403 3792 6738 7040
7185 7385 7791 9666 9936
5th Prize Rs.100/-
0620 1630 2486 5365 5520
6574 8399 8423 8565 8662
6th Prize Rs.50/-
0022 1650 4148 5959 7096 8263
0153 1721 4149 5991 7103 8511
0256 2001 4217 6209 7159 8653
0295 2206 4285 6391 7219 9111
0334 2822 4364 6462 7271 9181
0556 2889 4420 6560 7278 9260
0652 2890 4616 6573 7401 9370
0668 3010 4656 6687 7429 9372
0702 3274 5214 6703 7610 9405
0745 3314 5227 6737 7630 9416
0845 3447 5228 6798 7792 9493
0918 3476 5300 6821 7932 9531
1071 3628 5335 6954 7934 9633
1163 3857 5719 6956 7941 9766
1197 4086 5743 6980 7995 9951
1284 4107 5904 7050 8046
1323 4125 5906 7067 8182

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 742865
2nd Prize Rs.7000/- 26614
3rd Prize Rs.3500/-
07768 16167 19045 20819 26665
36314 40509 68806 80430 95648
4th Prize Rs.200/-
0869 1182 3282 3758 4504
5159 5565 5991 6581 8116
5th Prize Rs.100/-
1079 1611 3023 3984 4533
5331 5427 6859 7335 9327
6th Prize Rs.50/-
0150 2627 4165 6364 7912 9205
0256 2835 4653 6583 7916 9242
0414 2856 4734 6607 7951 9250
0428 2857 4762 6650 8070 9273
0809 2985 4852 6710 8153 9377
0835 3063 4990 6760 8182 9419
0840 3167 5027 6855 8310 9614
0866 3193 5097 6965 8346 9712
0880 3279 5119 7152 8386 9719
0966 3286 5186 7252 8406 9734
1040 3637 5255 7258 8490 9802
1116 3737 5533 7598 8506 9860
1325 3747 5534 7695 8649 9915
1957 3839 5811 7773 8796 9957
2367 3863 5916 7795 8840 9983
2395 3991 5964 7820 8942
2451 4107 6116 7900 9044

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 958248
2nd Prize Rs.7000/- 26012
3rd Prize Rs.3500/-
00241 11224 12930 16984 17309
19070 62563 82298 84082 95355
4th Prize Rs.200/-
0050 5660 6463 7874 7999
8418 8872 9552 9693 9836
5th Prize Rs.100/-
0922 1484 4207 4269 5568
6457 6958 7551 8913 9968
6th Prize Rs.50/-
0200 1521 2784 5045 7154 8722
0257 1610 2860 5308 7235 8861
0278 1659 3007 5393 7263 8890
0285 1758 3253 5408 7329 8932
0290 1792 3656 5487 7365 8969
0338 1863 3717 5554 7522 9092
0499 1890 3804 5823 7534 9153
0603 1931 4002 5830 7636 9235
0748 1953 4038 5975 7656 9256
0812 2047 4061 6033 7766 9359
0862 2067 4111 6458 7776 9483
1080 2175 4162 6500 7777 9590
1086 2210 4279 6592 7846 9627
1185 2231 4357 6725 8160 9827
1187 2471 4422 6775 8482 9937
1382 2500 4431 6985 8569
1432 2596 4754 7045 8655

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 417733
2nd Prize Rs.7000/- 05445
3rd Prize Rs.3500/-
19058 24916 29099 32286 39537
41361 46033 59690 95560 96609
4th Prize Rs.200/-
0014 0357 0462 3792 4290
5533 5977 6473 6968 9489
5th Prize Rs.100/-
0708 3001 3312 3347 3602
6522 6570 7459 9506 9840
6th Prize Rs.50/-
0153 1706 3213 4728 6102 7868
0170 1875 3217 4743 6182 7976
0173 1991 3443 4967 6290 8013
0441 2100 3495 5073 6442 8139
0568 2131 3655 5103 6509 8362
0637 2218 3726 5258 6514 8702
0807 2547 3740 5260 6621 8869
0810 2552 3808 5271 6643 8967
0894 2648 3862 5348 6694 9115
0947 2668 3864 5406 6769 9120
0950 2708 4140 5564 6808 9385
1087 2798 4266 5569 6874 9449
1306 2813 4276 5699 7036 9716
1355 2893 4322 5737 7351 9895
1369 2925 4652 5784 7401 9995
1418 3084 4654 5986 7487
1610 3164 4711 6098 7544

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 592286
2nd Prize Rs.7000/- 42128
3rd Prize Rs.3500/-
12797 30792 40230 43068 50194
61220 65467 67508 80295 96388
4th Prize Rs.200/-
0018 1879 2157 3131 3215
4102 6433 6532 7536 8566
5th Prize Rs.100/-
1042 1163 2227 2371 4473
5058 5310 5645 6916 9268
6th Prize Rs.50/-
0003 1804 3389 5020 7684 9130
0123 2008 3447 5142 7693 9142
0195 2054 3531 5268 7854 9309
0277 2198 3681 5407 8295 9317
0290 2232 4041 5537 8328 9348
0340 2252 4128 5542 8468 9474
0394 2277 4302 5616 8479 9495
0443 2287 4387 5866 8538 9539
0474 2449 4395 5930 8553 9750
0548 2456 4404 6016 8568 9804
0551 2529 4405 6206 8815 9810
0815 2672 4465 6317 8841 9816
0827 2691 4532 6744 9020 9866
1316 2997 4567 6915 9051 9883
1536 3195 4861 7147 9117 9992
1537 3373 4871 7272 9125
1759 3380 4997 7635 9129

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 187955
2nd Prize Rs.7000/- 43398
3rd Prize Rs.3500/-
19581 21277 32460 54299 54629
65368 76331 87134 87335 98498
4th Prize Rs.200/-
0758 2475 2659 3139 3595
3631 4491 5680 5691 5989
5th Prize Rs.100/-
0724 0784 1465 2040 5020
5358 5909 7235 7934 7956
6th Prize Rs.50/-
0044 1682 2768 4345 6592 8439
0135 1718 2801 4382 6642 8466
0145 1825 2815 4441 6770 8473
0302 1874 2922 4497 6913 8525
0386 2018 2938 4595 6941 8660
0458 2106 3066 4767 7036 8944
0503 2197 3073 4921 7062 9037
0518 2221 3216 5000 7081 9229
0536 2265 3276 5713 7385 9405
0642 2286 3339 5754 7584 9454
0699 2454 3570 5902 7639 9783
0933 2486 3731 5998 7690 9846
1032 2497 3774 6081 7871 9855
1193 2578 3901 6124 7968 9885
1266 2694 4207 6236 8018 9960
1390 2722 4279 6338 8140
1598 2749 4281 6534 8289

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 153322
2nd Prize Rs.7000/- 64257
3rd Prize Rs.3500/-
18409 18721 29603 31728 42305
42840 53859 64881 75752 86897
4th Prize Rs.200/-
1591 2109 3088 3221 4655
5274 5674 6693 6748 8269
5th Prize Rs.100/-
0230 0448 1030 1651 4591
4915 5209 5392 6186 6572
6th Prize Rs.50/-
0099 2236 4130 5427 7233 8204
0103 2429 4145 5474 7363 8256
0170 2495 4330 5480 7419 8622
0566 2592 4356 5664 7430 8672
0615 2613 4585 5910 7452 8676
1168 2701 4646 5948 7456 8849
1364 2874 4680 5978 7461 9122
1488 3025 4716 6218 7483 9159
1501 3266 4724 6335 7577 9229
1552 3443 4742 6422 7597 9410
1580 3528 4906 6484 7666 9417
1587 3565 5064 6552 7705 9436
1740 3646 5303 6617 7876 9492
1755 3814 5377 6810 8037 9700
1934 3949 5397 6837 8047 9901
2063 3965 5410 6938 8086
2172 4122 5421 7141 8140

# ప్రజాస్వామ్యం విచ్ఛిన్నం

>> తినడం వల్ల తాము జోడో యాత్ర చేయవలసి వచ్చిందని వెల్లడించారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజలతో మమేకం కావడం మినహా మాకు మరో మార్గం కనిపించలేదన్నారు. భారత్‌లో అన్ని రాష్ట్రాలు సమానమేనన్న ఆలోచనను ఆర్ఎస్ఎస్ అర్థంచేసుకోలేకపోతోందని రాహుల్ విమర్శలుచేసారు. అయితే రాహుల్‌చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి మండిపడ్డారు. దేశాన్ని విభజించే కుట్రలుచేస్తున్న శక్తులకు అండగా నిలుస్తారన్నారని, కాంగ్రెస్‌పార్టీకి, రాహుల్‌కు ఇదొక అలవాటుగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తంచేసారు.

జమ్ముకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన దేశ వ్యతిరేక రిజర్వేషన్ల వ్యతిరేక అజెండాకు మద్దతు ఇవ్వడమైనా సరే విదేశీ గడ్డపై భారత వ్యతిరేక ప్రకటనలైనాసరే ఆయన ప్రతిసారి కూడా దేశభద్రతకు ముప్పుతెస్తు న్నారని ధ్వజమెత్తారు. భారతీయుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని, ప్రాంతీయ వాదం, మతం, భాషపరంగా చీలికలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటనతో బయటపడిందన్నారు.

దేశ వ్యతిరేక వాదనలు వినిపించే శక్తులతో అంటకాగుతున్న ఆపార్టీని ప్రజలు తిరస్కరిస్తున్నా ఇప్పటికీ తెలుసుకోవడం లేదని అమిత్‌షా మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దుపై మాట్లాడి వాటిపై కాంగ్రెస్ వ్యతిరేకతను మరోసారి మనముందు ప్రస్తావించారని, ఆయన మనసులో మెదిలే ఆలోచ నలే చివరకు మాటల రూపంలో బయటపడ్డాయని అమిత్‌షా స్పష్టంచేసారు. దేశంలో బిజెపి ఉన్నం తకాలం రిజర్వేషన్లను ఎవ్వరూ రద్దుచేయ లేరని, దేశభద్రతతో ఆటలాడలేరనితీవ్ర వ్యాఖ్యలుచేసారు.

# ఆయుష్మాన్ భారత్

>> ఇప్పటికే వేరువేరు పథకాల్లో రిజిస్టరు అయి ఉన్న వృద్ధులు తమకు నచ్చిన పథకాన్ని కొనసాగించుకోవచ్చని వెల్లడించింది. ఇక జలవిద్యుత్ ప్రాజెక్టులకోసం కేంద్రం 1,21,471 కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టులతో 31,359 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఈ ప్రాజెక్టుచేపట్టింది. అలాగే పిఎం ఈ డ్రైవ్ కార్యాచరణకోసం మరో 10,900 కోట్లుకేటాయిస్తూ తీర్మానించింది. విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం ప్రకటించింది టూవీలర్లు, త్రీవీలర్లు, అంబులెన్స్‌లు, ట్రక్కులకోసం కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని నిర్ణయించింది. అలాగే దేశంలోని 88,500 ప్రాంతాల్లో ఛార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటుచేయాలని ప్రతిపాదించింది. అలాగే పిఎం ఈబస్, పేమెంట్‌సెక్యూరిటీ మెకానిజం కోసం అదనంగా 3435 కోట్లు కేటాయించింది. ప్రధానమంత్రి గాంవ్‌సడక్ యోజన కింద రోడ్లనిర్మాణానికి 70,125 కోట్లుకేటాయించడం విశేషం. గ్రామీణప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో రోడ్లను నిర్మించేందుకు ఈనిర్ణయం ప్రకటించింది. అలాగే వాతావరణ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేవిధంగా సాంకేతికతను అభివృద్ధిచేసేందుకు మిషన్ మౌసమ్‌కోసం రూ.2000 కోట్లు కేటాయించింది. వాతావరణశాఖకు మరింత ఆధునిక టెక్నాలజీ అందించడం, నెక్స్ట్‌జనరేషన్ రాడార్స్, శాటిలైట్లను వినియోగించడం, హైపర్‌ఫార్మెన్స్ ఉన్న కంప్యూటర్ల వినియోగం కోసం ఈ నిధులు వినియోగించాలని కేంద్ర కేబినెట్‌నిర్ణయించింది.

# పర్యాటక హబ్‌గా విశాఖ

>> సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి సురేష్‌గోపి వివరించారు.

**శ్రీకాళహస్తిపై ప్రత్యేక దృష్టి:**

శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని తాను ఎంతో కాలంగా దర్శించాలనే తలంపు ఉండేదని అయితే నేటికి తనకు భోళాశంకరుడు అవకాశం కల్పించారన్నారు. దక్షిణ భారత దేశంలో శ్రీకాళహస్తీశ్వరాలయం ఎంతో అద్భుత శిల్ప సౌందర్యంతో ఉందన్నారు. ఈ ఆలయానికి భక్తి భావంతో వచ్చే భక్తులకు పర్యాటక శాఖ ద్వారా పలు సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ ఆలయ ఖ్యాతిని ఖండాంతరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దేశ వ్యాప్తంగా నాలుగు జోన్లుగా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించనున్నట్లు వివరించారు.ఇక్కడ అభివృద్ధికి 'అమృత,ప్రసాదం'పథకాల్లో ప్రత్యేక నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. విలేకరుల సమావేశంలో మంత్రితో పాటు బొజ్జల బృందమ్మ,బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, తెలుగుదేశం నాయకులు రంగినేని చెంచయ్యనాయుడు జి.విజయకుమార్‌నాయుడు,అమర్‌నాథ్, వజ్రం కిషోర్,గుమ్మడి దశరథాచ్చారి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
నవమి రా.11.33,
మూల రా.9.52
వర్జ్యం : ఉ.5.31-7.09
దు.ఉ.10.09-10.58,
(2) మ.3.04-3.53
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** మానసిక ఉల్లాసంతో ముందుకుసాగి కొత్తపనులు సైతం ప్రారంభిస్తారు.

**వృషభం :** అన్ని వ్యవహారాలలో ఊహించని విధంగా విజయం సాధిస్తారు. ధన, వస్తులాభాలు.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారంకాగలవు. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**కర్కాటకం :** భూ వివాదాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో పరిచయాలు.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో అప్రమత్తంగావుండటం అన్నివిధాలా మంచిది.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు నెమ్మదిగా కార్యరూపం దాలుస్తాయి. మిత్రుల కలయిక.

**తుల :** మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. వస్తుకొనుగోలు.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల కొంత సంతోషం కలుగుతుంది. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. చేపట్టిన పనులలో జాప్యం తప్పదు.

**మకరం:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**మీనం :** కుటుంబ సభ్యుల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఎక్సైజ్ శాఖలో సెబ్ రద్దు చేస్తూ డిజిపి ఉత్తర్వులు

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి కేటాయించిన 4393 మంది ఎక్సైజ్ సిబ్బందిని తిరిగి మాతృ శాఖలోకి తీసుకురానున్నారు. సెబ్ ఏర్పాటు కాక మునుపు ఎక్సైజ్‌శాఖ స్వరూపం ఎలా ఉండేదో అదే తరహా వ్యవస్థను మళ్లీ పునరుద్దరించ నున్నారు. సెబ్ రద్దుకు మంత్రివర్గం ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను డీజీపీ ద్వారకా తిరుమలరావు ఇవాళ విడుదల చేశారు. సెబ్ ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ శాఖలో ఉన్న 6274 మందిలో 1881 మందిని సెబ్ ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ ఉంచి మిగతా వారందరినీ సెబ్‌కు కేటాయించారు. ఇప్పుడు వారిని మళ్లీ ఎక్సైజ్‌లోకి తీసుకురానున్నారు. వీరంతా ఎక్సైజ్ కమిషనర్ నియంత్రణ , పర్యవేక్షణలో పనిచేస్తారు. ఐజీ ర్యాంకు కలిగిన ఐపీఎస్ అధికారి నేతృత్వంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటుకానుంది.

## 28 నిల్వ కేంద్రాలలో అందుబాటులో ఉన్న ఇసుక 14,19,065 మెట్రిక్ టన్నులు

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, బుదవరం ఉదయానికి 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,19,065 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. 9637 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 863 మంది దరఖాస్తు చేసుకోగా, 723 దరఖాస్తుదారులకు 7830 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామని మీనా వివరించారు. పలు చోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో ఇసుక రవాణాకు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వరద ప్రభావిత ప్రాంతాలలో ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలం ముగిసిన తరువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదన్నారు. పలు రీచ్‌ల నుండి సరఫరా నిలిచిపోయిందని, వర్షాలు తగ్గి, రవానా పరిస్థితులు మెరుగైన తరువాత పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు.

## రాష్ట్ర ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలి : మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పినా ఆయన వైఖరిలో మార్పు రాలేదని ఏపీ రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయన బురద రాజకీయాలను చూస్తుంటే ప్రజలు ఆవేదనకు గురవుతు న్నారన్నారు. ఈ రోజు జగన్ తీరు చూసిన ప్రజలు ఆ 11 సీట్లు మాత్రం ఎందుకు ఇచ్చాము అని బాధపడే పరిస్థితి కనిపించింది. మంత్రి అనగాని. జగన్ అబద్దంతో జన్మించాడు ఫేక్‌తో పెరిగాడు అసత్యాలతో రాజకీయ జీవితం సాగిస్తున్నడు అనేది ప్రతి రోజూ రుజువు చేసుకుంటున్నాడు. దేశంలో సీఎం గా చేసిన ఎవరూ కూడా ఇంత నిస్సుగ్గగా అబద్దాలు చెప్పలేదు. బురద రాజకీయం చేయలేరు. బుడమేరు ఎక్కడ ఉంది. బుడమేరు డైవర్షన్ కెనాల్ ఎక్కడ ఉంది. రెగ్యేలేటర్ ఎక్కడ ఉంది. గండ్లు ఎప్పుడు ఎక్కడ పడ్డాయి. కృష్ణా నదీ ప్రవాహాలు ఎలా వచ్చాయి అనేది కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు. మొన్నంటే తెలీయక ఏదోదే అన్నాడు అనుకోవచ్చు కానీ మళ్లీ అదే రాగం తీశాడు అంటే జగన్ ఒక ఫేక్‌ను పట్టుకుని దాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడిని కూడా సమర్థించుకునే నీచమైన వ్యక్తి ఒక మాజీ సీఎం అని చెప్పుకోవడానికి కూడా బాగోదు. జనం కష్టాల్లో ఉంటే జైలుకు వెళ్లి క్రిమినల్ ను పరామర్శించే జగన్‌కు మమ్మల్ని ప్రశ్నిచే హక్కులేదు. పంటలు మునిగి ప్రజలు కష్టాల్లో ఉంటే పంటలు దగ్గం చేసినే చరిత్ర ఉన్నవారికి వద్దకు వెళ్లడం జగన్ మాత్రమే చెల్లింది. 6 లక్షల మంది వరదలో చిక్కుకోవడానికి జగన్ చేసిన పాపాలే కారణం. ముందు దానికి జగన్ ప్రజలను క్షమాపణ కోరాలి.

## అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** అసలు ఏపీలో ప్రభుత్వం ఉందా అని మాజీ సీఎం జగన్ అని ప్రశ్నించారు. తుఫాను వస్తుందని ముందచే చెప్పినా చంద్రబాబు పట్టించుకోలేదని ఫలితంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. తన ఇంటికి రక్షించుకోవటం కోసం విజయవాడను ముంచారని ఆరోపించారు. చంద్రబాబు బోట్ల రాజకీయం చేస్తున్నారని ఎవరి హయాంలో బోట్టుకు అనుమతి ఇచ్చారని జగన్ ప్రశ్నించారు. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వానికి జగన్ హెచ్చరిక చేశారు. గుంటూరు జైలులో నందిగం సురేష్‌ను జగన్ పరామర్శించారు. తుఫాను పైన హెచ్చరికలు ఉన్నా చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకోని కారణంగానే పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టం జరిగిందన్నారు. ఇన్ని లక్షల మంది ఇబ్బందులకు కారకులయ్యారని ఆరోపించారు. వరద నిర్వహణ పైన ఫోకస్ చేసి ఉంటే ఈ స్థాయిలో నష్టం జరిగేది కాదన్నారు. వరదల్లో తన వైఫల్యం కప్పి పుచ్చుకోవటానికి నాలుగేళ్ల క్రితం టీడీపీ కార్యాలయంపైన జరిగిన దాడి కేసులో సంబంధం లేని మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను అరెస్ట్ చేసారన్నారు. టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నేత పట్టాభి తనను అసభ్యంగా దూషించటంతో తనను అభిమానించే వారు ఆ పార్టీ కార్యాలయంపైకి వెళ్లారన్నారు. ఆ రకంగా తిడితే కడుపు మండదా అని ప్రశ్నించారు. అయినా, తాను వారి పైన 41 ఏ నోటీసులు ఇచ్చి కోర్టులో ప్రవేశ పెట్టామని జగన్ గుర్తు చేశారు. ఆ కేసులో నందిగం సురేష్‌కు అసలు సంబంధం ఏంటని ప్రశ్నించారు. రెడ్ బుక్ పెట్టుకోవటం ఘనకార్యం కాదన్నారు. ఇదే తరహా సంప్రదాయం కొనసాగితే ఇదే జైల్లో తరువాతి కాలంలో ఎవరు ఉంటారో గుర్తు పెట్టుకోవాలని జగన్ హెచ్చరించారు. బుడమేరు గేట్లు ఎత్తి విజయవాడను ముంచేసారని విమర్శించారు. ప్రకాశం బ్యారేజీకి వచ్చిన బోట్ల అంశంలో రాజకీయం చేస్తున్నారని ఆ బోట్లు టీడీపీ నేతలకు చెందినవేనని జగన్ స్పష్టం చేశారు. వాస్తవాలు వక్రీకరించి ఎవరూ వరదల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా ఉండేందుకే ఈ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏ రకంగా వేధించినా తాము ప్రజల వైపే నిలబడతామని జగన్ తేల్చి చెప్పారు. చంద్రబాబు ఎన్నికనల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని మండిపడ్డారు. అక్రమ అరెస్టుల సంప్రదాయం కొనసాగితే సునామీగా మరి మీ పార్టీకే నష్టం చేస్తుందని జగన్ హెచ్చరించారు.

## వాటర్ సప్లై కార్మికులకు ఏడు నెలలుగా ఆగిపోయిన జీతం విడుదల

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు బోర్డు ద్వారా గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందించే పథకం సాగుతోంది. ఇందులో పని చేసే 536 మంది కార్మికులకు 7 నెలలుగా జీతాలు అందటం లేదు. 536 మంది కార్మికులకు సమస్య రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ దృష్టికి రాగానే పరిష్కారం లభించింది. రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఇందులో పని చేస్తున్న 536 మంది కార్మికుల ఏడు నెలల జీతాలు బకాయిలు చెల్లింపుపై శ్రీ పవన్ కల్యాణ్ ఆర్థిక శాఖ అధికారులతో మాట్లాడారు. బకాయిలకి సంబంధించి రూ.30 కోట్లు బడ్జెట్ రిలీజ్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి బి.ఆర్. ఓ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో విడుదల చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి 1341 గ్రామాల్లో, సుమారు 20 లక్షల జనాభాకు ఈ స్కీం ద్వారా తాగు నీరు అందుతోంది. ఈ స్కీం నిర్వహణకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేసే 536 మంది కార్మికులకు ఈ సంవత్సరం ఫిబ్రవరి నెల నుంచి వేతనాలు నిలిచిపోయాయి. రూ.30 కోట్ల మేర పెండింగ్ వేతనాలు ఆగిపోయాయి. కార్మికులు విధులకు దూరంగా ఉన్నారు. శ్రీ పవన్ కల్యాణ దృష్టికి రాగానే గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారులను ఆరా తీశారు. ఆర్థికశాఖ అధికారులతో మాట్లాడారు. రూ.30 కోట్లను వేతనాల కోసం విడుదల చేసేందుకు ఆర్థికశాఖ ఆమెదం తెలిపింది. కార్మికుల వేతన బకాయిల సమస్యపై సత్వరమే స్పందించిన ఆర్థిక పంచాయతీరాజ్, ఆర్,డబ్ల్యూ.ఎస్. అధికారులకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విభాగాలు సానుకూల దృక్పథంతో పని చేసేలా దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు.

## శేషవాహనంపై లంబోదరుడి దరహాసం



చిన్నశేషవాహనంపై ఊరేగుతున్న గణనాధుడు

**కాణిపాకం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సర్వాలాంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలిసి ఉదయం చిన్న శేషవాహనం, రాత్రి బంగారు పెద్ద శేష వాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, కొత్తపల్లె, అడప గుండ్లపల్లె, 44 బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మవ ఒశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉదయం ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా స్వామివారికి శత కలశ క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి అలంకార మండపంలో మరో మారు అర్చక స్వాముల ప్రత్యేకపూజలందుకున్న అనంతరం సిద్ధి బుద్ధి సమేతుడైన గణనాధుడు మిరమిట్లు గొలిపే రీతిలో అలంకరించిన బంగారు పెద్దశేషవాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందుచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వైవిధ్యభరితమైన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలంరించాయి. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, డిప్యూటీ ఈఓ కె.వాణి, ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్మన్ ఈశ్వర్‌బాబు, జడ్పీటీసీ సుచిత్ర, మాజీ జడ్పీటీసీ లత ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, స్థానిక మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు రవి, విఘ్నేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



## జగన్మోహనరెడ్డి రాజకీయ వికృత క్రీడలు బట్టబయలు

### - ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** ప్రజలకు ఏమి జరిగినా తన స్వీయ ప్రయోజనాల కోసం ఎంతటి ఘాతుకానికైనా పాల్పడే నైజం కలిగిన వైఎస్ జగన్మోహనరెడ్డి వైఖరి ప్రకాశం బ్యారేజీని నాశనం చేసే కుట్ర ద్వారా బహిర్గతమైందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో టిడిపి నాయకులతో కలిసి ఆయన ప్రసంగించారు. ప్రకాశం బ్యారేజీ వరదలో అనేక లక్షల మంది బాధితులుగా మారరని, ఇండ్లు నీట మునిగి అల్లాడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వయోభారం లెక్కచేయ కుండా ప్రభుత్వ సహాయక చర్యలు చేపడుతుంటే విపక్ష నాయుడు జగన్మోహనరెడ్డి ఏమాత్రం ఇంగితం లేకుండా కుట్రలు పన్నుతూ, వరద సహాయక పనుల్లో ప్రభుత్వం విఫలం అయ్యిందంటూ తన ఫ్యాక్షన్ ధోరణితో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు కష్టాల్లో ఉండగా, ప్రభుత్వ యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమైవుండగా ఇనుప బోట్లతో ప్రకాశం బ్యారేజీని నాశనం చేయాలనే దుర్మార్గ ప్రవృత్తి, కుట్ర కన్పిస్తుందన్నారు. వైఎస్ఆర్‌సిపి ఎంఎల్‌సి తలశిల రఘురామ్ అనుచరులు, బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్ అనుచరులు కూడా కుట్రకోణంలో భాగస్వాములుగా నిజాలు వెల్లడవుతున్నా యన్నారు. గుంటూరు జిల ఆల ఉద్దండరాయిని పాలెం వద్ద ఈ రోజు ఇసుక అక్రమ రవాణాకు ఉపయోగించి వరద వచ్చిన తర్వాత గొల్లపూడి రేవు వద్ద ప్లాస్టిక్ తాడుతో కట్టిన బోట్లను గమనిస్తే విషయం ఎవరికైనా అర్థమవుతుం దన్నారు. వరద తాకిడికి బోట్లు ప్రకాశం బ్యారేజీని ఢీ కొని దెబ్బతింటే వందలాది గ్రామాలు ముంపుకు గురవుతాయని, ప్రభుత్వ వైఫల్యంగా దీన్నిప్రచారం చేసుకోవచ్చునని దుర్మార్గపు క్రీడకు పాల్పడ్డారంటే ఎంతటి హింసా ప్రవృత్తితో ఉన్నారనేది తెలిసిపోతుందన్నారు. ప్రతి పక్షం లో వున్న జగన్ తన ఫ్యాక్షనిస్టు మనస్త త్వం తోనే పనిచేస్తున్నారనేది స్పష్టమవుతోందన్నారు.

# తిరుమల సమాచారం

## గోవిందమాల దీక్ష భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించాలి

### - ఆలయం ముందు భక్తుల వినతి



**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అనుగ్రహం కోసం తెలుగురాష్ట్రాల్లోనేగాక తిరుపతి,తిరుమలలో భక్తులు గోవిందమాలలు ధరించి దీక్ష చేపడతారని, ఇలాంటి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించాలని దీక్ష భక్తబృందం విజ్ఞప్తి చేసింది, గతంలో 2017వరకు గోవిందమాల ధరించిన దీక్ష భక్తులకు ఇరుముడితో తిరుమలకు వస్తే ప్రత్యేక దర్శనం కల్పించేవారని, ఇప్పుడు అలాంటిదేమీ లేదని అన్నారు. గోవిందమాల దక్ష యుగయుగాల నుండి స్వామివారి అనుగ్రహం పొందడానికి అనేక మార్గాల్లో 49రోజులు దీక్ష చేపడతామన్నారు. దీక్షనియమాలు పాటిస్తూ ఆలయంకు వచ్చినపుడు టిటిడిఅధికారులు ప్రత్యేక దర్శనం కల్పించేలా చూడాలని దీక్షభక్తబృందం గ్యారగోపాల్ గురుస్వామి ఇతర భక్తులు బుధవారం ఉదయం తిరుమలలో కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి విజ్ఞప్తి చేస్తామన్నారు.

## అంతామంచి జరగాలని వేడుకున్నా

### - శ్రీవారి సేవలో కర్నాటక గవర్నర్ థవర్‌చంద్‌గెహ్లాట్



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలతోబాటు కర్నాటక ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని, అంతామంచి జరగాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రార్ధించినట్లు కర్నాటక గవర్నర్ థవర్‌చంద్‌గెహ్లాట్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో శ్రీవారి సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒ భాస్కర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో వరుణ్‌సంజయ్‌మాలి



**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని బుధవారం బ్రిటీష్ హై కమిషనర్ డిప్యూటీ హెడ్ వరుణ్‌సంజయ్‌మాలి కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం టిటిడి అదికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి :కేంద్రమంత్రి సురేష్‌గోపి



**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లందుకున్నామని, దేశ ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి సురేష్‌గోపి తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో మంత్రి సురేష్‌గోపి కుటుంబంతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ముఖ్యమంత్రి ఐ కేర్ 'అపోలో సేవలకు ఇక సెలవు'

### నిరుపేదలకు నేత్ర పరీక్షలలో అపారమైన సేవలు

### విధానపరమైన నిర్ణయాలలో జాప్యంతో నిష్క్రమణ



**చంద్రగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి (సామాజిక ఆరోగ్య కేంద్రం) లో ముఖ్యమంత్రి ఐ కేర్ విభాగంలో ఇప్పటి వరకు సేవలందించిన అపోలో హాస్పిటల్స్ కంటి పరీక్షల సేవలకు ఇక సెలవని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2018 జనవరి నుండి విజన్ 2020లో భాగంగా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల కోసం ముఖ్యమంత్రి ఐ కేర్ పేరిట అపోలో హాస్పిటల్స్‌కు అవకాశ ం కల్పించడంతో అపారమైన సేవలందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 115 సెంటర్లలో ముఖ్యమంత్రి ఐ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేసి అపోలో ద్వారా ఫండస్ మిషన్, ఆటో రెక్టార్, లెన్స్‌మీటర్, ట్రైల్ సెట్, విజన్ డ్రమ్, కంప్యూటర్‌లను ఏర్పాటు చేసి ఇద్దరు ఆప్తాల్‌మిక్ ఆఫీసర్స్‌ను నియమించి పేదలకు సేవలందించింది. ఈ క్రమంలో ప్రభుత్వం ఒక కంటి డాక్టర్‌ను, మరో పిఎంఒఏను నియమించి రోగులకు సేవలందిస్తున్నారు. ముఖ్యమంత్రి ఐ కేర్ విజయవంతం కావడంతో 2019లో అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం అపోలో సేవలను కొనసాగించింది. ముఖ్యమంత్రి ఐ కేర్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిరుపేదలు కంటి పరీక్షలు ఉచితంగా చేసుకోవడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందుకున్నారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికలలో మరో మారు చంద్రబాబు నేతృత్వంలో ఎన్‌డిఏ అధికారాన్ని చేపట్టడంతో ముఖ్యమంత్రి ఐ కేర్ కొనసాగుతుందని భావించిన నిరుపేదలను నివ్వెర పరుస్తూ సెప్టెంబర్ 4 నుండి కంటి అద్దాలు ఆర్డర్ పెట్టకూడదని రాష్ట్ర స్థాయి అధికారులు ఆదేశించారు. గడచిన మూడు మాసాలలో రాష్ట్రంలోని పరిస్థితుల నేపథ్యంలో (కొత్త ప్రభుత్వం)అపోలో హాస్పిటల్స్ సేవలు ముగుస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి గడువును పొడిగించడమా, ప్రత్యాయమ్నాయం చూపించి ముఖ్యమంత్రి ఐ కేర్‌ను కొనసాగించాల్సిన రాష్ట్ర స్థాయి యంత్రాంగం విధానపరమైన నిర్ణయం తీసుకోవడంలో వైఫల్యం చెందినట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం అపోలో సేవలు వారంలో పూర్తి స్థాయిలో నిలిపివేసినట్లు తెలుస్తోంది.

## 20 నుంచి శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్సలు

### ఆకస్మికంగా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఈ నెల 20నుంచి 'కంటి శస్త్ర చికిత్సలను' ప్రారంభించుటకు ఆదేశించినట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ వివరించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన ఆకస్మికంగా ఆసుపత్రిని తనిఖీ చేసారు. రోగుల వద్దకు వెళ్ళి వైద్య సదుపాయాలు, డాక్టర్లు, నర్సుల తీరును అడిగి తెలుసుకున్నారు.

అయితే రోగులు కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇటీవల ఆసుపత్రిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సతీమణి ఆకస్మికంగా తనికీ చేసినపుడు కొందరు రోగులు ఒరెండు రోజులుగా సూదీ కూడా వేయటం లేదని ఫిర్యాదు చేసిన విషయం విదితమే. బుధవారం కలెక్టర్ తనిఖీలు ఆసుపత్రి వర్గాలకు ముందే తెలిసిని మీడియాకు తెలియకుండా రహస్యంగా ఉంచారు.

**ఇన్‌పెషెంట్లను విచారించిన కలెక్టర్:** కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ బుధవారం మధ్యాహ్నం ఆసుపత్రిలోని ఇన్‌పెషంట్ల వార్డుల్లో వెళ్ళి వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయి? ఇక్కడ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? డాక్టర్లు నర్సులు బాధ్యతగా చూస్తున్నారా? నిర్లక్ష్యం చేస్తున్నారా? ఆసుపత్రిల అందిస్తున్న ఆహారం నాణ్యత గురించి కలెక్టర్ వాకబు చేసారు. ఇక్కడ సిబ్బంది మిమ్ముల్ని ఇబ్బంది పెడుతుంటే చెప్పండి ఇప్పుడే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రోగులతో ఇంటరాక్టు అయ్యారు.

**వివిధ పరిశీలనలు:** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలోని పలు వార్డులను కలెక్టర్ వ్యక్తిగతంగా పరిశీలించారు. ఈ నేపధ్యంలో ఎక్స్‌రే గది, లేబొరేటరీలు, రక్త పరీక్ష గది, క్షయ వార్డులో మందులు అందిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ఎక్స్‌రే గదిలో అత్యాధునిక పరికరాలు ఉండటం అక్కడ టెక్నిషియన్లతో పని చేసే తీరు ఇక్కడ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ కరెంటు సరఫరా అగమ్యగోచరంగా ఉంటుందని ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు ఆఫ్ అవుతుందో తెలియని స్థితి చోటు చేసుకుందని కొందరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు.

**సిబ్బందితో సమావేశం:** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మీ సిఎస్ఆర్ఓ డాక్టర్ మధులు ఆసుపత్రిలో ఎదుర్కొంటున్న పలు సమస్యలు,నిధుల సమస్యను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జనరేటర్ పాడైందని రిపేరు చేయించాల్సి ఉందని దీర్ఘకాలంగా ఈ సమస్య ఉన్నట్లు వివరించారు.

కలెక్టర్ వెంటనే ఎంఎస్ఐడిసి అధికారితో ఫోన్‌లో చర్చించారు. వారం లోపల జనరేటర్ సిద్దం కావాలని సూచించారు. ఆసుపత్రిలో కంటిఆపరేషన్లు చేయటానికి సీనియర్ డాక్టర్ అందుబాటులో ఉన్నారని వివరించగా ఈ నెల 20 నుంచి ఆసుపత్రిలో 'కంటి శస్త్రచికిత్సలు' ప్రారంభించాలని ఆదేశించారు. ఇక డెంటల్ ఇంప్లామెంట్ చేసే సామర్థ్యం ఉన్న డాక్టర్లు ఉన్నారని కానీ కొన్ని పరికరాలు కావాల్సి ఉందని వివరించారు.

వెంటనే తగు చర్యలు తీసుకొని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. ఆసుపత్రి స్థాయి పెరిగిందని కానీ ఇక్కడ దీర్ఘకాలంగా జనరల్ మెడిసిన్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. కలెక్టర్ ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ సమీక్షలో సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మీ, డాక్టర్ మధు గైనాకాలజిస్టు డాక్టరు సుబ్బులక్ష్మి,డాక్టర్ స్రవంతి, ఆప్తామాలజిస్టు డాక్టర్ మణి,డెంటిస్టు డాక్టర్ ప్రతిభా చౌదరి,ముబీన్ తాజ్,డాక్టర్ సతీష్,డాక్టర్ మురళి,చక్రపాణి,పిజి డాక్టర్లు, నర్సింగ్ సూపరిటెండెంట్ విజయలక్ష్మి అమ్మాళ్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుజల్లులే తప్ప భారీ వర్షాలు లేని రాయలసీమ ప్రాంతం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తెలుగురాష్ట్రాల్లో తుఫాన్ ప్రభావంతో వరదలు దంచికొడుతున్నా రాయలసీమ ప్రాంతంలోని తిరుపతి, త్తూరు జిల్లాలపై వరుణుడు కరుణించడంలేదు. గత నెలరోజుల్లో కనీసం మోస్తరు వర్షపాతం కూడా నమోదు కాలేదు. అడపాదడపా చిరుజిల్లులు, నామమాత్రపు వానచినుకులు పడుతున్నా చెరువులు, కుంటలు, నదులకు చివరకు హిందూపుణ్యక్షేత్రం తిరుమలలోని ప్రధాన జలాశయాల్లో నీరు అడుగంటిపోయింది. ఈ ప్రభావం రానున్న నెలరోజుల్లో మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం లేకపోలేదు. ఈ రెండు జిల్లాల ప్రజలు వరుణుడి కరుణకోసం వేచిచూస్తున్నారు. బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడినా రాయలసీమకు పూర్తిగా వర్షాలు లేకపోవడంతో ఇప్పుడు రైతాంగంతోబాటు ప్రజలు కూడా తాగునీటికష్టాలు తప్పవా?అనేలా మారింది. అడపాదడపా వానలు కురుస్తున్నా ఆశించిన స్థాయిలో జలాశయాల్లోకి నీరు చేరలేదు. తిరుమలకొండపై 43లక్షల గ్యాలన్ల నీరు వినియోగం అవసరం. ఇందులో 18లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాప వినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాల డ్యామ్‌ల నుండి లభ్యమవుతోంది. తిరుమల లోని ఐదు ప్రధాన జలాశ యాల్లో 14,304 లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం కాగా 5,600 లక్షల గ్యాలన్లనీరు మాత్రమే ఉంది.

వార్త

ఒక్కొక్కప్పుడు మన సందేహాలే మనలను మోసం చేస్తాయి. సందేహం కలిగినప్పుడు భయం వల్ల మన ప్రయత్నాన్ని విరమిస్తాం. మనం సాధించగలిగే దాన్ని సైతం పోగొట్టుకుంటాం.

-ఫిలిప్స్

# ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలనేది?

శక్తికి మించిన సహకారం కానీ, సహాయంకానీ చేయడం సమంజసం కాదంటారు. మోయ లేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందనే విషయం అందరికి తెలిసిందే. ఏదోఒకటి రెండు సందర్భాల్లో అయితే అర్థంచేసుకోవచ్చు. సమర్థిం చవచ్చు. కానీ అదేపనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకో కుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఖర్చుపెడితే అది వ్యక్తికి కానీ సంస్థకు కానీ ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులు ఎత్తక తప్పదు. ఇదేమీ కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎన్నో సంస్థలు ఒకనాడు ఎంతో దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనా వస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. అంతెందుకు మొన్న పొరుగునున్న శ్రీలంక పాలకులు తీసుకున్న అనా లోచిత నిర్ణయాలతో ఆదేశ పరిస్థితి ఏమైందో ఆ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో అందరం చూశాం. ఇప్పటికీ ఆ దేశం ఆర్థికసంక్షోభం నుంచి పూర్తిగా కోలుకో లేకపోతున్నది. దేశంలోనూ, ప్రధానంగా తెలుగు రాష్ట్రా ల్లో చేపడుతున్న కార్యక్రమాలు వెచ్చిస్తున్న నిధులు వస్తు న్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని లెక్కిస్తే ఆర్థిక నిపుణులే ఆందోళన చెందుతున్నారు. రాబడి కన్నా ఖర్చు పెరిగిపోతున్నది. ఆదాయ,వ్యయాలు మధ్య అంతరాయం విపరీతంగా పెరుగుతున్నది. దాన్ని పూడ్చేందుకు మితి మీరిన అప్పులు చేస్తున్నారు. ఎన్నికల్లో ఓట్లకోసం, సీట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలను పూర్తిచేసేందుకు నిధులకోసం వెతుక్కులాడుకోవలసి వస్తున్నది. అందుకోసం కూడా ఏదో ఒక మార్గంలో అప్పులు చేయక తప్పడం లేదు. అప్పు పుట్టని పరిస్థితి వస్తే ఏంచేస్తారు? మనది సంక్షేమ ప్రభుత్వం కనుక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్య వాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. కానీ ఏమేరకు సహాయసహకారాలు అందించగలుగుతారు, వస్తున్న ఆదా యాన్ని దృష్టిలో ఉంచుకొని హామీలు ఇవ్వాలి. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. కానీ ప్రస్తుతం అలాంటి ప్రయత్నాలు కానీ ఆలోచనలు కానీ చేస్తున్నట్లు కన్పించడం లేదు. ప్రస్తుతం తెలంగాణ నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల ను అమలు చేసేందుకు రకరకాల విన్యాసాలు చేస్తున్నది. ఖజానాపరిస్థితి చూస్తేఇచ్చిన హామీలన్నీ ఎలా సంపూర్ణం గా అమలు చేస్తారో అర్థంకానీ పరిస్థితి. గత ప్రభుత్వం తమకు ఖాళీ ఖజానాను అప్పగించడమే కాక లక్షలాది కోట్ల రూపాయలు అప్పు మిగిల్చిందని పాలక పెద్దలు శ్వేతపత్రమే విడుదలచేశారు. ఉచితంకింద ప్రజల సంక్షే మం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసే వ్యయాన్ని తప్పనిసరి పెట్టుబడులుగా గుర్తించాలని పదహారవ ఆర్థిక సంఘాన్ని తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థించింది. రైతు భరోసా, రుణమాఫీ, ఆహార రాయితీలు వంటివి నిరుపేదలకు ఆర్థిక స్థిరత్వాన్ని సామాజిక భద్రతను కల్పిస్తాయని నిన్న మంగళవారం ఆర్థిక సంఘానికి ఇచ్చిన ప్రతిపాదనలో వివరించింది. తెలంగాణకు బలమైన పునాదులు పటిష్ట మైన ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని ముఖ్యమంత్రి ఆర్థికసంఘం ముందు స్పష్టంచేశారు. ప్రధానంగా రుణభారం రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్‌గా పరిణమించిందని ప్రజాభవన్‌లో జరిగిన పద హారవ ఆర్థికసంఘం సమావేశంలో ఆయన వెల్లడించారు. గత పదేళ్లలో గత ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకువ చ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్స రంలో 91వేల428 కోట్లు ఉన్న అప్పు 2023-2024 నాటికి నాలుగు లక్షల ఒక వెయ్యి ఎనిమిదివందల నలభై నాలుగు కోట్లకు పెరిగింది. బడ్జెట్ వెలుపల తీసుకున్న అప్పులన్నీ కలిపి ఏడు లక్షల ఇరవైఏడువేల తొమ్మిది వందల నలభైతొమ్మిది కోట్లకు చేరుకున్నది. వడ్డీలు చెల్లిం చడానికే వేలాది కోట్లరూపాయలు వెచ్చించాల్సి వస్తున్నది. ఈ పరిస్థితుల్లో ఎన్నికల్లో ప్రకటించిన హామీలను పూర్తి చేయడానికి మరెన్నో వేల కోట్ల రూపాయలు అవసరం అవుతుంది. ఇందుకోసం కసరత్తుచేస్తున్నారు. అవి తీర్చేం దుకు కొత్త అప్పులు చేయడం లేక ప్రకటించిన పథకాల లో ఏదోరకంగా కోత విధించి, కుదించి హామీలు అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు కూడా కన్పిస్తున్నది. తాజాగా ఇటీవల కురిసిన,కురుస్తున్న కుంభవృష్టి వర్షాలు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేశాయి. వారిని ఆదు కునేందుకు నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. అటు ప్రాజె క్టులు, ఇటు పేదల ఇళ్ల నిర్మాణంతోపాటు సంక్షేమ పథ కాలు అమలు చేయాలంటే వేలాది కోట్లరూపాయలు అవ సరం ఉంటుంది. ఆ స్థాయిలో నిధులు సమకూర్చుకోవ డం ఇప్పటి పరిస్థితుల్లో సాధ్యమయ్యేపనికాదు. అప్పులు తేవడం, పన్నులు వేయడం తప్ప మరో మార్గం లేదు. ఇప్పటికే అప్పులు పరాకాష్ఠకు చేరుకున్నట్లు చెప్పొచ్చు. ఆదాయం పెంచేందుకు మిగిలింది ఇక పన్నులే. కానీ పెంచిన పన్నులు ఇప్పటికే ప్రజా జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. ధరలు విపరీతంగా పెరిగాయి. ఏరకంగా చూసినా తెలుగురాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరం గానేఉంది. కేంద్రప్రభుత్వం చేయూతనివ్వాల్సిన అవసరం ఉంది. మరొకపక్క తెలుగు రాష్ట్రాల పాలకులు కూడా ఆర్థికవిధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ప్రధానమైన ప్రభుత్వశాఖల్లో సమ ర్థులు,నిజాయితీపరులైన అధికారులను నియమించి కట్టు దిట్టం చేస్తే రెవెన్యూ రాబడి మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికనిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీంతో పాటు పొదుపుగురించి అన్నిస్థాయిల్లో ఆలోచించాలి.అప్పు లు చేయడం కంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

ఉత్సాహంతో నిండిన మనస్సు మాత్రమే పట్టుదలను కలిగియుం టుంది. వెయ్యి కష్టాలను సైతం నిబ్బరంగా ఎదుర్కొనే మనస్సు మాత్రమే బలమైన మనస్సు.



స్వామి వివేకానంద

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.



ఐ. జాన్సన్

# ఆపత్కాలంలో పార్టీల సమష్టి బాధ్యత ఏది?

దేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి,విపత్తు నిధులను ఇవ్వండి. ప్రజలుయాచ కులు కాదు?వారిహక్కులను బాధ్యతతో తీర్చుతారో, బదనామవుతారో ఆలోచించు కోండి. తాత్కాలిక సాయం కాకుండా బాధితులు నిలదొక్కుకొనేలా అందించాలి. జలవనరులు, చెరువులు, కుంటలు, నాలాలు, మురుగునీటి పారుదల వ్యవస్థల దురాక్రమణదారుల నిర్మాణాలను కూల్చివేస్తూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఏర్పరిచిన ప్రత్యేక హైడ్రాను రెండు రాష్ట్రాలతోపాటు జిల్లాకేంద్రాలకు విస్తరించి, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఇన్నాళ్ల 'తిలాపాపం తలా పిడి కెడు'నుంచి విముక్తి కోసమైనా పార్టీలు, నాయకులు మద్దతు ఇచ్చి ఇలాంటి విపత్తులు పునరావృతం కాకుండా చూడడమే తక్షణ కర్తవ్యం.

మేకిరి దామోదర్

తెలుగు రాష్ట్రాలలో నింగి నేల ఏకం చేసేలా కురిసిన కుండపోత వర్షాల వలన ప్రజలను బయట అడుగు పెట్టనివ్వలేదు. తినడానికి తిండి లేదు. తాగడానికి మంచి నీళ్లు లేవు. ఒక్కసారిగా మహోగ్రరూపం దాల్చినా జలప్రళ య బీభత్సంతో రెండు రాష్ట్రాల్లోని వరద ప్రాంతాలబాధిత జనం కట్టుబట్టలతో బిక్కుబిక్కుమంటూ ప్రాణభయంతో రక్షణ శిబిరాలకు తరిలారు. ఆ ప్రజల కష్టాలు,పాట్లు మాట లకందనంత హృదయ విదారకంగా ఉన్నాయి. ఈ విలయ తాండవం మూలంగా రెక్కాడితే డొక్కాడని పేదలు, చిన్న, సన్నకారు మధ్యతరగతి వారు, ప్రధానంగా అన్నదాతలు పంట నష్టం, ప్రాణనష్టం, ఆస్తుల విధ్వంసంతో బోరున విలపిస్తున్నారు. ఇలా మరెందరినో దారుణంగా కోల్కోలేని దెబ్బతీసింది. బాధితులను ఆదుకోవడంలో రెండు రాష్ట్రాల సర్కారీ యంత్రాంగం నిద్రాహారాలు మాని చెమటోడ్చి పని చేశారు. ఈ వరదలతో రోడ్లు, వంతెనలు, చెరువులు, ఆరు గాలం శ్రమించిన పంటలు, ఆస్తి నష్టంతో జనజీవనం ఛిద్ర మైపోయింది. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థల సంబం ధాలు తెగిపోయాయి. వీరు ఈ పరిస్థితుల నుండి కుదుట పడడానికి కొన్నిరోజులు పడుతుంది.అంతవరకు బాధితులకు బాసటగా నిలవడం భారతజాతి సమిష్టి బాధ్యత. ఇలా సమిష్టిగా మానవత్వం చాటాల్సిన చోట ఆపత్కాలంలో స్వార్థ శక్తులు 'శవాల మీద పేలాలేరుకునే దౌర్భాగ్య' చర్య లకు పాల్పడుతున్నారు. ఒకరిపై ఒకరు అనుచిత విమర్శ లు, వెటకారాలు, అవహేళన కౌగిలిలో మానవత్వం నలిగి పోతుంది. పొలిటికల్ మైలేజ్ ఎన్నికల వేళ చేయాలి. ఈ విషాద కాలంలో బాసటగా నిలవాలి. ప్రభుత్వాలు ప్రతిపక్షా లను కలుపుకొనిపోవాలి. ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సహక రించాలి. పాలకుల లోటుపాట్లను సద్విమర్శచేయాలి. విమ ర్శించడమే లక్ష్యంగా పెట్టుకోరాదు. పట్టణాలు, నగరాల్లోని చెరువులు, కుంటలు, నాలాలు, వరద నీరు నిలువ ఉండే జల వనరులను దురాక్రమణ చేసి అక్రమ నిర్మాణాలను చేపట్టినవారు, వారికి సహకరించిన గత పాలకుల మూలం గానే ఈ విపత్కర పరిస్థితి దాపురించింది. దీంతో వరద నీరు వెళ్లే దారిలేక నగరాలు, పట్టణాలు, జన ఆవాసాల్లోకి చేరి విధ్వంసం సృష్టించింది. పాలకులు బాధితులను ఆదుకుంటున్నారు. ప్రతిపక్షాలు విమర్శల బురద చల్లేందుకే అన్నట్లుగా రాజకీయాలు మారాయి. వరద బాధితులకు సాయం అందించేందుకు కేంద్రం, పాలక, ప్రతిపక్షాలు, రాజకీయ పార్టీలన్నీ సమిష్టి బాధ్యతతో మానవత్వంతో చాటాలి. ఓట్ల నాడు గల్లీ గల్లీ తిరిగి ఓట్ల కోసం భిక్షాటన చేసిన పార్టీలు, నాయకులు ప్రజల కష్టకాలంలో ఉన్న వేళ ఏ ఒక్క పార్టీగాని, నాయకులు కాని వరద బాధితుల వైపు కన్నెత్తి చూడని తీరు అమానుషం. ఈ ఆపత్కాలంలో



స్పందించి ఒక్కరోజు వేతనాన్ని మానవత్వంతో ప్రభుత్వ యంత్రాంగం, సినిమా ప్రముఖులు కొందరు నాయకులు, తమ శక్తిమేరకు సాయంగా ప్రకటించారు. కానీ ఇక్కడ ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే?రాజకీయ పార్టీలను, నాయకులను, దురాక్రమణ దారులను ఈ విపత్తు కదిలించ లేదు. రాజకీయపార్టీలు, నాయకులు సేవపేరుతో అధికారం లోకి వచ్చిన వారు, వారి వేతనాలు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ, అవినీతి బంధుప్రీతిలో ఉన్న చిత్తశుద్ధి, ఆకాశాహర్మ్యా ల్లో విలాసవంతంగా జీవిస్తున్న వారి సామాజిక బాధ్యత, స్పృహ కానరావడం లేదు. ఆ సంపద ఎవరిది?ఈ ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ధనం కాదా! ఎవరూ సాయం చేయరా? స్వాతంత్ర్యానంతర పాలనలో అవినీతి పెరిగి పోయి, ఆర్థిక అసమానతల అగాధం పూడ్చలేని స్థాయికి వెళ్లుతుంది. పాలనా వ్యవస్థ కుళ్లిపోతుంది. అలాంటి పరిణామాల మూలంగానే ఈ మధ్య శ్రీలంకలో, మొన్న బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు పరిస్థితులు చూశాం. పాలకు ల్లారా మారండి జాతి సంపదను సమంగా పంచండి. ప్రజా స్వామ్య వ్యవస్థలో పార్టీలు పెట్టుకొని సేవ పేరుతో,వంతుల వారిగా ఇన్నాళ్లు అధికారం చెలాయించింది ఎవరిని ఉద్ధరిం చడానికి, మీ ఆస్తులు పెంచుకోవడానికి తప్ప! పార్టీలు, నాయకులు ఎన్నికల ముందు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో చేసిన కోట్ల రూపాయల చందాల దందా మరిచారో, ఇందు లో అన్ని పార్టీలున్నాయి.రెండు కమ్యూనిస్టు పార్టీలు తప్ప. ఏ ఒక్కపార్టీ కానీ, ప్రధాన నాయకులుగాని అన్నమో రామ చంద్రా అని తల్లడిస్తున్న బాధిత ప్రజల కోసం సాయం చేయరా? ఈ ఆపద కన్నా పెద్ద విపత్తుఏముంది. పార్టీలు, నాయకులు ప్రజలకు సేవ చేయడం కోసం ఏర్పడింది వాస్త వం. ఓట్ల నాడు ఇల్లు ఇల్లు తిరిగి కడుపులో తలపెట్టి, పొర్లు దండాలు పెట్టి, ఓట్లు వేయించుకున్న విషయం మరి చారా? నేడు ప్రజలు కష్టాల్లో ఉంటే తక్షణమే స్పందించి ఆదుకోవాల్సిన వేళ మీన మేషాలు లెక్కిస్తూ, నివేదికలు రావాలంటూ పరామర్శలు, ప్రవచనాలు వల్లిస్తూ కాలయా పన చేస్తున్నారు. ఇందులో అన్నిపార్టీలు బాధ్యులే. బాధి తుల పక్షాన నిలబడవలసిన చిత్తశుద్ధి ఏ ఒక్కరికి లేదు. స్వార్థంతో ఓటు బ్యాంకు, బురద రాజకీయాలు మానండి. మానవత్వం చాటండి. దేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి,విపత్తు నిధులను ఇవ్వండి. ప్రజలుయాచ కులు కాదు?వారిహక్కులను బాధ్యతతో తీర్చుతారో, బదనా మవుతారో ఆలోచించుకోండి. తాత్కాలిక సాయం కాకుండా బాధితులు నిలదొక్కుకొనేలా అందించాలి. జలవనరులు, చెరువులు, కుంటలు, నాలాలు, మురుగునీటి పారుదల వ్యవస్థల దురాక్రమణదారుల నిర్మాణాలను కూల్చి వేస్తూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఏర్పరిచిన ప్రత్యేక హైడ్రాను రెండు రాష్ట్రాలతోపాటు జిల్లాకేంద్రాలకు విస్తరించి, నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. ఇన్నాళ్ల 'తిలాపాపం తలా పిడి కెడు'నుంచి విముక్తి కోసమైనా పార్టీలు, నాయకులు మద్దతు ఇచ్చి ఇలాంటి విపత్తులు పునరావృతం కాకుండా చూడడమే తక్షణ కర్తవ్యం. అలా కాని పక్షంలో ఆపత్కాలంలో తల్ల డిల్లుతున్న ప్రజల ఓపిక శృతిమించితే తట్టుకోలేరు. ●

# ఎస్‌జిటిలపై వివక్ష ఇంకెంత కాలం!

అంకం నరేష్

తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యావ్యవస్థలో అధిక సంఖ్యలో ఉన్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులపైన అంతులేని వివక్ష కొనసాగుతున్నది. పాఠశాల విద్యావ్యవస్థ కు పునాది అయిన ప్రాథమిక పాఠశాలలను సంరక్షిస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు అటు పదోన్నతుల్లో ఇటు వేతన స్థిరీకరణలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఉపాధ్యాయ సంఘాలకు సభ్యత్వాలు ఇవ్వడంలో వివిధ ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలకు ముందు వరుసలో ఉండే వీరికి అటు ప్రభుత్వం, ఇటు సంఘాలు పట్టించుకోకపోవడం వల్ల వారి సమస్యలు తీరక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రాథమిక పాఠశాలలో ప్రతి 30మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి అనే అశాస్త్రీయమైన నిబంధన వల్ల ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయి. రాష్ట్రంలోని సింహభాగం ప్రాథ మిక పాఠశాలలో సగటున ఇద్దరు ఉపాధ్యాయులుమాత్రమే ఉన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గిందని ఉన్న రెండు పోస్టు ల్లో ఒకటి తీసేస్తారు లేదా డిప్యూటేషన్ పంపిస్తారు.గ్రామం లోని తల్లిదండ్రులు ఒక్కరితో బడి ఎలా నడుస్తుందని వారి పిల్లలను ప్రైవేట్ బడులకు పంపిస్తున్నారు. చివరకు పిల్లల సంఖ్య జీరో అయి ఆ బడి మూసివేసే పరిస్థితి వస్తున్నది. రాష్ట్రంలో గత మూడేళ్లలో దాదాపుగా 1500 ప్రాథమిక పాఠశాలలను జీరో విద్యార్థుల నమోదు కారణం చేత మూసివేశారు. 317 జీవో వలన ఇటీవల జరిగిన బదలీల వల్ల రాష్ట్రంలో 20 శాతం పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠ శాలలుగా మిగిలిపోయాయి. విద్యాహక్కు చట్టం నిబంధన లు సవరించి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ఇచ్చి పని భారం తగ్గించాలి. పాఠశాల విద్యావ్యవస్థలో 65వేలకుపైగా ఉన్న ఎస్జిటిలకు ఇటీవల జరిగిన పదోన్నతులలో తీవ్ర అన్యాయం జరిగినది. ఉద్యోగులకు సంబంధించిన వివిధ క్యాడర్లలో రెండేళ్లకే పదోన్నతివస్తే ఎస్జీటి ఉపాధ్యాయులకు మాత్రం 20-25యేళ్లు గడిచినా పదోన్నతి అందని ద్రాక్షగా మారినది. ఉమ్మడి రాష్ట్రంలో గతంలో అదనపు విద్య అర్హ తలకు అదనపు ఇంక్రిమెంట్లు ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత




దాన్ని రద్దు చేయడం వల్ల ఉద్యోగ కాలంలో నాలుగు ఇంక్రిమెంట్లను ఎస్జీటిలు కోల్పోయినారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్జీటీలకు నెలకు రూ. 125అదనపు అలవెన్స్ ఇస్తున్నారు. ఇంత తక్కువ భత్యం ఇచ్చుట అత్యంత దారుణంగా అవ మానించడమే. అలాగే ఇటీవల జరిగిన పండిత పిఈటి అప్‌గ్రేడేషన్లో అన్ని అర్హతలు ఉన్న ఎస్జీటీలకు పదోన్నతులు దక్కకపోవడం వల్ల ఎస్జీటీలు తీవ్ర నిరాశలో ఉన్నారు. రాష్ట్రంలో సింహభాగం ఉన్న ఎస్జిటి ఉపాధ్యాయులకు ప్రతి వేతన సవరణలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఒకే విద్యా అర్హతలు కలిగిన పాఠశాల విద్యలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు ఎస్‌జిటిలకు వేతన వ్యత్యాసం అంత కంతకు పెరుగుతున్నది. 2010 పిఆర్సిలో ఎస్జిటీలకు రూ.10900 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ.14860గా ఉంది. కానీ 2015 పిఆర్సిలో ఎస్‌జిటిలకు జీతం రూ. 21230 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ. 28940కి పెరిగినది.2020పిఆర్సిలో ఎస్జిటీల జీతం రూ. 31040కి పెరగగా స్కూల్ అసిస్టెంట్ల జీతం రూ.42300 అయినది. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఇవ్వనున్న రెండవ వేతన సవరణలో భాగంగా ఉపాధ్యాయ సంఘాలు ఎస్ఏల జీతం 77వేలకుపైగా ప్రతిపాదించగా ఎస్జిటీల వేతనాన్ని కేవలం 62000 మాత్రమే ప్రతిపాదించాయి. ఇటు సంఘాలుఅటు ప్రభుత్వం వేతన స్థిరీకరణలో ఎస్‌జిటిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు లేకపోవ డం వల్ల ఎస్జీటీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది.కావున మొదటగా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న అందరు ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పిం చాలి. అలాగే ఎస్జిటీ, స్కూల్ అసిస్టెంట్ల వేతన వ్యత్యా సం తగ్గించి పిఆర్సిలో బేసిక్ జీతం పెంచాలి. 12 సంవ త్సరాల సర్వీస్ పూర్తిచేసుకున్న ప్రతి ఎస్‌జిటి ఉపాధ్యాయు డికి స్కూల్ అసిస్టెంట్ హోదా ఇవ్వాలి. అలాగే 24 సంవ త్సరాలు పూర్తి చేసుకున్న ఎస్‌జిటికి జిహెచ్‌ఎం హోదా ఇవ్వాలి. విద్యాహక్కు చట్టం నిబంధనను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటా యించి ఎస్‌జిటిల పని భారాన్ని తగ్గించాలి. అలాగే ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుని నియమిం చాలి. ఎస్జీటీ ఉపాధ్యాయుడికి తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్న ఎఫ్ఎల్ఎన్, సిసిఈ కార్యక్రమాలను రద్దుచేయాలి.పాఠశాల విద్యలో పునాది అయిన ప్రాథమిక విద్యను సంరక్షిస్తే నేటి బాలలు రేపటి భావి భారత పౌరులుగా ఎదుగుతారు. ●

# ఏఐ వచ్చినా మావోలు మారరా?



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

మొన్న ఉపాధ్యాయుల దినోత్స వం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కర్కగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఆరుగు రు మావోయిస్టులు మరణించారు. ఇద్దరు గ్రేహౌండ్స్ కమాండోలు తీ వ్రంగా గాయపడ్డారు. మృతుల్లో డివి జనల్ దళకమాండర్ కీలక గెరిల్లా నాయకుడు లచ్చన్న, అతని భార్య మరికొందరు ఉన్నట్టు పోలీసు ఉన్న తాధికారులు ప్రకటించారు. వీరంతా ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో పెరిగిన అణచివేత నుంచి, అక్కడ పెరిగిన ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకుని తెలంగాణ లో షెల్టర్ ఏర్పాటు చేసుకుని తమ కార్యక్రమాల్ని ఉధృతం చేసేందుకు వస్తున్న క్రమంలో ఈభారీ ఎన్‌కౌంటర్ జరిగి నట్టు తెలుస్తోంది. లచ్చన్నపై ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల రివార్డు ప్రకటించిందని, అతనిపై దాదాపు 50 కేసులున్నాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఎన్ కౌంటర్‌కు రెండు రోజుల ముందు అంటే సెప్టెంబర్ 3న ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ -దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో జరిగిన మరో భారీ ఎన్‌కౌంటర్‌లో ఏకంగా ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, మిలటరీ వ్యవహారాల్లో దిట్ట అయిన మాచెర్ల ఏసోబు అలియాస్ జగన్, ఉరఫ్‌రణదేవ్‌తో సహా మొత్తం తొమ్మిది మంది మావోయిస్టులు మరణించారు. మావోయిస్టు డివిజన్ దళనాయకుడు లచ్చన్న ఎన్‌కౌంటర్ రోజునే జగన్ అంత్యక్రియలు టేకుల గూడెంలో జరిగాయి. వీరిద్దరి మరణం మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ. తెలంగాణలో అంతంత మాత్రంగా ఉన్న ఆ పార్టీ ఈ ఇద్దరి మృతితో మరింత సంకట స్థితిలోకి జారుకుంది. ఛత్తీస్‌గఢ్ లోనూ ఆ పార్టీకి దెబ్బ మీద దెబ్బ బలంగా తగులుతూనే ఉంది. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి దండకారణ్య ప్రాంతంలో 150కిపైగా నిషేధిత మావోయిస్టుపార్టీ సాయు ధ గెరిల్లాలు మరణించారని ఎందరో గాయపడ్డారని, ఎకె 47, ఆటోమేటిక్ ఆయుధాలు పెద్ద సంఖ్యలో కోల్పోయా రని గణాంకాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో వందలాది మంది అరెస్టుకావడం, మరెంతో మంది లొంగిపోవడం జరిగింది. ఇన్‌ఫార్మర్ల పేర కొందరిని వారే చంపేశారు. వామపక్ష తీవ్ర వాదాన్ని త్వరలోనే రూపుమాపుతామని, 2026 మార్చి నాటికి మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని కేంద్ర హోంమంత్రి బలంగా చెబుతున్నారు. తదనుగుణంగానే క్షేత్రస్థాయిలో భద్రతా బలగాల క్యాంపుల సంఖ్య పెరుగుతోంది. ఈ పరిణామాలను బేరీజు వేస్తే, అంచనా కడితే మావోయిస్టుల భవిష్యత్ నిరాశాజనకంగా కనిపిస్తోంది. అయినా సాయుధంగా ఈ వ్యవస్థను, ప్రభు త్వాన్ని కూల్చి సోషలిజం కమ్యూనిజం నెలకొల్పుతామని మావోయిస్టు నాయకులు అబూజ్‌మాడ్‌లో బీరాలు పలకడం విడ్డూరం. ఆపార్టీకి చెందిన కేంద్ర కమిటీ సభ్యులు, ఆయా రాష్ట్రాల కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కన్నుమూ స్తున్నా, వారి ప్రేరణతో అనేక మంది ఆదివాసీలు అమా



యక ప్రజలు తమ ప్రాణాలను బలి పెట్టినా, విద్యార్థులు, యువకులు తమ భవిష్యత్‌ను పణంగాపెట్టినా గత ఐదు దశాబ్దాలకుపైగా రక్తం ఏరులైప్రవహించినా ఫలితంశూన్యం. ఏమాత్రం ప్రయోజనం కనిపించడం లేదు. ఇంత సుదీర్ఘ కాలంగా శ్రమిస్తున్నా, అతి విలువైన ప్రాణాల్ని వనరులను హరిస్తున్నా ఫలితం కనిపించనప్పుడు ఆపార్టీ, వారి 'థింక్ ట్యాంక్' సీరియస్‌గా ఆత్మవిమర్శ చేసుకుంటున్న దాఖలాలు లేవు. మావోయిస్టులు ప్రవచిస్తున్న సిద్ధాంతం మొదటి పారి శ్రామిక విప్లవం పరిఢవిల్లిన కాలానికి చెందినది. ఇప్పుడు మనం నాల్గవ పారిశ్రామిక విప్లవఫలితాలు ఉచ్ఛదశలో కని పిస్తున్న కాలంలో జీవిస్తున్నాం. వర్తమాన రాజకీయ ఆర్థిక, సామాజిక పరిస్థితులపై ఏమాత్రం అవగాహన, ఆలోచన లేకుండానే అడవులను ఎర్రబార్చేందుకు, ఎర్రదండు నిర్మిం చేందుకు తహతహలాడటం ఏరకంగా చూసినా సముచి తంగా లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే ఇరుసుగా సమాజం ముందుకు సాగుతున్న సందర్భంలో మావోల కాలం చెల్లిన భావజాలానికి మాన్యత లేదు. ప్రాసంగికత అసలేలేదు. ప్రపంచమంతా సాంకేతిక జ్ఞానం ఇరుసుపై తిరుగుతోంది. నిద్ర లేచింది మొదలు రాత్రిపడుకునే వరకు ప్రజలు నేడు నాల్గవ పారిశ్రామిక విప్లవ ఫలితాలను అను భవిస్తూ తమ జీవితాలను పండించుకుంటున్నారు.మావోలు సైతం ఆ మిగడను ఆస్వాదిస్తూనే గరిష్టంగా అనుభవిస్తూనే సుత్తి-కొడవలి కాలం నాటిపల్లవి పాడితే అదెలా నప్పుతుం ది? శృతిఎలా కలుస్తుంది? మావోయిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు జగన్ అంత్యక్రియలు జరిగిన లచ్చన్న ఎన్‌కౌంటర్ జరిగిన రోజు హైదరాబాద్‌లో ఏఐ (కృత్రిమ మేధ) గ్లోబల్ సమ్మిట్ పెద్దఎత్తున ప్రారంభమైంది.దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రభుత్వంతో పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.ఈప్రతిష్ఠాత్మక సదస్సు లో తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త వైజ్ఞానిక, సాంకేతిక విప్ల వానికి నాందిపడింది. రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించారు. హైద రాబాద్‌కు సమీపాన 200ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన 'ఫ్యూచర్ సిటీ' కాస్త ఏఐ సిటీగానూ రూపాంతరం చెందబో తోంది.ఇప్పటికే స్కూల్,యూనివర్సిటీకి శంకుస్థాపన జరిగిం ది.కృత్రిమమేధ ఇప్పుడు జనజీవితంలో అవిభాజ్యమైందన్న స్పృహ అందరిలో పెరుగుతోంది. దీన్ని విద్య,వైద్యం, వ్యవ సాయం,రవాణా తదితరరంగాలకు సమన్వయ పరిచిమేలైన సమర్థవంతమైన నాణ్యమైన ఫలితాలు రాబట్టేందుకు కృషి జరుగుతోంది.ఇదంతా నిత్యంప్రచార, ప్రసార మాధ్యమాల్లో ప్రముఖంగా కనిపిస్తోంది,వినిపిస్తోంది. సామాజిక మాధ్య మాల్లో వెల్లువెత్తుతున్న సరికొత్త సాంకేతికపరిజ్ఞాన సమాచా రం,దాన్నిఅల్లుకుని విస్తరిస్తున్న ప్రజాజీవితం ఎంతో చైతన్య వంతంగా,కొత్తతరాల కలల ప్రపంచం మూడుపూలు ఆరు కాయలుగా వర్థిల్లుతున్న దృశ్యమాలికలు అరచేతి లోనిస్మార్ట్ ఫోన్‌లో ఎంతోశక్తిమంతంగా కనిపిస్తుండగా,సృజనశక్తి, కృత్రి మ మేధకు,చాట్‌జిబిటికి, రోబోలకు,డ్రైవర్ లేనికార్లు, బస్సు లకు సృష్టికి,ప్రతిసృష్టి జరుగుతున్నతీరుకు అందరూ నీరాజ నాలు పలుకుతూ ఆలింగనం చేసుకుంటుండగా మావోలు ఇలా రక్తపుహోలి ఆడటంవిచిత్రం.ఉపాధ్యాయుల దినోత్సవ ంరోజున ప్రధాని నరేంద్రమోడీ సింగపూర్‌లో పర్యటించి ఆదేశంతో అనేకఒప్పందాలను కుదుర్చుకున్నారు.అందులో సెమీకండక్టర్ డిజైన్, తయారీకి చెందిన ఒప్పందం ఒకటి ఉండడంగమనార్హం.వర్తమానంలో చిప్‌లేనిదే చలనంలేదు అన్నస్థాయికి ప్రపంచంచేరుకున్న తరుణంలో భారతదేశంలో పెద్దఎత్తున చిప్‌తయారీకి ఇప్పటికే బీజం పడింది. ఎవరికి ఇష్టమున్నాలేకున్నా రాబోయేది ఏఐప్రపంచం.ఇది అనివార్య మని తెలిసినా మావోలుఇలా కాలంచెల్లిన సిద్ధాంతాలతో, సూక్తులతో అల్లకల్లోలం సృష్టిస్తేఎలా? ఈదృక్పథం, దృక్కో ణం మానవాళికెలా ప్రేరణదాయకమవుతుంది? విజ్ఞులు, విచక్షణాజ్ఞానం గలవారు యోచించాల్సిన తరుణమిది. ●

# ప్రజావాక్కు



## ఆపదలో ఆంధ్రప్రదేశ్

భారీ వర్షాలు, వరదలతో ఆంధ్రప్రదేశ్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. బుడమేరు, కృష్ణా వరదలతో బెజవాడలో పౌర జీవనం తీవ్రంగా దెబ్బతినగా, ఆకష్టం తీరకముందే రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు ముంచెత్తాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రను దారుణంగా దెబ్బతీశాయి. ఏజెన్సీ ప్రాం తంలో వందలాది గ్రామాలకురాకపోకలు కూడా ఆగిపో యాయి. బెజవాడలో పలు ప్రాంతాల్లో నిలిచిన వరద నీటికి లక్షలాది మంది నిర్వాసితులు కాగా అపార నష్టం వాటిల్లింది.వారిసహాయక చర్యల్లో ప్రభుత్వం తలమునక లుగా ఉండాల్సివచ్చింది. గండ్లు పూడ్చడానికి సైన్యం సహాయం సైతం తీసుకోవాల్సి వచ్చింది. పంటల నష్టం అపారం.తక్షణ పరిస్థితిని,దీర్ఘకాలిక ప్రభావాన్ని అంచనా వేసి ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## వైద్యుడి భాషాభిమానం

వైద్యులు రోగికి అవసరమైన మందుల చీటీని ఆంగ్లంలో నే రాయడం చూస్తుంటాం. ఇది ఒక ప్రాంతానికో, దేశా నికో పరిమితంకాదు. ప్రపంచమంతా వైద్యులు మందుల చీటీని ఆంగ్లంలోనే రాయడం రివాజు.అయితే బెంగళూరు నగరానికి చెందిన దంత వైద్యనిపుణులు డాక్టర్ సి.ఎస్. హరిప్రసాద్ మాత్రం మందుల చీటీని కన్నడ భాషలోనే రాయడం చేస్తున్నారు. కర్ణాటకలో ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే వైద్యులు మందుల చీటీలోని వివరాలను కన్నడ లోనే రాసేలా ఆదేశాలు ఇచ్చేందుకు ఆరోగ్యశాఖ అధికారు లు సన్నాహాలు చేపట్టారు.రాయచూరులో దీనిని అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## తెలంగాణ బతుకు చిత్రం చెరువు

తెలంగాణ బతుకు చిత్రం చెరువే. ఎందుకంటే ఈ యేడు ప్రవేశపెట్టిన ఆర్థికసామాజిక నివేదికలో మృత్స్యసంపదనే మేలైన ఉప రంగంగా ఉంది. ఆ తరువాతనే పంటలు నిలిచాయి.భౌగోళికంగా అంత సరైనపరిస్థితి లేకున్నా ఈ చెరువును ఆధారంగా చేసుకొని చాలా జీవితాలు ఆధార పడి ఉన్నాయి. హైదరాబాద్‌లో ఉన్న ఐదువేల చెరువు లను హైడ్రా రక్షించే ప్రయత్నం చేసిఅందులో 75 శాతం రక్షిం చినా విజయం సాధించినట్టే.

-భారత అవినాష్, జనగామ

## హైడ్రా తరహా చట్టం అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్న హైడ్రా తరహా చట్టం ఎపిలోనూ తీసుకురావాల్సిన అవసరం ఉంది. కొంత మంది ఆక్రమణల కారణంగా లక్షల మంది బాధితులుగా మారుతున్నారు. బుడమేరు వాగు కబ్జాల వల్ల వరదనీరు లో తట్టుప్రాంతాలకుచేరి లక్షలమంది ప్రజానీకం ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో చెరువులు, నదీ పరివాహక ప్రాం తాలు,కాల్వలు, ఆక్రమణ చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మా ణాలు చేశారు. రాజకీయ ఒత్తిళ్లు, ధనప్రలోభాలకు లోబడి చాలా వరకు నిర్మాణాలు అక్రమంగా వెలిశాయి.ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఏ నిర్మాణాలైతే నిబంధనలకు విరు ద్ధంగా ఏర్పాటు చేశారో వాటిని తక్షణం తొలగించేలా కార్యా చరణ రూపొందించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## లోతైన దర్యాప్తు జరపాలి!

ప్రకాశం బ్యారేజీని ధ్వంసం చేయడానికి వరద ఉధృతిలో పడ వలనువదలడం వెనుక భారీకుట్ర ఉన్నట్లు స్పష్టం అవుతుంది. అసలు ఈ పడవలకు నదిలో తిరగడానికి అనుమతి ఉందా? అంటే అనుమతి ఎందుకు ఇచ్చారు? ఇసుక అక్రమ రవాణాకు ఆ పడవులను ఉపయోగిస్తున్నట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నా యి. మరి ఆ ఇసుక అక్రమ రవాణాదారులు ఎవరు? నదీ గర్భం నుంచి ఇసుక తవ్వకాలపై నిషేధం ఉన్నా అధికారులు ఏమీ చేస్తున్నట్లు? ఈ ఘటనల వెనుక అధికారుల ఉదాసీనత కూడాఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మొత్తం వ్యవహారంపై లోతైన దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అన్ని జలాశయాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## పేదలకుశాపంగా మారిన హైడ్రా

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం హైడ్రాపేరుతో పేదల ఇండ్లు కూల్చ డం అన్యాయం. వారు రూపాయి రూపాయి పోగు చేసుకున్న డబ్బుతో ఇల్లు నిర్మించుకుంటే, మరికొందరు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఎటువంటి నోటీ సులు ఇవ్వకుండా కూల్చడం సరైన నిర్ణయం కాదు. ఇండ్లు కూల్చివారికి పునరావాసం కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యా నికి అద్దం పడుతుంది. బడాబాబులకు నోటీసులు ఇస్తున్నారు. పేదలవి మాత్రంనోటీసులు ఇవ్వకుండా కూల్చుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇండ్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్‌జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సెమికండక్టర్ల గ్లోబల్ హబ్‌గా భారత్

## నోయిడా సెమికాన్ సదస్సులో ప్రధానిమోడీ




గ్రేటర్‌నోయిడా (యుపి), సెప్టెంబరు 11: ప్రపంచ వ్యాప్తంగా భవిష్యత్తులో సెమికండక్టర్ల కొరతను భారత్ తీరుస్తుందని, ఈవిభాగంలో భారత్‌లో పెట్టుబడులుపెట్టే విదేశీ కంపెనీలకు ప్రభుత్వం ఇతోధిక ప్రోత్సాహం ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. యుపిలోని గ్రేటర్ నోయిడాలో బుధవారం ప్రారంభం అయిన ఇండియా ఎక్స్‌పోమార్ట్‌లో జరిగిన సెమికాన్ ఇండియా 2024 కార్యక్రమానికి హాజరైమాట్లాడారు. సమీప భవిష్యత్తులో భారత కంపెనీలకు సెమికండక్టర్ల కొరతతీరనుంది. రానున్న రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా వీటికి ఏర్పడే డిమాండ్ భర్తీచేసే సత్తా భారత్‌కు ఉంది. విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడిపెట్టేందుకు ముందుకు రావాలని, ఈరంగంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా సెమికండక్టర్ల తయారీ విభాగంలో సుమారు 85వేలమంది ఇంజనీర్లు, టెక్నీషియన్లు, ఆర్‌అండ్‌డి నిపుణులు పనిచేసేలా ప్రణాళికలు సిద్ధంచేసామని, చిప్‌ల తయారీకి అవసరమయ్యే మౌలికసదుపాయాలు కల్పించడంపై దృష్టిపెడు తున్నట్లు తెలిపారు. ఈ రంగం అభివృద్ధికే యడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా పెరుగుతున్నదని, భవిష్యత్తులో మరింతపెరుగుతుందని ప్రధాని అన్నారు. సెమికండక్టర్ల తయారీలో దేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో సెమికాన్ ఇండియా 2024 కార్యక్రమం ప్రారంభించారు. ఈ ఈవెంట్‌ను 13వ తేదీ వరకూ నిర్వహి స్తున్నారు. ప్రముఖ గ్లోబల్ సెమికండక్టర్ తయారీ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని వారి అభిప్రాయలగురించి వివరిస్తారు. దీనితో స్థానికంగా చిప్‌ల తయారీకి ఎంతో మేలు జరుగుతుందని మోడీ అన్నారు. సదస్సులో 250మందికిపైగా విదేశీ కంపెనీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. సదస్సులో మోడీ మాట్లాడుతూ దేశీయంగా పెద్దసంఖ్యలో చిప్స్ తయారీపై భారత్ ఫోకస్ పెరిగిందని సెమికండక్టర్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలుచేపట్టిందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ప్రస్తుతం దేశంలో లక్షన్నరకోట్లకుపైగా విలువైన పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్ రంగం మార్కెట్ టర్నోవర్ 150 బిలియన్ డాలర్లకుపైగా ఉందని, మరింత విస్తరించాలన్నదే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ దశాబ్దం చివరినాటికి 500 బిలియన్ డాలర్ల స్థాయికి ఎదగాలన్న లక్ష్యం నిర్దేశించామని, భారత యువతకోసం ఈరంగంనుంచి ఏకంగా సుమారు 60 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయన్నారు. నైపుణ్యాలు పెరిగితే పెద్దసంఖ్యలో ఉపాధి అవకాశాలు మన యువతకు పుష్కలంగా లభిస్తాయనిమోడీ అన్నారు. భారత్‌లో సెమికండక్టర్ మార్కెట్ టర్నోవర్ ప్రస్తుతం 1.93 లక్షలకోట్ల విలువతో ఉంది. 2028 నాటికి సుమారు ఆరులక్షలకోట్లకు చేరుతుందని అంచనా. ఈ విభాగం 17.10 శాతం వార్షిక వృద్ధిరేటు నమోదుచేస్తుందని ఇన్వెస్ట్ ఇండియా సంస్థ నివేదించింది. ఇండియా సెమికండక్టర్‌మిషన్ రెండోదశలో భాగంగా సెమికండక్టర్ తయారీ యూనిట్లకు ఆర్థికప్రోత్సాహకాలు కొనసాగించాలని కేంద్రం యోచిస్తోంది. దాంతోపాటు కాంపౌండ్ సెమికండక్టర్ ఫ్యాబ్రికేషన్, సిలికాన్ ఫోటోనిక్స్‌లో ప్రత్యేకత ఉన్న మరిన్ని కంపెనీలను ఆకర్షించడంపై సైతం కేంద్రం దృష్టిసారిస్తోంది. దేశంలో ఎలక్ట్రానిక్స్ రంగం వేగంగా వృద్ధిచెందుతుండటంతో సెమికండక్టర్ చిప్స్‌కు గిరాకీ ఏర్పడింది. ఇపుడు వీటిని స్థానికంగానే అభివృద్ధిచేసేలక్ష్యంతో ఎన్డీయే ప్రభుత్వం ముందుకురావడంతో ఈరంగంలో కంపెనీలు మరింతపెరుగుతాయి.

# కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు



న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: లిక్కర్‌పాలసీ కేసులో ఢిల్లీముఖ్యమంత్రి కేజ్రీవాల్ కస్టడీని ట్రయల్‌కోర్టు పొడిగించింది. ఈనెల 25వరకూ జ్యుడిషియల్ కస్టడీని పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయించింది. గతంలో విధించిన కస్టడీ బుధవారంతో ముగియడంతో మరోసారి కస్టడీ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. తీహార్ జైలునుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రౌస్ అవెన్యూ కోర్టులోని స్పెషల్ జడ్జి కావేరి బవేజా ముందు హాజరుపరిచారు. ఇదే కేసులో మాజీ డిప్యూటీ సిఎం మనిష్‌సిసోడియా బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించాయి. జైలు నుంచి కూడా విడుదలయ్యారు. లిక్కర్‌పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు అరెస్టుచేసారు. అనంతరం ఆయన్ను తీహార్‌జైలుకు తరలించారు. పలుమార్లు బెయిల్ పిటిషన్లు వేసినా తిరస్కరణకు గురయ్యాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలో మాత్రం ప్రచారంకోసం సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి జూన్2న తీహార్ జైలులో లొంగిపోయారు. అలాగే వచ్చేనెలలో హర్యానా అసెంబ్లీ ఎన్నికలున్నాయి. కేజ్రీవాల్ బెయిల్‌పై ఆప్‌శ్రేణులు ఆశలు పెట్టుకున్నారు. సుప్రీంకోర్టు బెయిల్ ఇస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. త్వరలోనే న్యాయస్థానం కేజ్రీవాల్ బెయిల్‌పిటిషన్‌పై విచారణ జరపనున్నది.

# ఉదంపూర్‌లో ఎన్‌కౌంటర్

## ముగ్గురు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్, సెప్టెంబరు 11: జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆర్మీ ప్రత్యేకబృందాలు, జమ్ము కాశ్మీర్ పోలీసులు జరిపిన ప్రత్యేక కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతం అయ్యారు. ఇప్పటికీ ఎదురుకాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. స్పెషల్ ఆపరేషన్‌లో ఆర్మీ వన్ పారా, 22 గర్వాల్‌రైఫిల్స్, ఎస్‌ఒజి కేంద్ర పోలీసుల్రపాంత పోలీసులు సంయుక్తంగా పాల్గొన్నారు. జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు జరగనున్న తరుణంలో ఉగ్రవాదుల ఏరివేత కార్యాచరణ ముమ్మరంగా సాగుతోంది. అంతకుముందు బుధవారం బిఎస్‌ఎఫ్ సైనికుడు ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పాకిస్థాన్ దళాలు జమ్ముకాశ్మీర్‌లోని అఖునూర్ సెక్టార్‌లో రెచ్చగొట్టేవిధంగా కాల్పులు జరిపారు. దీనితో భారత్‌వైపు గస్తీలో ఉన్న బిఎస్‌ఎఫ్ జవాన్లు అప్రమత్తం అయ్యారు. భారత్ పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఇటీవలికాలంలో రెచ్చగొట్టేచర్యలు పెరుగుతున్న సంగతి తెలిసిందే. 3323 కిలోమీటర్లమేర ఉన్న ఈ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి వివిధ సెక్టార్లలో విభిన్నరకాలుగా ఉద్రిక్తతలు, భద్రతా సవాళ్లు ఎదురవుతున్నాయి.

## మోడీపై నోరుజారిన మాల్దీవుల మంత్రుల రాజీనామా

### మొయిజ్జు పర్యటనకు ముందు కీలక పరిణామం



న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: భారత్‌తో సత్సంబంధాలపై పునరుద్ధరణకు ముయిజ్జు సర్కార్ దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అతి త్వరలోనే న్యూఢిల్లీ పర్యటన చేపట్టనున్నట్లు ప్రకటించడానికి కొద్దిసేపటి ముందు ఇద్దరు కీలక మంత్రులు రాజీనామా చేశారు. గతంలో ఈ ఇద్దరు జూనియర్ మంత్రులను కేబినెట్ నుంచి సస్పెండ్ చేశారు. ఇక అధ్యక్షుడి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇరు దేశాల అధికారులు చర్చించి నిర్ణయించనున్నట్లు మాల్దీవులు తెలిపింది. గతేడాది నవంబరులో ముయిజ్జు అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన నాటి నుంచి భారత్, మాల్దీవుల సంబంధాలు క్షీణించాయి. కానీ ఈ ఏడాది ప్రధాని మోడీ ప్రమాణస్వీకారానికి ఆయన హాజరుకావడంతో ఆ దేశ వైఖరిలో మార్పు వచ్చినట్లు సంకేతాలు వెలువడ్డాయి. గత నెల మన విదేశాంగ మంత్రి జైశంకర్ మాలేలో పర్యటించారు. ఆయన ముయిజ్జు, మాల్దీవుల విదేశాంగ మంత్రి మూసా జమీర్‌తో భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్య, ఆర్థిక శాఖల మంత్రులతోనూ సమాలోచనలు జరిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోడీ తరఫున ముయిజ్జుకు జైశంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మాల్దీవులకు భారత్ అందిస్తున్న అభివృద్ధి సాయానికి ముయిజ్జు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటనపై మాల్దీవుల మంత్రులు మల్షా షరీఫ్, మరియమ్ సిహానా మరో ముగ్గురు పలు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో ఈ ఘటన ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో నాడు ఆ దేశ విదేశాంగ శాఖ వీరి వ్యాఖ్యలతో విభేదించింది. తక్షణ చర్యల్లో భాగంగా వీరిని పదవి నుంచి సస్పెండ్ చేశారు. వీరిద్దరూ కేబినెట్‌లో డిప్యూటీ మినిస్టర్లు. ఈ వివాదం మాల్దీవుల పర్యాటక రంగంపై పెను ప్రభావం చూపింది. గత ఏడాది ఏప్రిల్, జూన్ త్రైమాసికంలో 54,207 మంది భారతీయులు మాల్దీవుల్లో పర్యటించారు. ఈ యేడాది అదే కాలంలో ఆ సంఖ్య 28,604కు పడిపోయింది. తాజాగా వారు పదవులకు రాజీనామా చేశారు. తమ వ్యక్తిగత కారణాలతో మంత్రి వర్గం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు.

# యుపిలో 513 మదార్సాల రద్దుకు

# యోగి సర్కార్ నిర్ణయం



లక్నో,సెప్టెంబరు 11: రాష్ట్రంలోని యోగిసర్కార్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నది. ఆన్‌లైన్‌లో నమోదుచేయడంలో విఫలం అయిన 513 మదర్సాల గుర్తింపును రద్దుచేయబోతోంది. యుపిలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపులేని మదర్సాలపై సర్వేకి ఆదేశించిన దాదాపు రెండేళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా ఎడ్యుకేషన్ మంగళవారం జరిగిన సమావేశంలో 513 మదర్సాల అనుబంధాన్ని తొలగించాలని సిఫారసుచేసింది. వీటిలో చాలా మదర్సాలు బోర్డుకు సంబంధించిన పోర్టల్‌లో వివరాలను నమోదుచేయడంలో విఫలం అయ్యాయి. మిగిలిన నవి వివిధ కారణాలవల్ల డిస్ అఫిలియే షన్‌ను కోరుకుంటున్నాయి. యూపి వ్యాప్తంగా సుమారు 25 వేలకుపైగా మదర్సాలున్నాయి. వీటిలో 16,500 మదర్సాలు ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా ఎడ్యుకేషన్‌తోఅనుబంధంగా ఉన్నాయి. మదర్సాబోర్డుచైర్మన్ ఇఫ్తికార్ అహ్మద్ జావేద్ మాట్లాడుతూ సమావేశంలో మొదటిప్రతి పాదన 2018 నుంచి 2024వరకూ మార్క్‌షీట్లను అప్‌లోడ్ చేయడంతోపాటు పాత మార్క్ షీట్లనుకూడా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కొత్త మదర్సాల అఫిలియేషన్ ఇవ్వడంపై చర్చ జరిగింది. అఫిలియేషన్‌కోసం కొత్తగా దరఖాస్తులు పోర్టల్ ద్వారా ఆమోదించబడతాయని అన్నారు. జిల్లాలనుంచి స్వీకరించిన సుమారు 513 మదర్సాల సరెండర్ మరియు గుర్తింపు రద్దుప్రతిపాదనలను బోర్డు ఆమోదించిన తర్వాత 2016 నిబంధనల ప్రకారం తదుపరిచర్యలు తీసుకునేందుకు రిజిస్ట్రార్‌కి అధికారం ఇచ్చారు. వివిధ జిల్లాలనుంచి స్వయంగా బోర్డునుంచి డిస్ అఫిలియేషన్ కోరుతూ దరఖాస్తులు వచ్చాయని వీటికి కారణాలు తెలుసుకోవడంతోపాటు నిబంధనలప్రకారం వాటిరద్దు జరుగుతుందని అన్నారు. యుపి మదర్సా బోర్డుప్రతిపాదనపై ముస్లిం మతగురువు ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు సభ్యుడుమౌలానా ఖలీద్ రషీద్‌ఫరంగి మహలీ స్పందిస్తూ డీ అఫిలియేషన్ అంటే మదర్సాలకు రహదారి మూసివేయ అని కాదు. అనేక ఇతర మదర్సాల మాదిరిగా సొసైటీ లేదా ట్రస్టు ఆధ్వర్యంలో సంస్థను కొనసాగించే అవకాశం వారికి ఇప్పటికీ ఉంటుందని అలాగే వారు ఇతర బోర్డులు లేదా నద్వతుల్ ఉలమా వంటి సంస్థలనుంచి అఫిలియేషన్ తీసుకోవచ్చని చెప్పారు.

# జెకె ఎన్నికల ప్రచారంకోసం రషీద్ విడుదల



న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: ఎన్నికల్లోప్రచారం చేసుకునేందుకుగాను తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలుచేసిన పిటిషన్‌పై బారాముల్లా ఎంపి ఇంజనీర్ రషీద్‌కు కోర్టు బెయిల్ మంజూరుచేసింది. అక్టోబరు రెండవతేదీవరకూ తాత్కాలిక బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఉగ్రవాదులకు నిధుల సాయం కేసులో అరెస్టు అయిన ఇంజనీర్ రషీద్ ఎన్నికల్లో జైలునుంచే పోటీచేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. బుధవారం తీహార్‌జైలునుంచి విడుదలయిన ఇంజనీర్ మాట్లాడుతూ తన ప్రజలకోసం తన పోరాటాన్ని ఆపివేయనని స్పష్టంచేసారు. రషీద్‌కుమారులు ఆయన మద్దతుదారులు తీహార్‌జైలునుంచి బయటకు రాగానే ఆయనకు సాదర స్వాగతం పలికారు. షేక్ అబ్దుల్ రషీద్ ప్రముఖంగా ఇంజనీర్ రషీద్‌అనే పిలుస్తారు. 2019లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఆయనపై 2017లో కేసునమోదుచేసింది. ఉగ్రసంస్థలకు నిధులు చేరవేస్తున్నట్లు ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. అప్పటినుంచి జైలులోనే ఉన్న రషీద్ ఎన్నికల్లో జైలునుంచే పోటీచేసారు. బుధవారం సాయంత్రం 4.15 గంటలకు ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. జమ్ముకాశ్మీర్ మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లాను ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓడించారు. రషీద్ సంస్థ ఆవామి ఇత్తెహాద్‌పార్టీ కూడా ఇపుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తోంది. ఐదున్నరేళ్లుగా తాను జైలులోనే ఉన్నానని, తాను తన ప్రజలకోసం సేవచేసేందుకు కట్టుబడి ఉన్నానని, తాను ప్రజలను మరింత సమైక్యం చేసేందుకే విడుదలయ్యానని, ప్రధాని విభజించు దుకుకాదని ఆయన మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. కాశ్మీరీలు రాళ్లురువ్వే వాళ్లు కాదని నిరూపిస్తామన్నారు. అయితే మా రాజకీయ హక్కులపై రాజీ పడబోమని అన్నారు. రషీద్ విడుదలపై ఎన్సీ, పిడిపిలు విభిన్న ప్రకటనలు చేసాయి. రషీద్ విడుదలవడం వెనుక బిజెపి హస్తం ఉందని, ఆతడు బిజెపికి బిటీమ్ అని పిడిపి విమర్శించింది. ఓటుబ్యాంకు కోసమే రషీద్ విడుదలయ్యారని మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా విమర్శించారు. అయితే రషీద్‌మాట్లా డుతూ వీరిద్దరే కాశ్మీర్‌ను నాశనంచేసారని అన్నారు. అదనపు సెషన్స్ జడ్జి చందర్‌జిత్‌సింగ్ రషీద్‌ను విడుదలచేసారు. రెండులక్షల రూపాయల వ్యక్తిగత పూచీకత్తుపై ఆయనకు రెండో తేదీవరకూ తాత్కాలిక బెయిల్ మంజూరు చేశారు. కేసు విచారణగురించి మీడియాతో మాట్లాడకూడదని షరతులు విధించారు.

# సిఎం కుర్చీ ఖాళీగా లేదు

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య



బెంగళూరు, సెప్టెంబరు 11: కర్ణాటక రాజకీయాల్లో మైసూరు నగరాభివృద్ధి సంస్థ కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. ప్రస్తుతం దీనిపై హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఒకవేళ ముఖ్యమంత్రి పదవినుంచి సిద్దరామయ్య వైదొలగితే తదుపరి సిఎం ఎవరనే అంశం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీనిపై తాజాగా సిద్ద స్పందించారు. ఇపుడు సిఎం పీఠం ఖాళీగా లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో సిఎం సీటు ఎవరూ ఆక్రమించుకునేందుకు ఖాళీగా లేదు. దీనిపై ఇంతవరకు ఎలాంటి ప్రకటన వెలువడలేదు. సిఎం పీఠం ఖాళీగా లేనపుడు ఇంకెవరు కొత్తగా ముఖ్యమంత్రి అవుతారు? ఆ పదవిలో నేను కొనసాగుతా. ఈవిషయంలోఎలాంటి సందేహం లేదు అని సిద్దరామయ్య విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. ఒకవేళ రాష్ట్రంలో నాయకత్వ మార్పు జరగాల్సి వస్తే సిఎం పదవి కోసం పోటీ పడుతున్న మంత్రులు, సీనియర్లను హెచ్చరించాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి పార్టీ నేతల బృందం లేఖ రాసింది. మరోవైపు సిఎం పదవిపై వస్తున్న ఊహాగానాలకు అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్ భండారి, ఎమ్మెల్సీ దినేశ్ గూలిగౌడ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరారు. కాగా మైసూరు నగరాభివృద్ధి సంస్థ స్థలాల పంపిణీలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. సిద్దరామయ్య భార్య పార్వతమ్మకు వారసత్వంగా వచ్చిన భూములను 'ముడా' స్వాధీనం చేసుకుని మరోచోట స్థలాలు మంజూరు చేసింది. స్వాధీనం చేసుకున్న భూముల కంటే మంజూరు చేసిన స్థలాల విలువ ఎక్కువగా ఉందని ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలపై విచారణకు హాజరు కావాలంటూ సిద్దరామయ్యకు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తాఖీదులు జారీచేశారు. దీన్ని సవాల్ చేస్తూ సిఎం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## 60స్థానాలకు అభ్యర్థులనుప్రకటించిన ఆమ్ ఆద్మీ

### వినేశ్‌పై కవితా దలాల్ పోటీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోటీచేయడానికి అనువైన పరిస్థితులు లేవని భావిస్తున్న ఆమ్ ఆద్మీపార్టీ తన మూడో జాబితాను విడుదల చేసింది. 21 మంది అభ్యర్థులతో విడుదలచేసిన ఈజాబితాలో కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్‌ఫోగాట్‌పైనా అదేస్థానంలో బిజెపి అభ్యర్థి యోగేశ్ బైరాగిపైనా పోటీచేసేందుకు కవితాదలాల్‌ను ఆప్ ఎంపిక చేసింది. ఆమె జులానా స్థానంలో కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులపై పోటీకి దిగింది. రాజ్‌కౌర్ గిల్ ఆప్ అభ్యర్థిగా అంబాలా కంటోన్మెంట్ స్థానంనుంచి పోటీచేస్తుంటే సునీల్ బిందాల్ కర్నాల్‌నుంచి పోటీలో ఉన్నారు. నిశాంత్ ఆనంద్‌ను గురుగ్రామ్‌నుంచి పోటీకి దించింది. ఆప్ మొదటి జాబితాలో 20 మంది అభ్యర్థులను పోటీకి దించింది. అప్పటికీ పొత్తులపై కొంతమేర ఉన్న ఆశలు కూడా గల్లంతు కావడంతో మొత్తం 61 మంది అభ్యర్థుల జాబితాని విడుదలచేసింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఈనెల 12మాత్రమే. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ అక్టోబరు ఐదో తేదీ జరగుతుంది. ఢిల్లీ తరువాత ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్ ఉమ్మడిగా పోటీచేస్తే పంజాబ్‌లో మాత్రం వేరుగా పోటీచేసింది. కాంగ్రెస్‌పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో ఒకస్థానం ఇస్తే ఆస్థానంలో కూడా గెలవలేకపోయింది. 2019లో కూడా హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీచేసింది. 46 స్థానాల్లో పోటీచేసిన ఆమ్ ఆద్మీపార్టీ ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. తాజా జాబితాల్లో గర్హి సంప్లా కిలోయ్ స్థానంనుంచి మాజీసిఎం భూపిందర్ సింగ్ హుడాపై ప్రవీణ్ గుస్సానిని పోటీలో దించింది.

# భారత్‌కు హిల్సాచేపల ఎగుమతులపై బంగ్లా నిషేధం

## పొరుగుదేశంపై పెరుగుతున్న వ్యతిరేక ధోరణి



కోల్‌కత్తా, సెప్టెంబరు 11: బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం భారతవ్యతిరేక వైఖరిని మరింతగా పెంచుకుంటూ పోతోంది. ఇప్పటికే పలువురు ఉగ్రవాద నేతల్ని విడుదలచేయడంతో పాటు ఉగ్రవాద భావజాలం ఉన్న జమాతే ఇస్లామీ అనేపార్టీపై నిషేధం కూడా ఎత్తివేసింది. అక్కడ రాడికల్ ఇస్లామిస్టులు జమ్ముకాశ్మీర్‌ను విముక్తిచేస్తామని, ఈశాన్యభారతాన్ని మింగేసి దేశంనుంచి కట్‌చేస్తామని భీరాలు పోతున్నారు. అలాగే బెంగాలీలు అత్యంత పవిత్రంగా భావించే దుర్గాపూజ సమయంలోనే భారత్‌కు బంగ్లాదేశ్ షాక్ ఇచ్చింది. ఆదేశంనుంచి పశ్చిమబెంగాల్‌కు ఎగుమతి అయ్యే పద్మ హిల్సా చేపలపై నిషేధం విధించింది. ప్రతి ఏటా దుర్గాపూజ సమయంలో హిల్సా చేపలతో విందుచేసుకోవడం బెంగాల్‌లో సాంప్రదాయంగా భావిస్తారు. బంగ్లాదేశీ ఇలిష్ అని ఇక్కడ పిలుస్తుంటారు. ఈ చేపలపై బ్యాన్ విధించడం ద్వారా బెంగాల్ వ్యాప్తంగా ఈ చేపల డిమాండ్‌పెరిగి ధరలు మరింతపెరిగే అవకాశాలు లేకపోలేదు. 2012నుంచి 2020 వరకూ హిల్సా చేపల ఎగుమతిపై సాధారణ నిషేధం కలిగి ఉన్నప్పటికీ షేక్ హసీనా ప్రభుత్వం మాత్రం భారత్‌కు మినహాయింపును ఇచ్చింది. బంగ్లాదేశ్ మత్స్యశాఖ, పశుసంపద మంత్రిత్వ శాఖ సలహాదారు ఫరీదా అక్తర్ మాట్లాడుతూ స్థానిక వినియోగదారులకు తగినంత సరఫరాను నిర్ధారించడానికి ప్రభుత్వం నిషేధం విధించిందని చెప్పారు. మా ప్రజలు వాటిని కొనలేనపుడు మేం ఇలిష్‌ని ఎగుమతిచేయడానికి అనుమతించం. దుర్గాపూజ సమయంలో భారత్‌కు ఎలాంటి ఇలిష్ ఎగుమతులు జరగకుండా చూడాలని నేను వాణిజ్య మంత్రిత్వశాఖకు సూచించానని చెప్పారు. బంగ్లాదేశ్‌నుంచి ప్రపంచదేశాలకు 70శాతం పద్మా హిల్సాని ఎగుమతిచేస్తుంది. బంగ్లాదేశ్‌లో ఇది జాతీయ చేప 2012నుంచి తీస్తానది నీటిభాగస్వామ్య ఒప్పందంపై వివాదాల కారణంగా బంగ్లాదేశ్ ఇలిష్ ఎగుమతులపై నిషేధంప్రకటించింది. అయితే హసీనా ఎగుమతులను సులభతరం చేసింది. దుర్గాపూజ, సోయిలా బోయిసాఖీ ఇమ్మె సొష్టికి ముందు పద్మ హిల్సా బంగ్లానుంచి భారత్‌కు సరఫరా అవుతుంది.బంగ్లా దేశ్‌నుంచి సరఫరా నిలిపివేయడంతో గతంలో 1కుంచి 1.3 కిలోల పరిమాణం ఉన్న చేప ధర రూ.1800 నుంచి రెండువేలుగా ఉండేది. ఇపుడు 2200 నుంచి 2400కిపెరిగింది. బెంగాలీ వంటకాల్లో హిల్సాకు ప్రత్యేకస్థానం ఉంది. బంగ్లానుంచి ప్రవహించే పద్మ, గంగా నదుల్లో లభించే ఈచేపలకు మంచి రుచి ఉంటుంది. బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీతోసహా పలు సందర్భాల్లో ఆమె భారతీయ నాయకులకు హిల్సాను బహుమతిగా ఇచ్చారు. 1996లో గంగాజలాల భాగస్వామ్య ఒప్పం దంపై సంతకంచేయడానికి ముందు అప్పటి బెంగాల్ సిఎం జ్యోతిబసుకు హసీనా హిల్సాను బహుమతిగా ఇవ్వడంతో ఈసాంప్రదాయం ప్రారంభం అయింది.

## సిఎం మమతతో చర్చలకు అంగీకరించిన వైద్యులు

### భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలని డిమాండ్



కోల్‌కతా, సెప్టెంబరు 11: పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీకర్ వైద్యకళాశాల, ఆసుపత్రికి చెందిన జూనియర్ వైద్యులు సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆందోళన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలు జరిపేందుకు జూనియర్ వైద్యులు వివరికి అంగీకారం తెలిపారు. అయితే ఈ భేటీకి కొన్ని కండిషన్లు పెట్టారు. ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రతినిధులు హాజరుకావాలని నిరసన చేపట్టిన వైద్యులు ప్రధాన షరతుగా పెట్టారు. ఈ చర్చలను బహిరంగ వేదికగా జరపాలని మరో కండిషన్‌గా పెట్టారు. మీడియా ప్రతినిధులు కూడా ఈ చర్చలకు హాజరుకావాలని వీటిని లైవ్‌లో ప్రసారం చేయాలని కోరారు. నెల రోజులుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు తెర దించేలా చర్చల కోసం అపాయింట్‌మెంట్ కోరుతూ సిఎం మమతా బెనర్జీకి వైద్యులు లేఖ రాశారు. వైద్యులు తొలుత బుధవారం తెల్లవారుఝామున సిఎంకు మెయిల్ పంపగా తాజాగా తమ షరతు లను పేర్కొంటూ మరో మెయిల్ పంపించారు. వైద్య సంస్థల్లో సరైన భద్రత కల్పించాలని డిమాండ్ చేసిన వైద్యులు ముఖ్యమంత్రితో ఎప్పుడైనా, ఎక్కడైనా తాము చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. మేం సిఎం మమతా బెనర్జీకి లేఖ రాశాం. మీటింగ్ ఇవాళ లేదా రేపు ఏసమయంలోనైనా ఏర్పాటుచేసుకోవచ్చు. అయితే ఈ భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలని అని వైద్యులు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

# సహాయం చేయడంలో మేటి బివీ రాజు విద్యాసంస్థలు..

- రూ.25 లక్షల చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ పేరిట జిల్లా కలెక్టర్ కు అందజేత..
- అందరికీ ఆదర్శనీయం బీవీ రాజు విద్యాసంస్థల ఆపన్న హస్తం..
- నేటి వరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి జిల్లా నుండి రూ.47,88,500/- జమ..
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.


**ప్రభాతవార్త భీమవరం :**
సంపాదించడం ఎంత ముఖ్యమో సమాజ సేవకు దాతృత్వం కలిగి ఉండడం అంతే ముఖ్యమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశం మందిరం నందు బి.వి రాజు (విష్ణు కాలేజ్) విద్యాసంస్థల చైర్మన్ కె.వి విష్ణు రాజు విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బివి రాజు కళాశాలల యాజమాన్యం పెద్ద మొత్తంలో సహాయం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. సంపాదించడం ఒక్కటే ముఖ్యం కాదని, దాతృత్వం కలిగి ఉండటం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ విషయంలో బివి రాజు విద్యాసంస్థలు ముందు వరుసలో నిలుస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బివి రాజు విద్యాసంస్థలలో లక్షలాదిమంది విద్యను అభ్యసించి ప్రయోజకులు కావడానికి ఆనాడు బీవీ రాజు ముందు చూపుతో గొప్ప దాతృత్వం కలిగి ఉండటం కారణమని, దీని గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. నూతన జిల్లాగా ఏర్పడి సరైన మౌలిక



వసతులు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో బీవీ రాజ విద్యాసంస్థలు వసతి గృహాలు, సమావేశ మందిరాలను వినియోగించుకోవడానికి జిల్లా యంత్రాంగానికి నిరంతర సహాయ సహకారాలు అందించడం ఎంత ముదావహం అని కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా నుండి నేటి వరకు 13 మంది దాతలు రూ.47,88,500/- లు వరద బాధితులకు ఆర్థిక

7వ పేజీలో

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# వరద బాధితులకు వారంలోగా సాయం

## - వరి రైతుకు ఎకరాకు రూ 10,000





### - రౌడీలు ముఠా నాయకుల ఆటకట్టు
### - ఏలూరులో సీఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ఏలూరు :**
**మీ కష్టాలు చూసాను.. ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత తీసుకుంటాను...పంట నష్టం ఎకరాకు రూ. 10వేలు అందిస్తాం... వరదల వల్ల నష్టపోయిన రైతాంగానికి అండగా ఉంటాం... పారదర్శకతతో, జవాబుదారీతనంతో ప్రతీ నష్టాన్ని సర్వే చేయిస్తాం.. ఇళ్ళు ,ఉద్యానవన పంటలు, పశువులు నష్టాలపై ఈనెల 17వ తేదీ లోగా సర్వే చేసి,సరిచేసిన విధివిధానాలు రూపొందిస్తాం -ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు...** కొల్లేరు ప్రాంతంలో వరద నష్టాన్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించిన ముఖ్యమంత్రి.. వరదలలో నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో వరదల నష్టాన్ని బుధవారం హెలికాప్టర్ లో ఏరియల్ సర్వే ద్వారా ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం ఏలూరులోని సర్ సి.ఆర్.రెడ్డి డిగ్రీ కలసి ఆడిటోరియం లో కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరద పరిస్థితిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. అనంతరం బాధితుల కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వరదల కారణంగా జరిగిన ప్రతీ నష్టాన్ని పారదర్శకతతో, జవాబుదారీతనంతో లెక్కిస్తామన్నారు. మీ కష్టాలను కళ్లారా చూశానని, వరదల కారణంగా నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటామన్నారు. వరిపంట వేసిన రైతులు 70 రోజులు తర్వాత చేతికి పంట వచ్చే సమయంలో కోల్పోతే ఆరైతు భాద వర్ణనాతీతమన్నారు. వరి పంట నష్టపోయిన రైతాంగానికి 2019 కి ముందు





తాము హెక్టారుకు 16 వేల రూపాయలు పరిహారం అందించామని, గత ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచిందన్నారు. అయితే తాము ఈసారి హెక్టారుకి పంటనష్టం రూ. 17 వేలు నుంచి రూ. 25 పెంచి అందిస్తామని రైతులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వరికి ఎకరాకు రూ. 10 వేలు పంటనష్ట పరిహారం ఇస్తామన్నారు. పంట సాగుచేసే వారిలో 70 శాతానికి పైగా కౌలు రైతులే ఉన్నారని, వారికి అండాగా ఉండేలా ఇన్ పుట్ సబ్సిడీని నేరుగా కౌలు రైతుల అక్కౌంట్ లోకి జమచేస్తామన్నారు. వ్యవసాయరంగం, ఉధ్యానరంగంలో వరదల కారణంగా నష్టపోయిన రైతులకు, పశువులు చనిపోయి, ఇళ్లుకూలి నష్టపోయిన ప్రతి ఒక్కరికి కలిగిన నష్టాన్ని ఈనెల 17వ తేదీలోపు సర్వే చేసి, పరిహారం అందించడంపై సరిచేసిన విధివిధానాలను రూపొందిస్తామన్నారు.



భవిష్యత్తులో వరదలు, తూఫానులు వంటి వైపరీత్యాలను మరింత సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. వరదలు మాపింగ్ చేస్తామన్నారు. పై ప్రాంతాలలో వరదలు దిగువ ప్రాంతాలలోకి వచ్చేలోగా ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసే దిశగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని నష్టాలను నివారిస్తామన్నారు. కృష్ణానదిలో ఊహించని వరదవచ్చి నిన్నటికి 10 రోజులు అయిందని, గత ప్రభుత్వం తప్పిదాల వల్ల బుడమేరు ఇంతలా ఉప్పొంగి ప్రజలు కష్టాలపాలు అయ్యారన్నారు. ఎక్కడచూసినా బుడమేరు ఆక్రమణలు, మరోవైపు గత 5 ఏళ్ల వైసిపి పాలనలో డ్రైన్ల మరమ్మత్తులు చేపట్టకుండా, కాల్వలు త్రవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. బుడమేరు ఆధునీకరణకు గతంలో తాము అనుమతులు ఇస్తే రాజకీయ కారణాలతో వాటిని క్యాన్సిల్ చేసి బుడమేరు మొత్తం ఆక్రమణకు గురిచేసారన్నారు.

**ఏలూరుకు చంద్రబాబు వరాలు...**
తమ్మిలేరు వరద వల్ల ప్రతి సారి ముంపుకు గురై రాక పోకలకు ఇబ్బందిగా ఉన్నా శనివారపు పేట కాజ్ వే వద్ద రూ.15కోట్ల

7వ పేజీలో



ఏలూరు సిఆర్ఆర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించారు, తడిసి ముద్దయిన వరి కంకులను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పరిశీలించారు.అనంతరం భారీ వర్షాలు వరదలు కారణంగా ఏలూరు జిల్లాలో సంబంధించిన వరద నష్టాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వివరించారు . ఏలూరు సిఆర్ఆర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించారు, తడిసి ముద్దయిన వరి కంకులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించారు.అనంతరం భారీ వర్షాలు వరదలు కారణంగా ఏలూరు జిల్లాలో సంబంధించిన వరద నష్టాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వివరించారు . ప్రభాతవార్త ఏలూరు



# లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి






**పెనుమంత్ర ఆచంట: ప్రభాతవార్త :**
బుధవారం ఆచంట మండలం కరుగోరుమిల్లి, అయోధ్యలంక, మర్రిమూల లంక గ్రామాలను పర్యటించి లంక వాసులతో మాట్లాడి జిల్లా జాయింటు కలెక్టరు ధైర్యం చెప్పారు. గోదావరి ఉధృతిని పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసారు. అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు సూచించారు. పడవ, మోటారు సైకిలు, ట్రాక్టరు, కాలినడకన పయనిస్తూ సుడిగాలి పర్యటన చేశారు. మెడికల్ క్యాంపు, అంగన్వాడి సెంటరు, గ్రామ సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ మన జిల్లాకు వర్షం పాతం తక్కువ నమోదు అయినా ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలు వలన మనకు వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందన్నారు. లంక గ్రామాల ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు.లంక గ్రామాలలో అధికారులకు, సిబ్బందికి షిఫ్టులు ప్రకారం ప్రత్యేక విధులు కేటాయించామని, క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనిస్తూ, అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవిన్యూ, పోలీసు, పశుసంవర్ధక, మత్స్య, అగ్నిమాపక దళ, విద్యుత్తు, పంచాయతీ రాజ్ తదితర శాఖలు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే మకాం వేయ్యాలన్నారు. పరిస్థితి చేయిదాటి వరదనీరు ఇంటికి చేరే లోపుగా అందరు తప్పనిసరిగా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. అవసరమైన పడవలు, వాహనాలు సరిపడినన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. లంక గ్రామాలలో తొమ్మిది, మిగతా చోట్ల నాలుగు మొత్తం మండలంలో 13 పునరావాస కేంద్రాలు ఉన్నాయని ఇంచార్జి తహాశీల్దారు, జిల్లా జాయింటు కలెక్టరుకు వివరించారు. పునరావాస కేంద్రాలు అన్ని పూర్తి మౌలిక సదుపాయాలతో సిద్ధం చేయాలన్నారు. ఒక్కొక్క పునరావస కేంద్రానికి బియ్యం, నిత్యవసర సరుకులు, గ్యాస్, పాలు, మంచినీరు, తదితర సామాగ్రి అందుకు తగ్గట్టుగా సిబ్బందిని నియమించడానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో జాయిన్ చెయ్యాలని, అలాగే దీర్ఘ వ్యాధిగ్రస్తులు, బెడ్ రెస్ట్ తీసుకుంటున్న వారిని సేఫ్ జోన్ కు తీసుకువచ్చుటకు సిద్ధం చేయాలన్నారు. అనధికార పడవలు గోదావరి రాకపోకలు జరగకుండా నిఘా ఉంచాలని, అందుబాటులో ఉన్న పడవలను మత్స్యశాఖ ఆధీనంలో ఉంచు కోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఆదేశించారు. అయోధ్యలంక, మర్రిమూల లంక అంగన్వాడి సెంటరును పరిశీలించి, హాజరు ప్రకారం ఎంతమంది ఉన్నారు, ఈరోజు ఎంతమంది వచ్చారని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి సెంటరులో ప్రభుత్వ మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించి,మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తే వారి భవిష్యత్తు బంగారు బాట అవుతుందని అన్నారు.అంగన్వాడి సెంటర్లో రిజిస్టర్లను పరిశీలించి, ఆహార పదార్థాల స్టాకును పరిశీలించారు. కోడిగుడ్డు సైజును పరిశీలించి, కాటా వేసి ఎన్ని గ్రాములు ఉందో పరిశీలన చేశారు. అంగన్వాడి సెంటరు నుండి ఒక్క ఫిర్యాదు రాకూడదని, వస్తే చర్యలు తప్పవని జిల్లా జాయింటు కలెక్టరు సూచించారు. మర్రిమూల లంకలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి అన్ని రకాల మందులు ఉన్నాయో లేదో పరిశీలించారు. తప్పనిసరిగా పాము కాటు, కుక్క కాటు, తదితర అత్యవసర మందులు తప్పనిసరిగా ఉండాలన్నారు. లంకవాసులు అర్ధరాత్రి వచ్చినా చక్కని వైద్య సేవలు, అవసరమైన మందులు అందజేయాలన్నారు. రోజుకు ఎంతమంది వస్తున్నారు, ఏ వ్యాధులతో వస్తున్నారని ఆరా తీశారు.ఎప్పటి కప్పుడు మందులు స్టాకును చూసుకుని అవసరమైన మందులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి తెచ్చు కోవాలన్నారు.ఎటువంటి ఫిర్యాదు వచ్చినా శాఖా పరమైన చర్యలు




తప్పవని జిల్లా జాయింటు కలెక్టరు హెచ్చరించారు. అయోధ్యలంక సచివాలయాన్ని సందర్శించి, హాజరు ప్రకారం ఎంత మంది పనిచేస్తున్నారు. ఈరోజు ఎంతమంది విధులకు వచ్చారని ఆరా తీశారు. వివిధ శాఖలకు సంబంధించిన సచివాలయ సిబ్బంది రిజిస్టర్లను, కంప్యూటర్ల డేటాను పరిశీలించారు. పకృతి వైపరీత్యాల సమయంలో లంకవాసులు సంతృప్తి చెందేలా సచివాలయ సిబ్బంది సేవలు ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలని, వారికి ఏ విధమైన ధ్రువపత్రాలు కావాలన్నా నిర్ణీత సమయంలో అందజేయ్యాలన్నారు. సచివాలయం బయట డిస్ప్లే చేసిన బోర్డులను పరిశీలించి, కొన్ని సూచనలను సిబ్బందికి జారీ చేశారు. ఎక్కడా ఒక చిన్న ఫిర్యాదు రాకుండా సచివాలయాలు మంచి పేరు తెచ్చుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు.జిల్లా జాయింటు కలెక్టరు వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డియస్ పి యన్.బి.యం.మురళీ కృష్ణ,ఇంచార్జి తహాశీల్దారు డి.సుగుణ సంధ్య, యంపిడివో పి.నరసింహ ప్రసాదు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు సి.హెచ్. వెంకటేశ్వర రావు, మండల మత్స్య శాఖ అధికారి ఏ.డి.ఏడుకొండలు, మండల వివిధ శాఖలు అధికారులు, గ్రామ సర్పంచి కడలి కృష్ణవేణి వెంకట రెడ్డి, రెవిన్యూ, పోలీసు, సచివాలయ సిబ్బంది, లంక గ్రామాల నాయకులు, లంకవాసులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.

# వరసిద్ధి వినాయకుని కి గరికి గడ్డితో అలంకరణ



**నిడమర్రుప్రభాతవార్త :**
నిడమర్రు వరసిద్ధి వినాయక ఆలయంలో వినాయక చవితి సందర్భముగా గరికి గడ్డితో అలంకరణ ఆకర్షణ గా ఉన్నది సెంటర్లో ఉన్న వినాయక స్వామివారి కి దూరవారి వ్రత సహిత సహస్ర నామార్చన కార్యక్రమం ఆలయ అర్చకులు దివి లక్ష్మీనరసింహచార్యులు అలంకరణ చేశారు భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు ఈరోజు నిడమర్రు గ్రామంలో సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున స్వామివారికి విశేషంగా గరికితో అలంకరించడం జరిగింది. సాయంత్రం స్వామివారికి విశేష దూరవారి పత్ర సహిత సహస్రనామార్చిన కార్యక్రమం




జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులందరూ ఆలయ కమిటీ వారు పూజాకర్తలు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని అధిక సంఖ్యలో భక్తులుస్వామివారి దర్శించుకున్నరు.

# మంత్రి కొలుసు పార్థసారథిని అభినందించిన ముఖ్యమంత్రి



ఏలూరు, ప్రభాతవార్త ఏలూరు జిల్లాలో వరద నష్టాలను పరిశీలించడానికి బుధవారం జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చేసిన విపత్తు నివారణ సహాయక కార్యక్రమాల నిర్వహణపై మంత్రిని అభినందించారు. ఏలూరు జిల్లాలో వరద నష్ట నివారణపై జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, నూజివీడు నియోజకవర్గంలో పొంగుతున్న వాగులు వంకలు పరిశీలించి, వరద బాధిత ప్రజలవద్దకు వెళ్లి పరామర్శించి వారి సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలిస్తూ, మరోవైపు విజయవాడలో వరద బాధితులకు సహాయక కార్యక్రమాలలో పాల్గొంటూ అలుపెరుగని నాయకుడిలా ఎంతో



బాధ్యత కలిగిన ప్రజాసేవకుడిలా మంత్రి పార్థసారథి పనిచేశారని ముఖ్యమంత్రి కొనియాడారు. ఏలూరు జిల్లాలో వరద నష్ట నివారణలో మంత్రి పార్థసారథి పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రజలు కోరుకునేది ఇటువంటి సేవలు చేసే ప్రజాప్రతినిధులనేనని ముఖ్యమంత్రి కితాబిచ్చారు.

## సహాయం చేయడంలో మేటి బివి రాజు విద్యాసంస్థలు..

సహాయం అందించడం ఎంతో అభినందనీయం అన్నారు. అలాగే దాతలు పెద్ద ఎత్తున వరద బాధితులకు వివిధ ఆహార పదార్థాలను అందజేసి పశ్చిమగోదావరి జిల్లా దాతృత్వంలో మొదటి స్థానంలో నిలిపారన్నారు. 4.09 లక్షల ఆహార పొట్లాలు, 1.85 లక్షల వాటర్ బాటిల్స్, 1.10 లక్షల వాటర్ ప్యాకెట్లు, 9,500 బన్నులు, 21,400 రస్కులు, 1.62 బిస్కెట్ ప్యాకెట్లు, 25 కేజీల వైట్ బ్యాగ్స్ 700 అందజేయడం జరిగింది అన్నారు. అలాగే కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు, స్నాక్స్, అరటిపళ్ళు, జామకాయలు, పాలు, రొట్టెలు, కూరగాయలు నిత్యవసర వస్తువులు దుప్పట్లు ముందుల కిట్లు పెద్ద ఎత్తున ప్రత్యేక వాహనాల ద్వారా విజయవాడకు పంపడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలిగిన జిల్లా ప్రజలు తమ దాతృత్వాన్ని చాటుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. విజయవాడ వరద బాధితులను ఆర్థికంగా ఆదుకునేందుకు మరింతమంది సహాయం అందించడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. బీవీ రాజు విద్యాసంస్థల చైర్మన్ కె.వి విష్ణు రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ వరదలను చూసి చలించిపోయానన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం నిరంతరం ఎంతో సహాయం చేస్తున్న, మా వంతుగా ఎంతోకొంత సహాయం చేయాలని నిర్ణయించుకొని ఈరోజు వరద బాధితులకు అండగా నిలిచేందుకు రూ.25 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరిగిందన్నారు. విష్ణు విద్యాసంస్థల ద్వారా లక్షలాది మందికి విద్యను అందించి, మంచి భవిష్యత్తు కలగజేయాలని బివి రాజు ఆశయాలను అనుగుణంగా నిరంతరం శ్రమిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె .ఉదయభాస్కరరావు పాల్గొన్నారు.

## వరద బాధితులకు వారంలోగా సాయం

రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపారు. త్వరలో పనులు చేపడతామని చెప్పారు. పెదపాడు లోయర్ డ్రైన్లు రిపేరు చేస్తే ముంపు ప్రమాదం తప్పుతుందని అధికారం అలాగే అన్ని డ్రైన్ల మరమ్మతులు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

**ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు..**

నేను బురదలో దిగాను కాబట్టి అధికారులు కూడా బురదలో దిగారన్నారు. జెసిబీలు ఎక్కాను, ట్రాక్టర్లు కూడా ఎక్కాను బాధితులకు అందరూ ఉంటామని భరోసా కల్పించామన్నారు. ప్రజలంతా శభాష్ అనేలాగా ప్రభుత్వ యంత్రాంగం కూడా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి, డా. నిమ్మల రామానాయుడు, ఏలూరు యంపి పుట్టా మహేష్ కుమార్, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), డా.కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, కనుమూరి రఘురామ కృష్ణంరాజు, నగర మేయర్ షేక్ నూర్జాహాన్ పెదబాబు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, ఘంటా మురళీరామకృష్ణ, రామరాజు సర్. సీఆర్ రెడ్డి కళాశాల సంస్థల చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తమ్మిలేరు వరదను అరికట్టాలి ఏలూరు ఎంపీ మహేష్ కుమార్



**జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త :** వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏలూరు సిఆర్ఆర్ కళాశాలలోని హెలిపాడ్ వద్ద ఎంపీ పుట్టా మహేష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. తదుపరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏలూరు కొత్త బస్ స్టాండ్ సమీపంలోని తమ్మిలేరు బ్రిడ్జిని ఎంపీ పుట్టా మహేష్ కుమార్, మంత్రులు, ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులతో కలసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో వరద పరిస్థితులపై సమీక్షించిన ముఖ్యమంత్రి తిరిగి సిఆర్ఆర్ కళాశాలలో ముంపు ప్రభావిత ప్రాంతాల రైతులు, అధికారులతో కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరదలపై సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల వీడియోలను ఉప్పుటేరు వరదపై లైవ్ టెలికాస్ట్ ను ముఖ్యమంత్రి వీక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అందరికీ అండగా ఉంటామన్నారు. తరచూ ముంపుకు గురి అవుతున్న ఏలూరు శనివారపుపేట కాజ్ - వే స్థానంలో 15 కోట్లతో నూతన వంతెన నిర్మాణం తక్షణం చేపడతామన్నారు. ఉప్పుటేరు పై రెగ్యులేటర్ నిర్మాణాన్ని, ఆకివీడు వద్ద ఉప్పుటేరు పై నిర్మించిన రెండో రైల్వే లైను ఉప్పుటేరు ప్రవాహానికి ఆటంకంగా ఉన్న పరిస్థితులను పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. వరి రైతులకు పంట నష్టపరిహారాన్ని హెక్టార్లకు 17 వేల నుండి 25 వేలకు పెంచుతామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలు శాపాలుగా మారాయని, అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారు అని అన్నారు. పోలవరం మన రాష్ట్రానికి వరం అని అన్నారు. ఓట్లు వేశాము గెలిపించాము అక్కడికి మా పని అయింది అంటే కుదరదని ప్రభుత్వాన్ని నడిపించుకొని భాధ్యత ప్రజలేనన్నారు. నూటికి డబ్బైయెమంది కౌలు రైతులు ఉన్నారు. త్వరలో నీటి సంఘాల ఎన్నికలు జరిపి డ్రైన్లు కాలువలు పూడిక తీయిస్తామన్నారు. రాత్రి, పగళ్ళు మీ కోసం కష్టపడి పనిచేస్తాను అని తెలిపారు.

## తమ్మిలేరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నారా



ఏలూరు, సెప్టెంబర్, 11 : ప్రభాతవార్త : బుధవారం ఏలూరు విచ్చేసిన ముఖ్యమంత్రి కొత్త బస్టాండు వద్ద తమ్మిలేరు వరద ప్రవాహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎస్ ఇ దేవప్రకాష్ ముఖ్యమంత్రికి సమాచారం తెలుపుతూ జిల్లాలో తమ్మిలేరు, ఎర్రకాలువ, కొవ్వాడ లు అనే మూడు మైనర్ ఇరిగేషన్ లు ఉన్నాయని, వీటిలో తమ్మిలేరు 1199 స్వేర్ కిలోమీటర్లు క్యాచ్ మెంట్ ఏరియా ఉండగా ఖమ్మం జిల్లా బేతుపల్లి, తొంబూరు దగ్గర నీరు నిండగా అక్కడి నుంచి తమ్మిలేరు 35 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తూ తమ్మిలేరు రిజర్వాయర్ కు చేరుకుంటుందని వివరించారు. అక్కడి నుంచి 55 కిలో మీటర్ల ప్రవాహంగా ఏలూరు చేరి ఏలూరు నుంచి ఈస్ట్, వెస్ట్ తమ్మిలేరు రెండుగా విడిపోయి కొల్లేరు మీదుగా ఉప్పుటేరులో కలుస్తుందని ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, ఏలూరు, దెందులూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి , జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, నగర మేయర్ షేక్ నూర్జాహాన్ తదితరులు ఉన్నారు.



## బీజేపీలో చేరండి దేశ ప్రగతికి తోడ్పడండి
### - జిల్లా బీజేపీ నాయకుడు వెంకటరెడ్డి

తణుకు – సెప్టెంబర్ ( ప్రభాత వార్త ): భారతీయ జనతా పార్టీ లో చేరి దేశ ప్రగతికి తోడ్పడాలని జిల్లా బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా పరిపాలన ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు ప్రజలు ఆకర్షితులై పౌరులు బిజెపి పార్టీ సభ్యత్వాలు తీసుకుంటున్నారని పశ్చిమగోదావరి జిల్లా బిజెపి సభ్యత ప్రముఖ్ కొప్పూరి వెంకటరెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం తణుకు స్థానిక వెంకటేశ్వర థియేటర్ సమీపంలో గల వినాయకుని గుడి వద్ద తణుకు పట్టణ బిజెపి సభ్యత ప్రముఖ్ లు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ ఆధ్వర్యంలో జరిగిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ,సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ్ కొప్పూరి వెంకటరెడ్డి ,తణుకు నియోజకవర్గ కన్వీనర్ అయినంపూడి శ్రీదేవి లు పాల్గొని మాట్లాడారు. బీజేపీ సభ్యత్వ నమోదు ఎందుకు తీసుకోవాలో తెలియజేసే కరపత్రాన్ని విడుదల చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు,ప్రధాని నరేంద్ర మోదీ సువరిపాలనకు ఆకర్షితులై వలువురు పార్టీలో చేరుతున్నారన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రతీ ఒక్కరూ బీజేపీ సభ్యత్వాన్ని తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సాధారణ సభ్యత్వం తీసుకున్నవ్యక్తి నాయకులకు సభ్యత్ ఐడి కార్డులు ను జిల్లా బిజెపి సభ్యత ప్రముఖ్ వెంకటరెడ్డి అందజేసినారు ,ఈ కార్యక్రమంలో బొల్లాడ నాగరాజు, రాసాబత్తుల అనుకుమార్ , కామర్సు కిరణ్మయి పట్టణ అధ్యక్షులు పెదమల్లు అవినాష్ కాంత్ ,యువ మోర్చ పట్టణ కార్యదర్శి కసిరెడ్డి మణిదీప్, బీజేపీ పట్టణ కార్యదర్శి,సభ్యత్వ నమోదు ప్రముఖ్ బుద్దాల రాజ్యలక్ష్మి ,ఎస్సి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బి. మురళీకృష్ణ,సభ్యత్వ నమోదు కో కన్వీనర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విరాళాల వెల్లువ
### - ఎమ్మెల్యే ఆరిమిల్లి ఆధ్వర్యంలో ఒక్కరోజులో 11 లక్షల సహాయం అందజేత

తణుకు ( ప్రభాతవార్త): విజయవాడ వరద బాధితులకు అండగా నిలుస్తూ తణుకు నియోజకవర్గం నుండి విరాళాలు వెల్లువెత్తాయి. స్వచ్ఛంద సంస్థలతో పాటు సామాన్యులు కూడా ముందుకు వచ్చి తమకు తోచిన సహాయాన్ని వివిధ రకాలుగా స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కార్యాలయంలో అందజేస్తున్నారు. బుధవారం సైతం వివిధ వ్యాపారస్తులు , ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద మనసుతో వారు.ముందుకు వచ్చి తమవంతు సహాయాన్ని అందించడం అభినందనీయమని తణుకు శాసన సభ్యులు శ్రీ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. విపత్తుల సమయంలో తణుకు ప్రజలు ముందుంటారని , విరాళాల తో పాటు అనేక మంది దాతలు స్వయంగా విజయవాడ వెళ్లి నిత్యావసర వస్తువులు, ఆహారం , దుప్పట్లు లాంటివి అందించి ప్రభుత్వం పాటు గా అండగా నిలబడటం హర్షణీయమని కొనియాడారు. దీనిలో భాగంగా అమెరికా లో ఉంటున్న ఎన్నారై బోళ్ళ శ్రీనివాస్ , బోళ్ళ రమేష్ సోదరులు 1,00,000, తణుకు పెట్రోల్ బంకు అసోసియేషన్ వారు 1,50,000, తణుకు హోటల్స్ అసోసియేషన్ తరుపున 1,00,000, డాక్టర్ భోగవల్లి వెంకట్రావు 1,00,000, వేల్పూరు గ్రామానికి చెందిన పోలేపల్లి సూర్యచంద్రరావు దంపతులు 1,00,000, తణుకు అఫీషియల్స్ క్లబ్ నుంచి 1,00,000, డాక్టర్ దొమ్మేటి సుధాకర్ 10,000, దంగేటి శ్రీనివాసరావు 5000, యలమర్తి శ్రీనివాసరావు 5116, కంటిపూడి రాంబాబు గారు 20,000, గుర్రం నారాయణ రావు, 10,000 అందించారని తెలిపారు. శ్రీకరి ఎమ్మారై స్కానింగ్ సెంటర్ 50,000, శ్రీకరి డయాగ్నోసిస్ 50,000, స్వాతి ఆర్చ్ వెల్డింగ్ 5,000, , బోడపాటి నారాయణ రాజు 10,000, సింహాద్రి వెంకట రత్నం 10,000, పులి ఆంజనేయులు 25,000, కాపకాయల వెంకటేశ్వరరావు 5,000, , శ్రీను గోపాలం 10,000, 22 వ వార్డ్ వినాయక కమిటీ 10,000, నిషా ఫౌండేషన్ 1,00,000, ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మరియు యాజమాన్యం 1,00,000, వెరసి మొత్తం 10 లక్షల 75 వేల నూట పదహారు రూపాయిల మొత్తంను వరద బాదితుల సహాయార్థం క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ కార్యాలయంలో అందించారనీ ఆరిమిల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.



నరసాపురం 25 వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ వార్డులో పరిస్థితులను పరిశీలించారు. ప్రభాతవార్త నరసాపురం

## లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి




పోడూరు(ఆచంట ),సెప్టెంబర్–11, ప్రభాతవార్త: లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపుకు సంబంధించి ఎలాంటి పరిస్థితులు ఎదురైన ఎదుర్కోవడానికి అధికారి యంత్రాగం సిద్ధంగ్గా ఉండాలని పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆచంట మండలం కరుగోరుమిల్లి, అయోధ్యలంక, మర్రిమూల లంక గ్రామాలను పర్యటించి లంక వాసులతో మాట్లాడి జిల్లా జాయింటు కలెక్టరు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ మన జిల్లాకు వర్షం పాతం తక్కువ నమోదు అయినా ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలు వలన మనకు వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందన్నారు. లంక గ్రామాల ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. రెవిన్యూ, పోలీసు, పశుసంవర్ధక, మత్స్య, అగ్నిమాపక దళ, విద్యుత్తు, పంచాయతీ రాజ్ తదితర శాఖలు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే మకాం వేయ్యాలన్నారు. పరిస్థితి చేయిదాటి వరదనీరు ఇంటికి చేరే లోపుగా అందరు తప్పనిసరిగా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. అవసరమైన పడవలు, వాహనాలు సరిపడినన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలు అన్ని పూర్తి మౌలిక సదుపాయాలతో సిద్ధం చేయాలన్నారు. ఒక్కొక్క పునరావస కేంద్రానికి బియ్యం, నిత్యవసర సరుకులు, గ్యాస్, పాలు, మంచినీరు, తదితర సామాగ్రి అందుకు తగ్గట్టుగా సిబ్బందిని నియమించడానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అయోధ్యలంక, మర్రిమూల లంక అంగన్వాడి సెంటరును పరిశీలించి, హాజరు ప్రకారం ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి సెంటరు నుండి ఒక్క ఫిర్యాదు రాకూడదని, వస్తే చర్యలు తప్పవని జిల్లా జాయింటు కలెక్టరు సూచించారు. మర్రిమూల లంకలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి అన్ని రకాల మందులు ఉన్నాయో లేదో పరిశీలించారు. తప్పనిసరిగా పాము కాటు, కుక్క కాటు, తదితర అత్యవసర మందులు తప్పనిసరిగా ఉండాలన్నారు. లంకవాసులు అర్థరాత్రి వచ్చినా చక్కని వైద్య సేవలు, అవసరమైన మందులు అందజేయాలన్నారు. రోజుకు ఎంతమంది వస్తున్నారు, ఏ వ్యాధులతో వస్తున్నారని ఆరా తీశారు. ఎప్పటి కప్పుడు మందులు స్టాకును చూసుకుని అవసరమైన మందులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి తెచ్చు కోవాలన్నారు.ఎటువంటి ఫిర్యాదు వచ్చినా శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా జాయింటు కలెక్టరు హెచ్చరించారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డియస్ పి యన్.బి.యం.మురళీ కృష్ణ,ఇంచార్చి తహాశీల్దారు డి.సుగుణ సంధ్య, యంపిడివో పి.నరసింహా ప్రసాదు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు సి.హెచ్. వెంకటేశ్వర రావు, మండల మత్స్య శాఖ అధికారి ఏ.డి.ఏడుకొండలు, మండల వివిధ శాఖలు అధికారులు, గ్రామ సర్పంచి కడలి కృష్ణవేణి వెంకట రెడ్డి, రెవిన్యూ, పోలీసు, సచివాలయ సిబ్బంది, లంక గ్రామాల నాయకులు, లంకవాసులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.

## ట్రిపుల్ ఐటి రిజిస్ట్రార్ గా అమరేంద్ర కుమార్



నూజివీడు, సెప్టెంబరు11 ప్రభాతవార్త: ఆర్జియూకేటి రిజిస్టర్ గా , ఆర్కే వ్యాలీ ఇడుపులపాయ క్యాంపస్ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సంద్రను , రిజిస్ట్రార్ గా బుధవారం వైస్ ఛాన్సలర్ విజయ్ కుమార్ నియమించారు. ఈయన 2016లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా చేరి 2021 వ సంవత్సరంలో ప్రొఫెసర్ గా పదోన్నతి పొందారు. ఇడుపులపాయ ( ఆర్కే వ్యాలీ) క్యాంపస్ లో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గాను పరిపాలనాధికారి , డైరెక్టర్ గా కూడా పని చేశారు. అదేవిధంగా యూ జి –2024 అడ్మిషన్ కన్వీనర్ గా కూడా వ్యవహరించారు. ప్రఖ్యాత కంపెనీలైన ఎల్. అండ్ .టి, జి.ఎం.ఆర్ , హెచ్ .బి .ఎస్ సంస్థలలో రోడ్ డిజైన్ ఎక్స్పర్ట్ గా వ్యవహరించారు. ఆయనను రిజిస్టార్ గా నియమించడం పట్ల శ్రీకాకుళం, నూజివీడు, ఒంగోలు, ఇడుపులపాయ 4 క్యాంపస్ల అధికారులు ,అధ్యాపకులు ,ఇతర అధ్యాపకేతర ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రా ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ పంపిణీ



ఆగిరిపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం "గ్రా" (గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్) నాలుగవ వార్షికోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో జిల్లా చైర్మన్ నంజం రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన రోగులకు, వైద్య సిబ్బందికి పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రా జాతీయ ప్రధాన కార్యదర్శి పత్తిపాటి సురేష్ కుమార్ పాల్గొని, సంస్థ కార్యకలాపాలనుద్దేశించి మాట్లాడుతూ గ్రా వ్యవస్థాపక అధ్యక్షులు కాసల కోనయ్య ఆదేశాలనుసారం అన్ని రాష్ట్రాలలో గ్రా వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద రాధా రైస్ మిల్ యజమాని తవ్వా మురళీధర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వైద్యురాలు నజ్మా, కోస్తా ఆంధ్ర రీజనల్ లీగల్ అడ్వైజర్ రానిమేకల సత్యనారాయణ, రీజనల్ మీడియా చైర్మెన్ ఎస్. ఎస్. బాబు, జిల్లా సలహాదారుడు ముసునూరి సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి పలగాని వెంకట కోటేశ్వరరావు, జిల్లా ఎంప్లాయిస్ వింగ్ చైర్మన్ తాడిశెట్టి నారాయణ, జిల్లా బీసీ సెల్ చైర్మన్ మొగసాటి శివశంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతికి సంతాపం

కామవరపుకోట, జూన్ 8, ప్రభాతవార్త : ఈనాడు సంస్థల అధిపతి చెరుకూరి రామోజీరావు మృతి తీరని లోటని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ అన్నారు. శనివారం కామవరపుకోట సొసైటీ పెట్రోల్ బంక్ వద్ద సంతాప సభను ఏర్పాటు చేశారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈనాడు సంస్థల ద్వారా ఎంతోమందికి జీవనోపాధిని కల్పించిన రామోజీరావు మృతి బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఘంటా మాధవరావు, ఘంటా సత్యంబాబు, పసుమర్తి పార్థసారధి, కంఠమనేని అంజి



మూర్తి, కొయ్యకూర వెంకటేష్, నన్నా హరిచంద్ర, పొన్ను పోయిన సురేష్, పరస శ్రీను, తెదేపా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మృతి

అత్తిలి ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం మృతి చెందినట్లు తణుకు పట్టణ ఎస్సై కె.చంద్రశేఖర్ తెలిపారు. గతేడాది సెప్టెంబరు 14న తణుకు శర్మిష్ట సెంటర్ జాతీయ రహదారిపై మోటారు సైకిల్పై వెళుతున్న మార్లపూడి రాజు (45), చదలవాడ ప్రేమ్కుమార్లను కారు ఢీకొట్టడంతో ప్రేమ్కుమార్ ఘటనా స్థలంలోనే మృతి చెందారు. అయితే అప్పట్లో తీవ్రగాయాలు కావడంతో రాజును ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా శస్త్రచికిత్స చేశారు. అప్పటి నుంచి మంచానికే పరిమితమైన రాజు మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.



నరసాపురం మండలం మల్లవరం లంకలో పర్యటించి మంచినీటి పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్. ప్రభాతవార్త నరసాపురం రూరల్

## అంగన్వాడీ లో పోషకాహార మహోత్సవం.

ఉండి. సెప్టెంబర్11. ప్రభాతవార్త.: మండల పరిధిలోని పాముల పర్రు గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవం బుధవారం జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ లు వై. జయ కే. వెంకటలక్ష్మి గ్రామ సర్పంచ్ కేశన శాంతి కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర్ బాలికలు బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటేనే తల్లి, పిల్ల గర్భిణీలకు శ్రేష్ట కారం అన్నారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీరు తాగడమే కాకుండా పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలన్నారు. దోమలు ఈగలు ద్వారా వ్యాధులు సంక్రమిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి నివారణకు పారిశుధ్యం మెరుగుదలకు పంచాయతీ సిబ్బంది తగు చర్యలు చేపట్టారన్నారు. అనంతరం బాలికలకు, కిశోర బాలికలకు క్విజ్ పోటీలు,




వక్రత్వం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన బాలికలకు కిశోర బాలికలకు సూపర్వైజర్, గ్రామ సర్పంచ్, వెంకట నాగ లక్ష్మి, శాంతి కుమారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అంగనవాడి కేంద్రంలో పంపిణీకి సిద్ధంగా ఉంచిన పౌష్టిక ఆహారాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ వర్రె పెద వీర రాఘవులు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. ఎల్. లక్ష్మి ఏ.ఎన్.ఎం. జయమణి, ఆశా వర్కర్స్ యేసుమని అంగన్వాడీ టీచర్స్ మంగిన వెంకటలక్ష్మి ,బుద్ధన నాగమణి, బద్దాని జ్యోతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి గణపతి యూత్ ఆధ్వర్యంలో అన్న సమరాధన

జీలుగుమిల్లి, సెప్టెంబర్–11, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి రామన్నపాలెం శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో గణపతి పంచరాత్ర ఉత్సవాలలో భాగంగా బుధవారం మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము విచ్చేశారు. వీరికి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రేపు జరగబోయే నిమజ్జన కార్యక్రమం లో గ్రామస్తులు అందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు కోల మధు, జనసెన నాయకులు గ్రామ పెద్దలు, వినాయక మండపాల గణేష్ యూత్ సభ్యులు,



రామన్నపాలెం యూత్, భక్తులు, గ్రామస్తులు, వర్తక సంఘాలు, గౌడ్ యూత్, తాటియాకులగూడెం యూత్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తినాలి

పోడూరు, సెప్టెంబర్–11, ప్రభాతవార్త: మండలంలోని కవిటం పెంకుళ్ల పాలెం అంగన్వాడీ కేంద్రం నందు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించినట్లు జిన్నూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. హేమ తులసి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, తల్లులు పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతిరోజు చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పు, పాలు పదార్థాలు ఉండేలా చూసుకోవాలన్నారు. రక్తహీనతకు గురి కాకుండా ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రం లో అందించే బాల సంజీవని కిట్టును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం జ్వరాలు ప్రబలుతున్న కారణంగా ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు సుజాత, ఆశ కుమారి, అంగన్వాడి సహాయకురాలు పూర్ణిమ, గర్భిణీలు,




బాలింతలు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న మంత్రి రమానాయుడు,

పోడూరు, సెప్టెంబర్–11, ప్రభాతవార్త: పోడూరు మండలం వేడంగిపాలెం గ్రామ ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న కర్ణి ఇందిర, నాగబాబు లకు ధర్మారావు ఫౌండేషన్ 20 సిమెంట్ బస్తాలను అందించింది. ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి నిమ్మల రామానాయుడు ను నిరుపేద కుటుంబానికి చెందిన ఆ ఇరువురు కలిసి తమకు ఇల్లు లేదని, కనీసం రేకుల షెడ్డు ఏర్పాటుకు అవసరమైన గోడల నిర్మాణానికి సిమెంట్ బస్తాలు ఇప్పించాలని కోరగా తప్పకుండా చేస్తానంటూ హామీ ఇచ్చారు. అందులో భాగంగానే బుధవారం సిమెంటు బస్తాలు ఫౌండేషన్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పెద్దలు మాట్లాడుతూ నీటిపారుదల శాఖ మంత్రిగా రామానాయుడు ఓ పక్క బుడమేరు గండ్ల పూడిక పనుల్లో రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. మరోపక్క ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా సిమెంట్ బస్తాలను పంపడం ఆయన సేవా గుణానికి నిదర్శనం అన్నారు. ఇటువంటి ప్రజానాయకుడు ఉండడం పాలకొల్లు నియోజకవర్గ ప్రజల అదృష్టమని అందుకు కృతజ్ఞతలు



వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీసాల సత్యనారాయణ, దుసనపూడి దొరబాబు(ఎంపిటీసీ), లంకలపాల్లి రవీంద్ర ప్రసాద్, లంకలపల్లి గంటయ్యానాయుడు, గుడాల ప్రసాద్, కుక్కల మునీంద్రా, గుడాల నారాయణరావు, కోటి మధుసూదనరావు, జక్కంపూడి జయరాం, ఈలపకుర్తి బుజ్జి, పూతినీడి రంగారావు, లంకాలపల్లి సాయి, ఫౌండేషన్ సభ్యులు పీతల శ్రీనివాస్, మేడిశెట్టి కేశవ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నవరాత్రుల ఉత్సవాలు

చాట్రాయి, సెప్టెంబర్11,ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో అన్ని గ్రామాలలో వాడ వాడలా వినాయక నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలో వినాయకుడి మండపాలను విద్యుత్ అలంకరణతో పాటు వివిధ రకాల పూలమాలలతోమండపాలను తీర్చిదిద్దారు. మండలంలో ప్రతి గ్రామంలో మూడు నుండి ఆరు వరకు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు గావించారు. వినాయక చవితి ప్రారంభమై ఐదు రోజులు పూర్తి కావడంతో కొన్ని గ్రామాలలో వినాయకుడి విగ్రహాలు నిమజ్జనానికి సిద్ధం చేయగా చాలా చోట్ల అన్నదాన కార్యక్రమం భారీగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అన్నదానంలో ఊరేగింపులో పాల్గొనడంతో గ్రామాలలో కోలాహల వాతావరణం నెలకొంది. ఆరుగొలను పేటలో బిసి బజారులో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద మాజీ ఉప సర్పంచ్ పానుగల్ల కోటేశ్వరరావు దంపతులు మరికొందరు కలిసి పూజలో నిర్వహించారు.మండలంలో ఏర్పాటు చేసిన



వినాయక మండపాలను చాట్రాయి ఎస్.ఐ రామకృష్ణ ప్రతి గ్రామం తిరిగి పరిశీలన చేసి అనుమతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద ఎలాంటి గలాటా లేకుండా భక్తి భావంతో పూజలు నిర్వహించాలని నిర్వాహకులకు ఆయన తెలియ చెప్పారు. అంతేకాకుండా నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చాట్రా ఎస్సై నిర్వాహకులకు వివరించారు. నిమజ్జన సమయాన్ని పోలీసులకు తెలియజేయాలని తద్వారా తగు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. చెరువుల్లో నీరు అధికంగా ఉన్నందున లోపలికి ఎవరు దిగరాదని చీకటి పడకముందే నిమజ్జన కార్యక్రమం ముగించి ఇంటికి చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గోధుమ త్రాచు హల్చల్

జీలుగుమిల్లి, సెప్టెంబర్–11, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి పాత సినిమాహాల్ సమీపంలోని ఒక దుకాణంలో బుధవారం గోధుమ త్రాచు హల్ చల్ చేసింది. సమీపంలో ఉన్న షాప్ యజమానులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే జంగారెడ్డిగూడెం స్నేక్ సేవియర్ సొసైటీ నిర్వాహకులు చదలవాడ క్రాంతికి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న క్రాంతి దుకాణంలో దాకొని ఉన్న గోధుమ త్రాచుపామును ఎటువంటి హానీ తలపెట్టకుండా బంధించారు. పట్టుకున్న గోధుమ త్రాచుపాము ఆరడుగుల ఉందని దాని వయస్సు సుమారుగా 15 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. పాములు కనపడిన వెంటనే ఎవరూ కంగారు పడి వాటికి హానీ చేయవద్దని క్రాంతి తెలిపారు. మాకు సమాచారం ఇచ్చినట్లయితే పాముకి, మనుషులకు ఎలాంటి హానీ లేకుండా వాటిని పట్టుకొంటామని తెలిపారు. ప్రస్తుతం



జీలుగుమిల్లి లో పట్టుకున్న గోధుమ త్రాచుపాముని తెలిపారు. దీనిని సమీపంలోని అడవులలో వదిలిపెట్టనున్నట్లు తెలిపారు. తాను ఇప్పటివరకు సుమారుగా 15 వేల వరకు పాములను వాటిని ఎటువంటి హానీ తలపెట్టకుండా పట్టుకుని అడవులలో వదిలినట్లు తెలిపారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం

పెనుమంట్ర, సెప్టెంబర్–11, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు జెడ్ వంతెన దగ్గర రామాలయం దగ్గర వినాయక చవితి సందర్భంగా చిన్న పిల్లలు మట్టి ప్రతిమలుతో బుధవారం భారీ ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపులో ఎవరి ప్రతిమలు వారే ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేసుకునే ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం బాలలకు లాటరీ తీసి బహుమతులు అందజేశారు. శ్రీనివాసుల విజయగోపాల చార్యులుచే పూజల నిర్యహించారు. నిమజ్జనం అనంతరం భారీ అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లిడి రామ రెడ్డి దంపతులు, కర్రి అచ్చుత రామ రెడ్డి దంపతులు కమిటీ సభ్యులు తదితరులు పోలోన్నారు.



# డ్రైనేజీ సౌకర్యం లేక గ్రామాలలో ఇక్కట్లు

చాట్రాయి, సెప్టెంబర్ 11 , ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో అనేక గ్రామాలలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో వర్షపు నీరు బయటకు వెళ్లక రోడ్డు మీది నిల్వ ఉండటంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. మురికి నీరులోనే ప్రయాణం సాగిస్తూ అనేక రకాలైన వ్యాధులకు గురి అవుతున్నారు. మండలంలో ఆరుగొలనుపేట, జనార్ధన వరం, చిత్తపూరు, తుమ్మ గూడెం, పోలవరం, చాట్రాయి దాదాపుగా అన్ని పంచాయతీ పరిధిలో ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఉపాధి హామీ ద్వారా కచ్చ డ్రైన్లు మంజూరు ఇవ్వాలని ఆయా గ్రామాల సర్పంచులు ఉపాధి హామీ పథకం ఏపీఓను అడిగినప్పటికీ ఎప్పటికప్పుడు అంచనాలు తయారు చేస్తున్నారని చెప్పటం తప్ప పనులు మాత్రం చేసిన దాఖలాలు లేవు. ఉపాధి హామీ పథకం ద్వారా అనేక రకాలైన పనులు చేయించుకోవచ్చు అని ఏలూరు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాము ఇటీవల చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం లో చెప్పారు. కానీ చాట్రాయి మండలంలో మాత్రం ఎటువంటి పనులు జరగకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటి ముందు మురికి నీరు ఉండటంవల్ల దోమల బెడద అధికమైందని దీనివల్ల జ్వరాలు, కలరా మలేరియా డెంగ్యూ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ప్రజలు బోరున వినిపిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలో ప్రారంభం కావడంతో పాఠశాలకు



వెళ్తున్న పిల్లలు కూడా మురికి నీటిలోనే నడిచి వెళ్లాల్సి వస్తుందని ప్రజలు తెలియజేస్తున్నారు. గ్రామాలలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# పోషక మహామాసోత్సవాలు.



అత్తిలి – సెప్టెంబర్ 11 ( ప్రభాత వార్త ): గర్భిణీలు , బాలింతలు తప్పని సరిగా పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ మంచిలి సెక్టార్ పర్యవేక్షకురాలు పి . మహాలక్ష్మి అన్నారు. ఉనికిలి , ఆరవల్లి గ్రామాలలో గల అంగన్వాడీ కేంద్రాలలో పోషక మహా మాసోత్సవాన్ని నిర్వహించారు. బాలామృతం ప్రాధాన్యతను తెలిపారు. పిల్లల ఎదుగుదలకు ఎటువంటి ఆహారం ఇవ్వాలో తల్లులకు అవగాహన కల్పించారు. పిహెచ్ ఎన్ సుస్వర్ణ అంగన్వాడీ కార్యకర్తలు ఉండ్రాజవరపు రాణి , సంధి విజయ, వి ఎల్ ఎన్ కుమారి , ఆశా వర్కర్స్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టాలి



అత్తిలి – సెప్టెంబర్ 11 ( ప్రభాత వార్త ): బాల్య వివాహాలను అరికట్టాలని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం. శ్రీదేవి అన్నారు. అత్తిలి మండలం వరిగేడు గ్రామం లో పౌష్టికాహార మాసోత్సవాన్ని నిర్వహించారు. కుటుంబం లో స్త్రీ పాత్రను వివరించారు. ఎం ఎస్ కె సత్యశ్రీ, ప్రధానోపాధ్యాయిని రాధిక, ఏ ఎన్ ఎం. రత్నకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు కె. మీనా కుమారి, బేబీ, జి. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తీసుకోండి రక్తహీనతను నిర్మూలించుకోండి.

## అంగనవాడి సూపర్వైజర్స్ మేరీ, నిర్మల పిలుపు.

ఉండి. సెప్టెంబర్11 ప్రభాతవార్త.: పోషక విలువలు ఉన్న పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నిర్మూలించుకోవచ్చు అని అంగన్వాడి సూపర్వైజర్ పి. మేరీ, వి. నిర్మల అన్నారు. ఐసిడిఎస్ ఆకువీడు ప్రాజెక్టు పరిధిలోని మండల కేంద్రమైన ఉండి కాపుల పేటలో ఉన్న అంగన్వాడి కేంద్రం 100 లో మహాదేవపట్నం గ్రామపంచాయతీ కార్యాలయం పౌష్టికాహార మహొత్సవం బుధవారం జరిగింది. ఈ పౌష్టి ఆహార మహొత్సవానికి ముఖ్య అతిథులుగా అంగనవాడి సూపర్వైజర్స్ పి. మేరీ, వి నిర్మల హాజరై మాట్లాడారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భిణీలు బాలింతలు రక్తహీనతను నిర్మూలించుకోవచ్చు అన్నారు. బలమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన పిల్లలు పుడతారన్నారు. బాలింతలు గర్భిణీ స్త్రీలు కిశోర బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళలు ఆరోగ్యకరంగా ఉంటే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చు అన్నారు. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులకు పిల్లలకు పెట్టే ఆహారంపై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో అందించే బాలమృతం ఎలా వినియోగించాలో దానిపై కూడా అవగాహన



కల్పించారు. అనంతరం పిల్లలకు క్విజ్ పోటీలు, వక్తృతం పోటీలు, నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. బాలింతలకు, బాలికలకు, గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారాన్ని కేంద్రాల లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ విజయ, గడి కుసుమ, మేరీ, అన్నపూర్ణ, విజయలక్ష్మి, పంచాయతీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భీమవరంలో మానవత్వంతో కూడిన దాతృత్వం ఎక్కువ

## కమిషనర్ రామచంద్రరెడ్డి

భీమవరం సెప్టెంబర్ 11 ప్రభతవార్త : భీమవరం పట్టణంలో మానవత్వంతో కూడిన దాతృత్వం ఎక్కువ అని మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఎల్ జిల్లా రెడ్ క్రాస్ సంస్థ సౌజన్యంతో పీఎస్ఎం బాలికొన్నత పాఠశాలకు టార్పాలిన్స్ అందించే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు పెద్ద పీట వేసాయని, ప్రభుత్వ పాఠశాలకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నా స్వచ్ఛంద సంస్థలు కూడా సౌకర్యాలు కల్పించడం గొప్ప విశేషమని అన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఒక స్ఫూర్తి అని, విద్యార్థులు కింద కూర్చోకుండా టార్పాలిన్స్ అందించడం విశేషమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారిని ఈ స్కూల్ టార్పాలిన్స్ కావాలని కోరడం జరిగిందని, వారు 6 విలువైన టార్పాలిన్స్ అందించారని, మరో 10 ఇవ్వడానికి సుముఖత



తెలిపారని అన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఎంవి రామబద్రిరాజు, సభ్యులు గోపిశెట్టి మురళీకృష్ణ, స్కూల్ హెచ్ఎం వారణాసి రాధాకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుడు నిమజ్జనం

పెనుమంట్ర, సెప్టెంబర్–11, ప్రభాతవార్త: మండలంలో మార్టేరు జెడ్ బ్రిడ్జి వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి చవితి మహొత్సవాలు ఐదవ రోజు 108 మంది విద్యార్థిని విద్యార్థులచే మట్టితో చేసిన వినాయక ప్రతిమ స్వయంగా పూజలు చేసుకుని నిమజ్జనం చేశారు. అంతకు మల్లిడి రాజారెడ్డి శ్రీమతి రాజేశ్వరి దంపతులచే శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఊరేగింపు మహొత్సవం ఘనంగా నిర్వహించారు. మహొత్సవంలో మహిళలు ఆకుపచ్చ రంగు చీర, మగవారి తెలుపు రంగు డ్రెస్ ధరించి ప్రత్యేక ఆకర్షణగా కనిపించారు. శ్రీ స్వామివారిని జెడ్ బ్రిడ్జి వద్ద నుండి ఊరేగింపు ప్రారంభమై మార్టేరు సెంటర్ మీదుగా పెద్ద వీధి, వెలగల వారి వీధి మీదుగా జడ్ బ్రిడ్జి వద్ద కాలువలో నిమజ్జనం నిర్వహించారు. అనంతరం డ్రా–లో గెలుపొందిన పిల్లలకు, పెద్దలకు . బహుమతులు అందించారు. అనంతరం అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమం మొత్తం హనుమాన్ యువజన సేవా సంఘం (మార్టేరు) కర్రి అచ్యుతరామ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.



# గాంధీజీ అహింస ప్రతి ఘటనే భారతదేశం

## క్విట్ ఇండియా స్థూపం వద్ద గాంధీజీ సత్యాగ్రహానికి 118వ సంవత్సరం

భీమవరం సెప్టెంబర్ 11 ప్రభతవార్త : మహాత్మాగాంధీ సత్యాగ్రహాలే ఆనాటి ఉద్యమాలకు వాడవాడలా స్ఫూర్తినిచ్చాయని, అగ్ర రాజ్యమైన అమెరికా దేశ నాయకులు మార్టెన్ లూథరన్ కింగ్ గాంధీజీ సత్యాగ్రహానికి ప్రభావితమైయ్యారని జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి జేమ్స్, కే సత్యనారాయణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా సర్వోదయ మండలి సంయుక్త ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్థూపం వద్ద మహాత్మా గాంధీ దక్షిణఆఫ్రికాలో సత్యాగ్రహం ప్రారంభించిన దినోత్సవాన్ని నిర్వహించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గాంధీజీ అహింస ప్రతి ఘటనే భారతదేశమని, గాంధీజీ పిలుపు మేరకు భీమవరం తాలూకాలో అనేక సత్యాగ్రహాలు త్యాగాలు చేశారని, అదే బాటలో క్విట్ ఇండియా స్థూపం నిర్మించారని, సుందరమైన అమర వీరుల స్మృతి వనంగా నిర్మాణాలు చేపట్టామని, దీనికి స్పందించి పొత్తూరి బాపిరాజు, కలిగొట్ల గోపాల శర్మ, చినమిల్లి వెంకట రాయుడు, ఎస్టివో అల్లూరి రవివర్మ, గొట్టుముక్కల రామంజలి దేవి లు కలిసి మొత్తం రూ 40 వేలు అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఇందుకూరి ప్రసాద్ రాజు, మానవతా సంస్థ గౌరవాధ్యక్షులు బుద్దరాజు వేంకటపతి రాజు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : యల్ ఐ సి వారి 68 వ వారోత్సవాల్లో భాగంగా జరిగిన వివిధ రకాల పోటీల్లో జంగారెడ్డిగూడెం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన విద్యార్థులు బహుమతులు గెలుచుకొని అందరి మన్ననలు పొందారు.ఈ సందర్భంగా ప్రతిభ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన అభినందన సభలో విజేతలను ఘనంగా అభినందించారు.వ్యాసరచన పోటీలో 8వ తరగతికి చెందిన ఏ ఎల్ ఎస్ వైష్ణవి ప్రథమ బహుమతిని గెలుచుకున్నది. ఇదే వ్యాసరచనలో కె. డింపుల్ ప్రత్యేక బహుమతిని గెలుచుకున్నది. చిత్రలేఖనం పోటీలో ఏడవ తరగతికి చెందిన విద్యార్థి కే. సత్య ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నాడు. ప్రిన్సిపాల్ సరోజ రెడ్డి,డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి అకడమిక్ డైరెక్టర్స్ సుభాష్



రెడ్డిమరియు సింధుషారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో ఆరోగ్య సమాజం



నిడమర్రుప్రభాతవార్త : నిడమర్రు మండలం మందలపర్రు అంగనవాడి కేంద్రం2లో భీమడోలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.రూప అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా భీమడోలు సిడిపిఓ కె విజయలక్ష్మి పాల్గొన్నారు సిడిపిఓ మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రతిరోజు తీసుకోవలసిన ఆహారంపై అవగాహన నెలలు నిండిన తరువతి గర్భవతి నీరసంగా ఉన్నచో డాక్టర్ సలహాలు తీసుకొని వారి సూచనల ప్రకారం పాటించాలన్నారు సూపర్వైజర్ మాట్లాడుతూ పుట్టిన ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలుతో పాటు అదనపు ఆహారం పెట్టాలని తల్లిపాలు కూడా కొనసాగించాలన్నారు సలహాలు చూసనాలి ఇచ్చారు ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు ఏఎన్ఎం ఆశా వర్కర్ గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు

# నిమజ్జనాలు ప్రశాంతంగా జరగాలి - ఎమ్మెల్యే చిర్రి

జీలుగుమిల్లి, సెప్టెంబర్–11, ప్రభాతవార్త: మండలంలో చవితి సందర్భంగా జరిగే గణేష్ నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన ఇంటి వద్ద ఈ సందర్భంగా మాట్లాడుతూ .విభజనజనాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు చోటు ఇవ్వకుండా నిమజ్జనాలు సజావుగా సాగాలన్నారు. నిమజ్జనం సమయంలో ఆయా కమిటీలు ఎలాంటి ప్రమాదాలు, అపసృతులు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



# పోషకాహార మాసోత్సవాలు



పెనుమంట్ర, సెప్టెంబర్–11, ప్రభాతవార్త: మండలంలోని ఆలమూరు కోమటి చెరువు, జుత్తిగ–03, మార్టేరు–02 అంగన్వాడి కేంద్రాలు నందు పోషక ఆహార మాసోత్సవాలు నిర్వహించినట్లు సీడీపీవో అంగర కృష్ణ కుమారి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు సమతుల్య ఆహారం, పోషకాహారం యొక్క ప్రాధాన్యత గురించి వివరించినట్లు తెలిపారు.

# పోషకాహార మాసోత్సవాలు



జీలుగుమిల్లి, సెప్టెంబర్–11, ప్రభాతవార్త: మండలంలోని ఆలమూరు కోమటి చెరువు, జుత్తిగ–03, మార్టేరు–02 అంగన్వాడి కేంద్రాలు నందు పోషక ఆహార మాసోత్సవాలు నిర్వహించినట్లు సీడీపీవో అంగర కృష్ణ కుమారి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు సమతుల్య ఆహారం, పోషకాహారం యొక్క ప్రాధాన్యత గురించి వివరించినట్లు తెలిపారు.




ఇంటి పనులు పూర్తయిన తర్వాత ఖాళీ దొరికితే చాలు చాలామంది టివి సీరియల్స్‌కో, మొబైల్‌కో అంకితమవుతారు. కానీ సుజాత ఆలోచనలు వేరు. సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు. సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకున్నారు. పెన్సిల్‌తో వివిధ పదార్థాలపై ఆకృతులు వేస్తూ.. వాటికి రంగులద్దుతూ 'ఔరా' అనిపిస్తున్నారు. దీనికోసం ఈమె ఏ శిక్షణా తీసుకోలేదు. యూట్యూబ్ వీడియోలూ చూడలేదు. మరెలా సాధ్యమైంది.

నడకుడిటి సుజాతది కృష్ణా జిల్లా యనమలకుదురు. భర్త ఆదిశేషవర్మ రవాణాశాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తుంటారు. సాధారణ గృహిణిగా ఉన్న ఆమెకు తానూ ప్రత్యేకంగా నిలబడాలనే కోరికైతే బలంగా ఉంది. నిత్యం పత్రికలు చదువుతుండేవారు. వాటిలో సూక్ష్మ చిత్రాల వచ్చిన కథనాలు సూజాతను బాగా ఆకట్టుకునేవి. ఈ క్రమంలోనే తానూ అలా ఎందుకు చేయకూడదనే 15 ఏళ్ల క్రితం ఆలోచన వచ్చింది.

# చిన్న రూపాలు.. పెద్ద విజయాలు !

అప్పటినుంచి నిరంతరం సాధన చేసేవారు. పక్షుల గుడ్లు, విత్తనాలు, పప్పు, మసాలా దినుసులు.. ఇలా అనిననటిపై చిత్రాలు గీసేవారు. ఓసారి సుజాత ఇల్లు శుభ్రం చేస్తుండగా నాలుగు బల్లి గుడ్లు దొరికాయి. వాటిలో మూడు ముట్టుకోగానేపగిలిపోయాయి. మిగలిన ఒక్కదానిపై పెన్సిల్‌తో భారత చిత్రపటాన్ని వేసి రంగులు అద్దారు. దానికి 2023 ఆగస్టులో తెలుగు బుక్ ఆఫ్ రికార్డు వచ్చింది అదే ఏడాది వివిధ రకాల విత్తనాలను సేకరించి వాటిని రంగులు అద్దారు. దానికి 2023 ఆగస్టులో తెలుగు బుక్ ఆఫ్ రికార్డు వచ్చింది. అదే ఏడాది వివిధ రకాల విత్తనాలను సేకరించి వాటికి రంగులద్ది..



ఇండియా మ్యాప్ ఆకృతిని తయారుచేశారు. దీనికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది. ఇటీవల టూత్‌పిక్‌ల మీద రాసిన వందేమాతం గేయానికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించారు. ఇటువంటి అవార్డులకు అప్లై చేసేందుకు తన ముగ్గురు కూతుళ్లు సహాయం చేస్తుంటారని సుజాత చెబుతున్నారు. ఏదైనా పండుగలు, స్నేహితుల పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలకు తానే స్వయంగా చిత్రాలు గీసి బహుమతిగా ఇస్తుంటారు. ఇవేకాకుండా పుచ్చ కాయలు, కందిపప్పు, పుట్నాల పప్పు, బాదంపప్పు వంటి వాటిపై 150 వరకు డిజైన్లువేశారు. ఇదండీ సుజాత కళాత్మక కథాకమామీషు. ❑

# వీటిని వేడినీళ్లలో కరిగించేయొచ్చు !



నెలసరిలో వినియోగించే ప్రతి శానిటరీ న్యాప్‌కిన్ మొదట చెత్తబుట్టకు చేరుతుంది. ఆపై పర్యావరణ కాలుష్యంలో భాగమై, పలు అనారోగ్యాలకూ కారణమ వుతుంది. ఇలా కాకూడదనుకుంది సారిక పాఠక్ కులకర్ణి. పర్యావరణానికి అనుకూలంగా, రసాయనరహితంగా, అలాగే వినియోగించిన తర్వాత తేలికగా నీటిలో కరిగిపోయేలా ప్యాడ్ రూపొందించాలను కుంది. దీనికోసం అధ్యయనం చేసింది. పలు పరిశోధనలూ చేపట్టింది. అలా 'క్రెసా' శానిటరీ న్యాప్‌కిన్ తయారీతో పర్యావరణ సమస్యకు చక్కటి పరిష్కారాన్నిస్తోంది.

సారికది పుణె. ఎమ్ఐటిలో మెకానికల్ ఇంజినీరింగ్ చేసింది. భర్తతో కలిసి అమెరికా వెళ్లి, ఫిలడెల్ఫియా విశ్వవిద్యాలయంలో ఇండస్ట్రియల్ డిజైనింగ్‌లో మాస్టర్స్‌లో చేరింది. అప్పుడే శానిటరీ న్యాప్‌కిన్‌ల మెరుగుదలపై యూనివర్సిటీ అందించిన ప్రాజెక్టుకు పనిచేసే అవకాశం దొరికిందీమెకు. 'ప్యాడ్స్‌ను వినియోగించిన తర్వాత వాటిని పారవేయడంలో నేనెదుర్కొన్న ఇబ్బందులు మిగతావారందరికీ ఉంటాయనే ఆలోచన నా మనసులో నిత్య ఉండేది. ఇది పర్యావరణానికెంతో చేటు చేస్తోందని, ప్రపంచస్థాయిలో ఈ సమస్య ఎంతో పెద్దదనీ తెలుసు. ఈ సమస్యకు ప్రత్యామ్నాయంగా ఏదైనా చేయాలను కునేదాన్ని. ప్రాజెక్టులో భాగంగా ఓ అంతర్జాతీయ ఫార్మా కంపెనీలో ప్యాంటీ లైనర్ రీడిజైన్ కూడా చేశా. చాలామంది నుంచి ప్రశంసలూ అందుకున్నా. ఆ తర్వాత చదువు పూర్తయింది. మహీంద్రా హినోడె, ఆక్వాఫైన్ కార్పొరేషన్‌వంటి సంస్థల్లో పనిచేసి పలు రకాల ఉత్పత్తులను డిజైన్ చేసిన అనుభవనాన్ని అందుకున్న తర్వాత ఇండియాకు తిరిగొచ్చానని చెబుతుందీమె.

**పరిశోధనలతో...** ప్యాడ్‌లను పారవేసే పాత, అపరిశుభ్రమైన పద్ధతికి ముగింపు పలకాలను కుంది సారిక. ప్యాడ్ తొలగించిన తర్వాత దాన్ని బయటకు పారవేయడానికి బదులు, స్నానాల గదిలోనే సులభంగా కరిగించే పద్ధతి కనిపెట్టాలనే ఆలోచన వచ్చిందీమెకు. అలాగే ప్యాడ్‌లు చేతి పర్సులో సులభంగా ఇమిడిపోయేలా ఉండాలనుకుంది. దాంతో పుణె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లోని బీహెచ్‌ఏయూ ఇన్‌స్టిట్యూట్‌ను సంప్రదించిందీమె. మహిళల ఆరోగ్యం, పర్యావరణాన్ని ప్రభావితం చేయగలిగేలా ఆలోచన ఉండడంతో ప్రభుత్వం నుంచి రూ.15 లక్షల నిధులు అందాయి. దీంతో



అధ్యయనంతో పాటు పలు పరిశోధనలు చేపట్టగలిగా. 'క్రెసా గ్రీన్‌టెక్' స్థాపించి, ప్లాస్టిక్ రహిత, కాలుషనయంలేని, స్నానాల గదిలోనే వేడినీటిలో తేలికగా కరిగించగలిగే శానిటరీ న్యాప్‌కిన్‌ను తయారుచేశా. దీనికి పేటెంట్‌నూ తీసుకున్నా. ఎగ్జిబిషన్లలో ప్రదర్శించడం, స్టార్టప్ పోటీల్లో నాల్గొనడం వంటివన్నీ మా ఉత్పత్తిని మార్కెట్‌లోకి వెళ్లేలా చేశాయి. వీటి తయారీలో పెట్రోకెమికల్ ఉత్పత్తులు, రసాయనాలు వినియోగించలేదు. దీంతో ఎటువంటి అలర్జీలు, అనారోగ్యాలు రావు. త్వరితగతిని పీల్చుకునే గుణం ఇందులో ఉంటుంది. ముఖ్యంగా వినియోగించిన తర్వాత ఈ ప్యాడ్‌లను వేడినీళ్లలో ముంచినా లేదా వాటిపై వేడినీటిని పోసినా చాలు వెంటనే కరిగిపోతాయి. ప్లాస్టిక్ రహితం కావడంతో ఇది పర్యావరణానికీ చేటు చేయదు. పర్యావరణ పరిరక్షణగానే కాకుండా, ఈ ఆవిష్కరణ ద్వారా మహిళల ఆరోగ్యం, పరిశుభ్రతను మెరుగుపరచాలనే లక్ష్యం నెరవేరింది. ప్రస్తుతం మార్కెట్‌లో మా ఉత్పత్తి లభ్యమవుతోందని చెబుతున్న సారిక పరిశోధన మహిళలందరికీ ఓ వరమే కదూ. ❑







# చిలుకే సింగారమాయెరా !





పెరట్లోని చెట్లపై వాలితే చాలు.. ఆ ప్రదేశానికే ప్రత్యేకత. అయితే, సాధారణంగా చిలుకనగానే పచ్చరంగు, వంపు తిరిగిన ఎర్రటి ముక్కుతో ఉన్నవే గుర్తొస్తాయి. కానీ, పంచ రంగుల్లోనూ ఇవి కనిపిస్తాయి. పైగా పక్షుల్లోకెల్లా తెలివైనవి. అందుకే, చూడముచ్చటగా ఉండే చిట్టి చిలకమ్మలంటే చిన్నా, పెద్దా అందరికీ ఇష్టం. ఇవన్నీ పక్కనపెడితే.. ఇప్పుడివి నేటితరం అమ్మాయిల ఫ్యాషన్‌లో ఫేవరెట్ ట్రెండ్‌గా సందడి చేస్తున్నాయి. ముఖ్యంగా నగల డిజైన్లలో ఒదిగిపోయి.. ఇటు ఆధునికత కోరుకునేవారినీ, అటు సంప్రదాయంగా కనిపించాలనుకునేవారిని కూడా మెప్పిస్తున్నాయి. దాంతో లోలాకులూ, నెక్లెస్‌లూ, ఉంగరాలు..ఒకటేమిటి అమ్మాయిలు ధరించే అన్ని రకాల ఆభరణాలపైనా చేరి అదరహో అనిపిస్తున్నాయి. అచ్చంగా బంగారంతో చేసిన చిలుకలే కాదు, నవరత్నాలు పొదిగినవీ, పోల్కీ కుందన్లు, పచ్చలూ, ముత్యాలు వంటివి చేర్చినవి, కుందన్లతో జత కట్టినవీ.. ఇలా చాలానే ఉన్నాయి. అన్నీ అందంగా కనిపించేలా చేయడమే కాదు, ఆడంబరతనూ తెచ్చిపెడుతున్నాయి. మరింకెందుకాలస్యం ఈ ట్రెండ్‌ని మీరూ ఫాలో అయ్యి పచ్చని చిలుకలు తోడుంటే అంటూ మురిసిపోండి.







# టీ తలనొప్పిని తగ్గించేస్తుందా?



ఈ రోజు ఉదయాన్నే టీ తాగలేదు.. అందుకే తలనొప్పి.. ఎన్నిసార్లు వినుంటాం, అనుంటాం? అంతెందుకు తలనొప్పి వచ్చినా, దీన్నే ఆశ్రయిస్తుంటాం. నిజంగానే టీ దాన్ని తగ్గించేస్తుందా? ఉదయాన్నే పనులు చకాచకా అవ్వాలంటే మనల్ని నడిపే ఇంధనం.. చాలావరకూ టీనే! అల్లం, యాలకులు,దాల్చినచెక్క మెత్తగా దంచి వేస్తాం కదా! ఆ ఘుమఘుమకే సంగం ప్రాణం లేచొస్తుంది. ఇక తాగాక తెలియని ఉత్సాహం శరీరంలోకి చేరుతుంది. బయట వాతావరణం చల్లగా ఉన్నా, పనులు ఒత్తిడిలో బుర్ర పని చేయనని మొరాయించినా మనలో చాలామంది చూసేది దానివైపే కదూ! ఆఫీసైనా, పనుల్లో పడ్డామంటే తిండి సరికదా.. నీళ్లూ గుర్తుండవు మన ఆడాళ్లకు. ఆ డీహైడ్రేషన్ కాస్త తలనొప్పికి దారితీస్తుంది. ఓ కప్పు వేడివేడిగా తీసుకుంటామా..కాస్త నీళ్ల భర్తీ ఉండె అయ్యి ఉపశమనం కలుగుతుంది. అదీకాక ఉదయాన్నే లేస్తాం కదా.. ఆచల్లగాలికీ తలపట్టేస్తుంది. అల్లం, యాలకులతోపాటు టీలో ఉండే కెఫీన్ ఆ సమస్యకు చెక్ పెట్టేస్తాయి. ఇక వాటి సువాసనలైతే ఆరోమా థెరపీలా పనిచేస్తాయి. కాబట్టి, ఉపశమనం దొరుకుతుంది. అయితే ఇంకేం చక్కగా తాగేయొచ్చు అనుకుంటున్నారేమో! టీ.. ఐరన్, కొన్ని మైక్రో న్యూట్రియంట్లను శరీరం గ్రహించకుండా చేయగలదు. ఆందోళన, కడుపుబ్బరం,నిద్రలేమికీ దారితీయగలదు. వీటి కారణంగానూ తలనొప్పి వస్తుంది. కాబట్టి, తాగండి.. అయితే రెండుసార్లకు మించొద్దు. తలనొప్పి, ఒత్తిడి అంటూ పదే పదే తాగితే మాత్రం అనారోగ్యాలను కొని తెచ్చుఉన్నట్టే. ఇంకా ఈ కాలం తప్పక అల్లం, దాల్చినచెక్క వంటివి చేర్చుకుంటే ఆరోగ్యానికీ ప్రయోజనం. అయితే భోజనానికి, నిద్రకు ముందు మాత్రం తీసుకోవద్దు. అదండీ టీ సంగతి ఆస్వాదించండి కానీ.. అలవాటుగా మార్చుకోకండి.. సరేనా? ❑

## చెలి చిట్కా

గుండె నొప్పి వున్నచోట 200 గ్రాములు దురదగుండాకు ముద్దవేసి నొప్పి వున్నచోట పెట్టే ఇత్తడి చెంబులో వేడిబొగ్గులు వేసి కాపడం పెడితే గుండెనొప్పి కొన్ని సం.ల వరకు అగుపడదు. మోకాలు నొప్పులకు కూడా ఈ వైద్యం పని చేయను. ❑

# భయాన్ని జయించండి



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: నన్ను విచిత్రమైన భయాలు వెంటాడుతున్నాయి. వీధులు లేదా రోడ్డు మీద ఎవరైనా నిమ్మకాయలు దిష్టి తీసి వుంటే ఆ దారిలో పోలేను. తప్పదు అనుకుంటే అతికష్టం మీద రోడ్డు చివరగా తప్పించుకుని పోవాలనిపిస్తుంది. అలావెళితే ఇక అదే మనసులు మెదులుతూ అలజడి స్పష్టిస్తుంది. రాత్రుల్లో కలలో ఆ దృశ్యాలు కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో కలలో పాములు కనిపించి కాటేయడానికి వెంటబడుతున్నట్టు కనిపిస్తాయి. ఒక్కోసారి నా ప్రక్కన ఉన్నవారిని కాటేసినట్టుకనినపిస్తుంది. ఆ సమయంలో వల్లంతా చమటపట్టి మెలుకువ వస్తుంది. నీళ్ల తాగి, ధైర్యం తెచ్చుకోవడానికి చాలా సమయం పడుతుంది. ఇదిలా ఉండగా ఏదైనా వస్తువును ముట్టుకుంటే కనీసం ఏడుసార్లు ముట్టుకోవాలి అనిపిస్తుంది. ఒక్కోసారి ఇంకా ఎక్కువసార్లు ముట్టుకుంటాను. అలాగే చేసిన పనులను పదేపదే చేయాలి అనిపిస్తుంది. ఎంబిబిబిఎస్ మూడవ సంవత్సరం చదువుతున్న నాకు ఇదొక మానసిక సమస్య అని తెలుసు అర్థం లేని భయాలకు గురవుతున్నాను అన్న విషయం కూడ అర్థం అవుతున్నది. అయితే నా అంతకు నేను ఈ సమస్య నుంచి బయట పడలేక పోతున్నాను. పదవతరగతి నుంచి ఈ సమస్య వెంటాడుతున్నది. అయితే ఎవరికీ చెప్పలేదు. ఆరు నెలల క్రితం మా అమ్మ గుర్తించి ఆరా తీసింది. బలవంతంగా సైక్రరియాట్రిస్టు వద్దకు తీసుకెళ్లించి ఆయన అన్ని పరీక్షలు చేసి మందులు రాసిచ్చారు. ఈ రుగ్మతను (ఓసిడి అబ్సెసిస్ కంపల్సివ్ డిజార్డర్) అంటారని, దీర్ఘకాలం మందులు వాడాలని చెప్పారు. ఆరు నెలల నుంచి మందులు వాడుతున్నప్పటికి కొద్దికూడ తగ్గలేదు. దీనితో మా అమ్మ బెంగళూరు నిమ్‌హాన్స్ ఆసుపత్రికి వెళదాం అంటోంది. ఈ దశలో ఈ సమస్యనుంచి బయటపడేమార్గం చెప్పండి.

**- ఒక సోదరి, విజయవాడ**



**జవాబు :** అమ్మా సైకియాట్రిస్టు చెప్పిట్టు మీరు ఓసిడి సమస్యతో బాధపడుతున్నారు. ఆయన చెప్పినట్టు దీర్ఘకాలం మందులు వాడాల్సి వుంటుంది. మీరు పదవతరగతి చదివేటప్పటినుంచి ఉందంటున్నారు. సహజంగా మానసిక రుగ్మతల్లో సగం టీన్‌ఏజ్‌లోనే ప్రారంభం అవుతాయి. ప్రారంభ దశలోనే గుర్తించి కౌన్సెలింగ్ లేదా చికిత్స తీసుకుంటే కొద్ది రోజుల్లోనే తగ్గిపోతాయి. సంవత్సరాలు గడిచే కొద్దీ రుగ్మత తీవ్రరూపదాల్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి దశలో ఎక్కువ రోజులు ఒక్కోసారి సంవత్సరాల తరబడి మందులు వాడాల్సి ఉంటుంది. సహజంగా ఓసిడి ఉన్నవారిలో భయం, ఆందోళన ఒత్తిడి, అనుమానం, సెంటిమెంట్లు ఎక్కువగా ఉంటాయి. దీనికి అనేక కారణాలు ఉంటాయి. వంశాను గత లక్షణాలు, పెంపక లోపం బాల్యం నుంచి అతి జాగ్రత్తలు పాటించడం, మూఢనమ్మకాలు హార్మోన్ల అసమతుల్యత తదితర అంశాలు కారణాలుగా ఉంటాయి. కాబట్టి ముందు అన్ని అంశాల పట్ల అవగాహన పెంచుకోవడానికి ప్రయత్నం చేయండి వైద్య విద్యార్థిఅయిన మీకు అన్ని తెలుసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. భయం, ఆందోళన నుంచి బయటపడే మార్గాలు చూడండి. ఒత్తిడి నిర్వహణ పద్ధతులు నేర్చుకోండి. ఆత్మ విశ్వాసం పెంచుకుని అసంకల్పితంగా మమ్మల్ని అలజడకి గురిచేసే పరిస్థితులను ఎదుర్కోండి. సమతుల ఆహారం మంచి వ్యాయామం చేస్తూ శారీరక శక్తి సామర్థ్యం పెంచుకోండి. ధ్యానం, సెల్ఫ్ హిప్నాటిజం ద్వారా మానసిక నియంత్రణ అలవాటు చేసుకోండి. సంకల్పంతో పదే పదే చేయాలన్న తపనను జయించండి. వీలైతే ధైర్యంగా దిష్టి తీసిన నిమ్మకాయలను ధైర్యంగా దాటి భయాన్ని జయించండి. మందులతో పాటు వీటిని ఆచరిస్తే త్వరగా బయటపడుతారు. నిమ్‌హార్డ్ ఆసుపత్రి గొప్పదే అయినప్పటికి, మీ సైకియాట్రిస్టే చాలనిపిస్తుంది. ❑

వ్యథ


# నోరూరించే బాల్ మిఠాయి

ఉత్తరాఖండ్ వాసుల తియ్యటి వంటకం బాల్ మిఠాయి. ఇది గబుక్కున చూస్తే మన జీడీల్లా కనిపిస్తూ నోరూరిస్తుంది.



దీన్ని చేసేందుకు.. ఖోయా 3 కప్పులు, పంచదార 2 కప్పులు, నెయ్యి చెంచా, గసగసాలు చారెడు కావాలి. ఈ మిఠాయి ఎలా చేయాలంటే. గసగసాలను వేయించి పక్కనుంచాలి. ఒక కప్పు పంచదారను అర కప్పు నీళ్లుపోసి చిక్కగా పాకం అయ్యాక దించేయాలి. పాన్‌లో చెంచా నెయ్యి, 3 కప్పుల ఖోయా వేసి లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేడి చేయాలి. అందులో కప్పు పంచదార వేసి..కలియ తిప్పుతుండాలి. రెండు నిమిషాల తర్వాత పంచదార పాకంలో ఒక పావు కప్పు చిన్న పాత్రలోకి తీసి.. మిగలింది ఇందులో వేసి మూడు నిమిషాలు ఉడికించాలి. చిక్కబడి, ముదురు రంగు వచ్చేవరకూ ఉంచి, దించేయాలి. ఒక శుభ్రమైన ట్రేలో కుంచె సాయంతో నెయ్యి రాసి.. ఖోయా మిశ్రమాన్ని సమంగా సర్దాలి. కాస్త చల్లారాక.. నచ్చిన ఆకృతిలో ముక్కలు కోయాలి. దీర్ఘచతురస్రాల్లా ఉంటే బాగుంటాయి. వీటిని పాకంలో ముంచి తీసి.. వేయించిన గసగసల్లో దొర్లించి తీస్తే సరి. తియ్యతియ్యటి బాల్ మిఠాయి తయారై పోతుంది. తిని ఆనందించడమే తరువాయి. ❑

# మోక్ష గురువు



గురుగీత **వివిధ రకాల గురువులను గూర్చి ప్రస్తావిస్తుంది.** ఉద్ధవేశ్ బువా అసలు పేరు శ్యామదాస్, జూన్ 9, 1865లో జన్మించాడు. బాల్యం నుండి ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపేవాడు. ఆయన సాధు సంతులను దర్శించే వాడు, సేవించే వాడు. ఒకసారి కాలి నడకన యాత్ర సాగించాడు. షేగాంలో గజానన్ మహారాజును దర్శించాడు. ఆయన ఇక్కడ నుండి పశ్చిమం వైపు పో నీ మోక్ష గురువు లభిస్తాడు అని పలికారాయన. షిరిడీని గూర్చి, అందుండే సాయినాథుని గూర్చి ఉద్ధవేశ్ విన్నాడు. షిరిడీ చేరాడు. ద్వారకామాయిలో సాయి బాబా లేదు. ఎక్కడికో అడవులలోకి వెళ్లి ఉంటారని అక్కడ ఉన్న ఒక ముసలమ్మ చెప్పింది. సాయిని వెతుక్కుంటూ అడవులలోని వెళ్ళాడు. అక్కడొక వ్యక్తి కనిపిస్తే, సాయి బాబాను గూర్చి అడిగాడు. ఆ వ్యక్తి మొరటుగా సమాధానమిచ్చాడు. మరల ద్వారకామాయికి వచ్చాడు. అక్కడ ఉన్న ముసలమ్మకు ఆ విషయం చెప్పాడు. ఆమె ఆయనసాయిబాబాయే అన్నది. ఆశ్చర్యపోయాడు ఉద్ధవేశ్ బువా. ఆ వ్యక్తి ద్వారాకామాయిలోనికి రాగానే, పాద నమస్కారం చేశాడు ఉద్ధవేశ్. నా మోక్ష గురువు ఎలా లభ్యమవుతాడు అని అడిగాడు ఉద్ధవేశ్. మోక్ష గురువు కోసం 5 సంవత్సరాలు వేచి యుండు. రొట్టెనంతా ఒకేసారి ఎలా మింగగలవు? సహనంతో కూడిన నిరీక్షణ సాధకునికి అవసరం అన్నాడు సాయిబాబా. అతడు 5 సంవత్సరాలు ఆగాడు. 5 సంవత్సరాలు గడిచాక (సాయి) నా మోక్ష గురువు అని తెలిసింది. అన్నాడు ఉద్ధవేశ్. సాయి ఉద్ధవేశ్‌కు అనేక అనుభవాలను ప్రసాదించాడు. నీవే అలనాటి ఉద్ధవుడవు. నేను కృష్ణుడను అని అనుభవ పూర్వకంగా సాయి అతనికి తెలిపాడు. సాయి 11 నాణాలు సమర్పించు అన్నారు. ఉద్ధవేశ్ సాయిబాబాతో బాబా 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, మనకు కలిపి మొత్తం 11 సమర్పించాను అన్నాడు. భక్తుడు సర్వస్య శరణాగతి చేసిన నాడే గురు కటాక్షం లభిస్తుంది. అంతటి సమర్పణ సాయికి చేయగలిగిన నాడే, సాయి మోక్ష గురువు అవుతాడు సాధకునకు.

**- యం.పి.సాయినాథ్**

ఆధ్యాత్మికం



# ఛాంపియన్స్ ట్రోఫీకి 8 జట్లు ఖరారు

## భారత్, పాక్ మధ్య మ్యాచ్ సందిగ్ధం

## ఫస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో టీమిండియా ఢీ

**ఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో పాల్గొనే టీమ్‌లు ఖరారయ్యాయి. ఈ ట్రోఫీ కోసం ఎనిమిది జట్లు నిర్ధారించబడ్డాయి. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. ఫిబ్రవరి 19న టోర్నీ ప్రారంభం కానుంది. అయితే భారత్ జట్టు పాకిస్థాన్‌తో ఆడుతుందా లేదా అనేది ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది. ఈ ఎనిమిది జట్లలో ఆరు ప్రంచ కప్‌లు గెలిచిన రెండు టీమ్‌లు లేకపోవడం గమనార్హం. ఈ రెండింటిలో వెస్టిండీస్, శ్రీలంకక జట్లు ఉన్నాయి. ఇప్పటికే రెండు టీమ్‌లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించ లేదు. పాకిస్థాన్ వెళ్లి అక్కడ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడే పరిస్థితి టీమిండియాకు లేదు. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం నెలకొన్న దృష్ట్యా పాక్‌లు వెళ్లి అక్కడ మ్యాచ్ ఆడేందుకు భారత్ సర్కార్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు. ఇదే సమయంలో ఇప్పటికే ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చేందుకు పాకిస్థాన్ పూర్తి స్థాయిలో సన్నాహాలు చేసింది. ఈ నేపథ్యంలో ఒక వేళ భారత్ జట్టు పాకిస్థాన్‌కు వెళ్లపోయినా, టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించకపోయినా శ్రీలంకకు అవకాశం దక్కుతుంది. అయితే ప్రస్తుతం అనర్హులుగా ఉన్న శ్రీలంక, వెస్టిండీస్ జట్లకు ఐసీసీ నిబంధన కలిసి వచ్చే అవకాశం కూడా ఉంది. వన్ డే ఇంటర్నేషనల్ (ఓడిఐ) ప్రపంచ కప్-2023 టోర్నమెంట్‌లో టాప్ 8లో స్థానం సంపాదించడం తప్పనిసరి. కానీ ఈ రెండు జట్లు టాప్ 8లో లేవు. శ్రీలంక పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉండగా, వెస్టిండీ టీమ్ 2023 వన్డే ప్రపంచ కప్‌కు అర్హత సాధించ లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ నుండి శ్రీలంక జట్టు తొలిసారి నిష్క్రమించింది. గత సీజనులో కూడా వెస్టిండీస్ జట్టు అర్హత సాధించ లేదు. కానీ ఈ టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్ జట్టు తొలి సారి ఆడనుంది. వన్డే ప్రపంచ కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ జట్టు 6వ స్థానంలో నిలిచిలింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో ఆఫ్ఘనిస్తాన్‌కు చోటు దక్కింది. దక్షిణాఫ్రికా తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. 1998లో వెస్టిండీస్‌ను ఓడించి విజయం సాధించింది. తదుపరి 2000లో న్యూజిలాండ్, 2002లో శ్రీలంక-భారత్ జాయింట్ విన్నర్స్‌గా, 2004లో వెస్టిండీస్, 2006-2009లో ఆస్ట్రేలియా, 2013లో భారత్, 2017లో పాకిస్థాన్ టైటిల్ గెలిచాయి. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. భారత్ గ్రూప్‌లో పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు కూడా ఉన్నాయి. తొలి మ్యాచ్ భారత్, బంగ్లాదేశ్ మధ్య ఫిబ్రరి 20న జరగనుంది. ఇక మార్చి 1వ తేదీన షెడ్యూల్ ప్రకారం ఇండియా పాకిస్థాన్ హై వోల్టేజీ మ్యాచ్ జరగనుంది.





## కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో..

# నైట్ రైడర్స్ జయభేరి

### లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో సెయింట్ లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ జయభేరి మోగించింది. సొంత మైదానంలో తొలుత బ్యాటింగ్ చేసిన లూయిస్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. ఈ లక్ష్య సాధనలో నైట్ రైడర్స్ 19.1 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో 189 పరుగులు చేసి విజయం సాధించింది. నైట్ రైడర్స్ తరపున వెస్టిండీస్ విధ్వంసక బ్యాటర్ కీరన్ పోలార్డ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. సిక్సర్ల వర్షం కురిపిస్తూ ప్రత్యర్థులకు చుక్కలు చూపించాడు. కేవలం 19 బంతుల్లోనే 52 పరుగులు సాధించి సత్తా చాటాడు.

కరేబియన్ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్)-2024లో భాగంగా సెయింట్ లూసియా కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో పోలార్డ్ తుఫాన్ న్నింగ్స్‌తో అదరగొ ట్టాడు. కాగా సీపీఎల్ తాజా ఎడిషన్‌లో పోలార్డ్ ట్రిన్‌బాగో నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఓపెనర్లు, కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ 26 బంతుల్లో 34 పరుగులు, జె చార్ల్స్ 14 బంతుల్లో 29 పరుగులు చేసి శుభారంభం అందించగా, రోస్టన్ చేజ్ హాఫ్ సెంచరీతో రాణించారు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన చేజ్ 40 బంతుల్లో 56పరుగులతో అజేయంగా నిలిచాడు. అతడికి తోడు భను క రాజపక్స 29బంతుల్లో 33పరుగులు చేసి ఫర్వాలేద నిపించాడు. ఫలితంగా లూసియా కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 187 పరుగులు సాధించింది. ట్రిన్‌బాగో బౌలర్లలో సునిల్ నరైన్, వకార్ సలామ్‌ఖీల్ రెండేసి వికెట్లు తీయగా, టెర్రాన్స్ హిండ్స్, పోలార్డ్ తలా ఒక వికెట్ పడగొట్టారు. ఈ క్రమంలో లూసియా కింగ్స్ విధించిన లక్ష్య ఛేదనకు దిగిన ట్రిన్‌బాగోకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్లు జేసన్ రాయ్ 15 బంతుల్లో 16 పరుగులు, సునిల్ నరైన్ 8 బంతుల్లో 14 పరుగులతో విఫలమయ్యారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్ షకెరె పారిస్ 33 బంతుల్లో 57 పరుగులతో రాణించి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. మిగిలిన వాళ్లలో నికోలస్ పూరన్ 17 పరుగులు, కేసీ కార్టీ 15 పరుగలతో పూర్తి నిరాశపరచగా, పోలార్డ్ రంగంలోకి దిగిన తర్వాత సీన్ మొత్తం మారిపోయింది. ప్రత్యర్థి జట్టు బౌలర్లను ముప్పు తిప్పలు పెడుతూ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఏడు సిక్సర్ల సాయంతో 19 బంతుల్లో 52 పరుగులు చేసి జేయంగా నిలిచాడు. 19వ ఓవర్లోనే నాలుగు సిక్సర్లు బాది జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇక ఆఖరి ఓవర్‌లో అకీల్ హొసెన్ ఫోరు బాదడంతో మరో 5 బంతులు మిగిలి ఉండగానే ట్రిన్‌బాగో గెలుపు ఖాయమైంది. లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిసిన పోలార్డ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు..

# బుచ్చిబాబు టోర్నీలో.. జోరు కొనసాగిస్తున్న హైదరాబాద్

### ఛత్తీస్‌గఢ్ ముందు 518 పరుగుల భారీ లక్ష్యం

**ఢిల్లీ:** ఆలిండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు తమ జోరు కొనసాగిస్తోంది. చెన్నైలో ఛత్తీస్‌గఢ్ జట్టుతో జరుగుతున్న ఫైనల్లో హైదరాబాద్ ప్రత్యర్థి జట్టుకు 518 పరుగుల భారీ విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. మ్యాచ్ మూడో రోజు హైదరాబాద్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 70.2 ఓవర్లలో 281 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ నాహుల్ సింగ్ 68 పరుగులు, 8 ఫోర్లు, 2 సిక్స్‌లు, రాహుల్ రాధేశ్ 41 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించారు. ఛత్తీస్‌గఢ్ బౌలర్ జీవేశ్ 6 వికెట్లు పడగొట్టాడు. అంతకు ముందు ఛత్తీస్‌గఢ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 70.2 ఓవర్లలో 181 పరుగులకు ఆలౌట్ కావడంతో హైదరాబాద్‌కు 236 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. హైదరాబాద్ బౌలర్లలో అనికేత్‌రెడ్డి 4 వికెట్లు తీయగా, రోహిత్ నాయుడు, తనయ్ త్యాగరాజన్‌లకు తలో 3 వికెట్ల చొప్పున లభించాయి. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 118.4 ఓవర్లలో 417 పరుగులు చేసింది. రోహిత్ రాయుడు155 పరుగులు, 8ఫోర్లు, 8 సిక్స్‌లతో భారీ సెంచరీ సాధించాడు. అభిరత్ 85 పరుగులు, 10 ఫోర్లు, 1 సిక్స్, రాహుల్ రాధేశ్ 48 పరుగులు, 7ఫోర్లు చేసి ఆకట్టుకున్నారు. ఇక తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నీ ఆరంభ మ్యాచ్‌లలో టీమిండియా స్టార్లు శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం శ్రేయస్, సర్ఫరాజ్ దులీప్ ట్రోఫీతో బిజీగా ఉండగా, సూర్య, ఇషాన్ గాయాల బారిన పడ్డారు.



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పైకి రోహిత్, కోహ్లీ, జైస్వాల్

## ఆడకపోయినా మెరుగుపడిన ర్యాంకింగ్స్!

**ఢిల్లీ:** టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పలువురు టీమిండియా ప్లేయర్లు తమ స్థానాన్ని మెరుగుపరచుకున్నారు. ఈ వారం ర్యాకింగ్స్‌లో శ్రీలంక ఆటగాళ్లు భారీగా ర్యాకింగ్స్‌ను మెరుగుపర్చుకున్నారు. తాజా ర్యాంకింగ్స్‌లో భారీ లబ్ధి పొందిన లంక ప్లేయర్లలో పథుమ్ నిసాంక ముందు వరుసలో ఉన్నాడు. ఈ టెస్ట్ ర్యాంకింగ్స్‌కు సంబంధించి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బుధారం ప్రకటించింది. ర్యాంకింగ్స్‌లో భారత్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ తలో స్థానాన్ని మెరుగుపరుచుకున్నారు. ఈ ముగ్గురు తాజా ర్యాకింగ్స్‌లో 5, 6, 7 స్థానాలకు ఎగబాకారు. గత కొంతకాలంగా భారత్ టెస్ట్ క్రికెట్ ఆడనప్పటకీ ఈ ముగ్గురి ర్యాంకింగ్స్ మెరుగుపడటం గమనార్హం. వీరితో పాటు, టాప్-10లో ఉస్మాన్ ఖ్వాజా, మొహమ్మద్ రిజ్వాన్, ఖర్నస్ లబూషేన్ కూడా తో స్థానం మెరుగుపర్చుకుని 8, 9, 10 స్థానాలకు ఎదిగారు. అలాగే జో రూట్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, స్టివ్ స్మిత్ టాప్-4 బ్యాటర్లుగా కొనసాగుతున్నారు. ఇక ఈ వారం ర్యాంకింగ్స్‌లో లంక ప్లేయర్లు తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో సత్తా చాటిన ధనంజయ డిఇసిల్వ మూడు స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి, అదే టెస్టులో రాణించిన కమిందు మెండిస్ ఆరు స్థానాలు పైకి ఎగబాకి 20వ స్థానానికి చేరకున్నారు. తాజా ర్యాంకింగ్స్‌లో పై పైకి ఎగబాకిన లంక ఆటగాళ్లలో పథుమ్ నిసాంక ముందు వరుసలో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టు సెకండ్ ఇన్నింగ్స్‌లో సెంచనీ చేసిన నిసాంక ఏకంగా 42 స్థానాలు మెరుగుపర్చుకుని 39వ స్థానానికి ఎగబాకాడు. కాగా టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లోనూ లంక ఆటగాళ్లు భారీగా లబ్ది పొందారు. మిలన్ రత్నాయకే 26వ స్థానం, విశ్వ ఫెర్నాండో 13, లహీరు కుమార 10 స్థానాలు మెరుగుపర్చుకుని 85, 31, 32 స్తానాలకు ఎగబాకారు. ఇక ఈ విభాగంలో రవిచంద్రన్ అశ్విన్, జోష్ హాజిల్‌వుడ్, జస్ప్రిత్ బుమ్రా టాప్-3లో కొనసాగుతున్నారు. భారత్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా 7వ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ హ్యాట్రిక్

### మలేసియాపై గ్రాండ్ విక్టరీతో సెమీ ఫైనల్స్

**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024లో భారత్ హాకీ జట్టు హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. ఈ టోర్నీలో ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌లు నెగ్గిన టీమిండియా, బుధవారం మలేషియాతో తలపడింది. ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చలాయించిన భారత్ 8-1 తేడాతో భారీ విక్టరీ కొట్టింది. ఈ విజయంతో భారత్ సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లోఓ రాజ్‌కుమార్ పాల్ హ్యాట్రిక్ గోల్స్ చేశాడు. అతడు తొలి మూడు క్వార్టర్స్‌లో అదరకొట్టాడు. రాజ్‌కుమార్ 3వ నిముషం, 25వ నిముషం, 33వ నిముషం బంతిని నెట్స్‌లోకి పంపాడు. అత్యుత్తమ ఆట తీరుతో ఈ విజయంలో రాజ్‌కుమార్ కీలక పాత్ర పోషించాడు. ఇక పెనాల్టీ కార్నర్ ద్వారా అరజీత్ సింగ్ హుందాల్ 6వ నిముషం, 39వ నిముషంగా రెండు గోల్స్‌తో ఆకట్టుకున్నాడు. జుగ్‌రాజ్ సింద్ 7వ నిముషంలోను, హర్మన్ ప్రీత్ సింగ్ 22వ నిముషం, ఉత్తమ్ సింగ్ 40వ నిముషంలో ఒక్కో గోల్స్‌తో రాణించారు. మరోవైపు గత ఏడాది రన్నర్స్ మలేషియా ఇప్పటి వరకూ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిలో ఓటమి చెందగా, మరొటి డ్రా చేసుకుంది. దీంతో మలేషియా సెమీ ఫైనల్స్ ఆశలు సంక్లిష్టంగా మారాయి. మలేషియా చివరి రెండు మ్యాచ్‌ల్లో జపాన్, కొరియాను ఢీకొట్టనుంది. కాగా ఇదే టోర్నమెంట్‌లో భారత్ తొలి మ్యాచ్‌లో చైనాపై 3-0, రెండో మ్యాచ్‌లో జపాన్‌పై 5-1 తేడాతో నెగ్గింది. ఇక ఈ టోర్నీలో భారత్ తదుపరి మ్యాచ్‌లు కొరియాతో ఈ నెల 12న, పాకిస్థాన్‌తో 14న ఆడనుంది.

# వాణిజ్యం

# ఇండియన్ మేడ్ చిప్ మా కల: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** ప్రపంచ వ్యాప్తంగా ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారత్‌లో చిప్‌లకు ఎప్పుడూ కొరత రాదని భరోసా ఇచ్చారు. ఢిల్లీలో సెమికాన్ 2024 కాన్ఫరెన్స్‌లో సెమీకండక్టర్ల రంగానికి చెందిన కంపెనీల ప్రతినిధులు, నిపుణులను ఉద్దేశించి ఆయనప్రసంగించారు. దేశంలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా వారిని కోరారు. 'ప్రపంచంలో ప్రతి పరికరంలో భారత్‌లో తయారైన చిప్ ఉండాలన్నది మా కల. భారత్‌ను సెమీ కండక్టర్ పవర్‌హౌస్‌కు మార్చేందుకు చేయాల్సిదంతా చేస్తాం. దేశంలో ప్రస్తుతం త్రీ డైమెన్షనల్ పవర్‌ఉంది. ఆ మూడు సంస్కరణలకు అనుకూల ప్రభుత్వం, తయారీ రంగానికి అనుకూలమైన వాతావరణం, ఆశావహమార్కెట్. టెక్నాలజీ రుచి ఏంటో తెలిసిన ఇలాంటి మార్కెట్ మరో చోట దొరకడం కష్టం' అని భారత్‌లో వృద్ధికి అనుకూలంగా ఉన్న వాతావరణం గురించి మోడీ వారికి వెల్లడించారు. 'ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా తట్టుకొని నిలబడగలిగే సరఫరా గొలుసు అత్యంత ముఖ్యం. ఆర్థిక వ్యవస్థల్లో వివిధ రంగాల్లో అలాంటి సరఫరా గొలుసును సృష్టించడానికి భారత్ కృషి చేస్తోంది. కొవిడ్ సమయంలో ఈ విషయంలో మనకు ఎదురుదెబ్బలు తగిలాయి. మీరు భారత్‌లో పెట్టుబడులు పెడితే, 21వ శతాబ్దంలో చిప్స్ కొరత ఎప్పటికీ రాదు. ఒక డయోడ్ దాని శక్తిని ఒక దిశలోనే తీసుకెళ్తుంది. కానీ భారత్ చిప్ పరిశ్రమకు ప్రత్యేక డయోడ్లు ఉన్నాయి. వాటికి శక్తి రెండువైపులా వెళ్తుంది. మీరు పెట్టుబడి పెట్టండి. విలువను సృష్టించుకోండి. మీకు ప్రభుత్వం స్థిరమైన విధానాలను అందిస్తుంది. మీ వ్యాపారాన్ని సులభతరం చేస్తుంది' అని మోడీ హామీ ఇచ్చారు. కరోనాకు పుట్టి నిల్లయిన చైనాలో వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కఠిన ఆంక్షలు అమలు చేయడంతో ఆదేశ దిగుమతులపై ఆధారపడిన పలు దేశాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. అలా ఇబ్బందులకు గురైన విభాగాల్లో సెమీకండక్టర్ల రంగం ఉంది.



## 200 మంది ఎగ్జిక్యూటివ్‌లకు శాంసంగ్ ఉద్వాసన!

**ముంబై, సెప్టెంబర్ 11:** ప్రముఖ ఎలక్ట్రానిక్ తయారీ సంస్థ శాంసంగ్ ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వ్యాపారం మందగించడంతో భారత్‌లోని కార్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్‌లుగా విధులు నిర్వహిస్తున్న 200 మందిని తొలగించనుంది. మొత్తం 2వేల మందికిపైగా ఉన్న ఎగ్జిక్యూటివ్‌లలో దాదాపు 10శాతం మందిపై ఈ ప్రభావం పడనుంది. సంబంధిత వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించారు. యూజర్ల డిమాండ్ తగ్గడంతో శాంసంగ్ విక్రయాలు క్షీణించాయి. దీంతో స్మార్ట్‌ఫోన్ వ్యాపారంలో శాంసంగ్ వాటా క్రమంగా తగ్గింది. ఈ క్రమంలో కంపెనీ ఖర్చులను తగ్గించే పనిలో పడింది. అందులో భాగంగా లేఆఫ్‌ల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, సపోర్ట్ ఫంక్షన్ విభాగంలోనే తొలగింపులు ఉండనున్నాయి. ఉద్యోగం కోల్పోయిన వారికి ఒప్పందం ప్రకారం మూడు నెలల వేతనం, ఇతరత్రా ప్యాకేజీలు ఇవ్వనున్నారు. అయితే ఈ ప్రకటనను కంపెనీ వెల్లడించక ముందే ఎగ్జిక్యూటివ్‌లు ఉద్యోగాన్వేషణ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. శాంసంగ్ గతంలో వృద్ధిపథంలో దూసుకుపోతున్న తరుణంలో ఉద్యోగుల జీతాలను దాదాపు రెట్టింపు




చేసింది. ప్రస్తుతం వ్యాపారం గణనీయంగా మందగించడంతో దిద్దుబాటు చర్యలకు సిద్ధమైంది. అయితే దీపావళి తర్వాత కూడా విక్రయాల్లో పురోగతి కనిపించకపోతే లేఆఫ్‌లు మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. గతేడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ విభాగంలో శాంసంగ్ వాటా 18.4శాతంగా ఉండేది. ఈ యేడాది అదే సమయానికి 18.1 శాతానికి పడిపోయింది. గత త్రైమాసికంలో షావోమీ 18.9 శాతం వాటా, వివో 18.8శాతం వాటా కలిగి ఉంది.

## నాలుగేళ్ల కనిష్టానికి క్రూడ్ ధరలు

**ముంబై, సెప్టెంబర్ 11:** గ్లోబల్ మార్కెట్లలో క్రూడాయిల్ ధరలకు అనుగుణంగా దేశంలో పెట్రోల్, డీజిల్ విక్రయ ధరలను చమురు కంపెనీలు మార్పులు చేస్తుంటాయి. అయితే ఈ క్రమంలో క్రూడ్ ధరలు ఏకంగా 4 యేళ్ల కనిష్టానికి చేయడంతో భారతీయ వాహన ప్రియుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. దీపావళిలోపు రేట్ల తగ్గింపు గిఫ్ట్ మోడీ ప్రభుత్వం అందించాలని ఆశిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలకు సంబంధించి త్వరలో శుభవార్త వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ప్రపంచ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు వేగంగా పడిపోవడం ఆశలను పెంచుతున్నాయి. వాస్తవానికి డిమాండ్ పడిపోవచ్చనే అంచనాలు క్రూడాయిల్ ధరలను దాదాపు 33 నెలల కనిష్టానికి తగ్గించాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. డబ్ల్యూటిఐ ముడిచమురు అక్టోబర్ ఫ్యూచర్స్ 3.5శాతం పడిపోయి బ్యారెల్‌కు 66.34 డాలర్లకు చేరుకుంది. అలాగే బ్రెంట్ ముడి చమురు నవంబర్ ఫ్యూచర్స్ కూడా బ్యారెల్ 69.70 డాలర్లకు పడిపోయింది. దీంతో క్రూడాయిల్ ధరలు 70 డాలర్ల కంటే తక్కువగా 2021 స్థాయికి తగ్గడం విశేషం. ముడి చమురు ధరల పతనానికి అనేక కారణాలున్నాయి. చైనాలో వినియోగం క్షీణించడం ఒపెక్ దృక్పథాన్ని బాగా ప్రభావితం చేసింది. దీని కారణంగా వారి డిమాండ్ అంచనా గతనెలలో కూడా తగ్గింది. ప్రపంచ చమురు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్న ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల పెరుగుదల కారణంగా చైనాలో డిమాండ్ తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే ప్రపం చంలోనే అతిపెద్ద ముడి చమురు కొనుగోలుదారైన చైనా కొనుగోళ్లను తగ్గిస్తోంది. దీంతోపాటు ఫ్రాన్సిస్ తుపాను కూడా సరఫరాపై ప్రభావం చూపుతోంది. ఇక భారతదేశం విషయానికి వస్తే, ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు కంపెనీలు ఈ యేడాది మార్చిలో ఇంధన ధరలను తగ్గించాయి. మార్చి 14, 2024న పెట్రోల్, డీజిల్ ధర లీటరుకు రూ.2 తగ్గింది. ఈ విషయాన్ని ప్రభుత్వ చమురు మార్కెటింగ్‌కంపెనీలు ఐఒసిఎల్, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ ప్రకటించాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ధరల్లో ఎలాంటి తగ్గింపులను వారు వాహనదారులకు అందించ లేదు. అయితే క్రూడాయిల్ భారీగా పతనం కావడంతో ఇంధన ధరలు తగ్గుతాయన్న అంచనాలు మరోసారి పెరిగాయి.



## అదానీతో ఒప్పందంపై కెన్యాలో విమానాశ్రయ సిబ్బంది ఆందోళన

**కెన్యా, సెప్టెంబర్ 11:** కెన్యా ప్రభుత్వం, అదానీ గ్రూప్ మధ్య జోమో కెన్యాట్టా అంతర్జాతీయ విమానాశ్రయ సుందరీకరణ, అభివృద్ధిపై జరగనున్న ఒప్పందాన్ని ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. బిల్డ్ అండ్ ఆపరేట్ విధానంలో జరగనున్న ఈ ఒప్పందం కింద ఎయిర్‌పోర్టు 30యేళ్ల పాటు అదానీ గ్రూప్ నిర్వహణలో ఉండనుంది. ఎయిర్‌పోర్టులో అత్యాధునిక సౌకర్యాలు, అదనపు రన్‌వే, టెర్మినల్‌ను నిర్మించనున్నారు. కెన్యా ఎయిర్‌పోర్టు వర్కర్స్ యూనియన్ మాత్రం ఈఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది జరిగితే చాలా ఉద్యోగాలుపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఒప్పందంలోని నియమ నిబంధనలు కెన్యాకు ప్రతికూలంగా ఉన్నాయని చెబుతోంది. వాస్తవానికి గత వారమే అదానీ గ్రూప్‌తో మిగిలిన చర్చలను విరమించుకోవాలని ఉద్యోగ సంఘం హెచ్చరించింది. లేకపోతే సమ్మెకు వెళతామని తేల్చి చెప్పింది. ఉద్యో గుల సమ్మె కారణంగా విమానాల రాకపోకల్లో జాప్యం నెలకొందని కెన్యా ఎయిర్‌వేస్ ప్రకటిం చింది. కొన్ని సర్వీసులు రద్దయ్యే అవకాశం కూడా ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు సోమవారం కెన్యా కోర్టు ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. లాసొసైట్, కెన్యా మానవ హక్కుల కమిషన్ దాఖలు చేసిన కేసు విచారణ జరిగే వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.




## 20 లక్షల కోట్లకు భారత్ 'ఇవి' మార్కెట్: నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతోందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇదే స్థాయిలో కొనసాగితే 2023 నాటికి దేశ ఇవి మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని తెలిపారు. అలాగే అదే సమయానికి యేటా కోటి ఇవి వాహనాలు అమ్ముడవుతాయని అంచనా వేశారు. సియామ్ వార్షిక సదస్సులో మాట్లాడిన రోడ్డు రవాణా, రహదారుల మంత్రి గడ్కరీ, 2030 నాటికి ఇవి ఫైనాన్సింగ్ మార్కెట్ రూ.4 లక్షల కోట్లకు చేరవచ్చు. అలాగే భారత ఆటోమొబైల్ రంగం 5 కోట్ల ఉద్యోగాలను సృష్టించగల సామర్థ్యం ఉంది. ప్రస్తుతం దేశంలో 30 లక్షల ఇవిలు రిజిస్టర్ అయ్యాయి. మొత్తం అమ్మకాల్లో 56శాతం టూ-వీలర్లు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇవి విక్రయాలు 45 శాతం పెరిగాయని గడ్కరీ చెప్పారు. ఇదే సమావేశంలో పాత వాహనాల స్క్రాపేజ్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే పలు కంపెనీలు స్క్రాపేజ్ చేసే వాహనాలకు బదులు కొత్త వాటిపై 3శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నాయి. మరిన్ని ప్రయోజనాలతో పరిశ్రమ స్క్రాపేజ్ విధానాన్ని ప్రోత్సహిచే చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో మరో రెండేళ్లలో ఇవి ధరలు పెట్రోల్, డీజిల్ వాహనాలతో సమానంగా మారుతుందని గడ్కరీ ప్రస్తావించారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య నష్టాల్లో మొదలైన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. సెన్సెక్స్ ఉదయం 81,928.12 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లో కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 398 పాయింట్లు నష్టపోయి 81,523 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 122



పాయింట్లు నష్టపోయి 24,918 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఒఎన్‌జిసి, విప్రో, ఎస్‌బిఐ, హిండాల్కో, ఎన్‌టిపిసి, బిపిసిఎల్, అదానా ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, కోల్‌ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐటిసి వంటి షేర్లు లాభపడ్డాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.